
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 333

శుక్రవారం 23-2-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్
(సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..



ప్రకాశం జిల్లా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, ఇళ్లు కట్టుకోడానికి మంజూరు పత్రాలు నేడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ..

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ.. రికార్డు స్థాయిలో 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అందించడమే గాక దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ వారి పేరు మీదనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..

ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, కట్టుకోడానికి ఇళ్లు కూడా మంజూరు చేసి, ఆ పత్రాలు కూడా పంపిణీ..
దీంతోపాటు 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీదుగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని నేడు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ ద్వారా కలిగే ప్రయోజనాలు..

- పదేళ్ల తర్వాత ఇంటి స్థలంపై అన్ని హక్కులు ఉండేలా లబ్ధిదారుల పేరిట గ్రామ/వార్డు సచివాలయాల్లోనే, ఇప్పుడే ఉచితంగా స్థలాల రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ కూడా అందజేత..
- రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ.. ఇప్పటికే దాదాపు 15 లక్షల రిజిస్ట్రేషన్లు పూర్తి.. శరవేగంగా మిగిలిన రిజిస్ట్రేషన్లు కూడా పూర్తి..
- గ్రామ/వార్డు సచివాలయాల్లో ఉన్న జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ (జెఎస్ఆర్వో) డేటాబేస్‌లో వివరాలన్నీ పదిలం.. ఎప్పుడైనా ఈ జెఎస్ఆర్వోలలో సర్టిఫైడ్ కాపీ పొందే అవకాశం.. ఫోర్జరీ గానీ, ట్యాంపర్ చేయడానికి గానీ ఆస్కారమే ఉండదు..
- పదేళ్ల తర్వాత ఆటోమేటిక్‌గా క్రయ, విక్రయ, దాన, వారసత్వ హక్కులతో సహా పూర్తి హక్కులు.. అత్యవసర సమయాల్లో ఇంటిని అమ్ముకునే వీలు.. అమ్ముకునే సమయంలో ఎన్వోసీ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు..
- ఎలాంటి లింకు డాక్యుమెంట్ల అవసరం లేకుండానే నేరుగా రిజిస్ట్రేషన్..

పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్..

- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 71,811 ఎకరాల్లో 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ..
- ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ రూ. 2.5 లక్షల చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ రూ. 76,000 కోట్ల పైమాటే..
- దీంతో పాటు సుమారు రూ. 60,000 కోట్ల వ్యయంతో 22 లక్షల ఇళ్ల నిర్మాణం..
- ఇందులో ఇప్పటికే 8.9 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన జగనన్న ప్రభుత్వం..
- రాష్ట్రవ్యాప్తంగా 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్లలో రూ. 32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ, సీవరేజ్, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన..
- ఇంటి స్థలం ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు రూ.1.80 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూనే.. మరోవైపు పావలా వడ్డీకి రూ.35 వేలు చొప్పున బ్యాంకు రుణం.. దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ. 40 వేల మేర లబ్ధి.. మొత్తంగా ఒక్కో లబ్ధిదారునికి రూ. 2.70 లక్షల మేర లబ్ధి చేకూరుస్తున్న జగనన్న ప్రభుత్వం.. మౌలిక వసతుల కల్పనతో ప్రతి ఇంటికి సగటున మరో రూ. 1 లక్ష లబ్ధి..
- తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి ఆ ఇంటి విలువ రూపేణా కనీసం రూ. 6 లక్షల నుండి రూ.20 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్ర వ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో కనీసం రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద.. అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు ..


ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. నేడు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..


అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..

మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కలపాలెం గ్రామాల్లో 536.11 ఎకరాల భూసేకరణ చేసి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్ అందజేత..

భూమి కొనుగోలు, జగనన్న టౌన్‌షిప్‌ల అభివృద్ధికి రూ. 210 కోట్లు.. లే అవుట్‌ల అభివృద్ధికి రూ. 21.33 కోట్లు కేటాయించిన జగనన్న ప్రభుత్వం..





వైఎస్సార్ జగనన్న కాలనీ, సామర్లకోట


వైఎస్సార్ జగనన్న కాలనీ, సజ్జలదిన్నె




వైఎస్సార్ జగనన్న కాలనీ, బొబ్బిలి


వైఎస్సార్ జగనన్న కాలనీ, పరవాడ

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు, శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా ఒంగోలులో 23 ఫిబ్రవరి 2024న ఉదయం 10 గంటలకు "పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వహక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ" ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



నాయకునికి స్వాగతాంజలి

ఒంగోలులో "ఇంటి" "పట్టా"భిషేకం

పేదవాడు వానొస్తే తడుస్తాడు... ఎండొస్తే ఎండుతాడు.. చలేస్తే వణుకుతాడు..
ఇదీ... ఇన్నేళ్ళు, ఇంతకాలం మనం విన్న, మనం చూసిన సామాన్యుడి కథ..
కన్నీళ్ళు నిండుగా, ఇంతకాలం గూడు (ఇల్లు) లేని పేదవాడు అనుభవించిన వ్యథ..
ఇప్పటి వరకు చేతి నిండా సొమ్ములుంటే తప్ప జానెడు స్థలం దొరకదు.
అంతకు మించి డబ్బులుంటే తప్ప సొంత ఇల్లు కట్టుకోలేరు..

అది లేదంటే తన జీవితకాలమే కాదు, వారి పిల్లల జీవితకాలం కూడా బాడుగ ఇంట్లో ఉండాల్సిందే..
ఇది గత చరిత్ర. ఇక మీదట రాష్ట్రంలో ఇళ్ళులేని పేదవారు ఉండకూడదనే
సత్సంకల్పంతో దేశ చరిత్రలోనే మొదటిసారి రాష్ట్ర వ్యాప్తంగా **31 లక్షల** మందికి పైగా
పేదలకు మన **జగనన్న...** ఇంటి పట్టాలిచ్చారు. వాళ్లందరికి ఇళ్ళు కూడా కట్టిస్తున్నారు..


ఈ రోజు మన ఒంగోలు నియోజకవర్గంలో.. ప్రతీ పేదవానికి ఒక సొంత చిరునామా ఉండాలని...
ఇల్లు ఇవ్వాలని.. పేదవానికి ఇల్లు ఇవ్వడం అంటే, వారి పిల్లలకు చదువు ఇవ్వడం..
వారికి ఆరోగ్యం ఇవ్వడం.. సమాజంలో గౌరవం ఇవ్వడం.. సగర్వంగా బ్రతికే హక్కును ఇవ్వడం..
అని తలచి ఆ హక్కును ప్రతి పేదవానికి కల్పించడమే తన బాధ్యతగా మనసా, వాచా, ఖర్మేణా నమ్మిన
మన **జగనన్న...**

ఒక్క ఒంగోలులోనే ఈరోజు **25 వేల** మంది పేదలకు **"ఇంటి" 'పట్టా'భిషేకం** చేయడానికి విచ్చేస్తున్నారు.

మన నాయకునికి మనసారా సుస్వాగతం...

బాలినేని శ్రీనివాస రెడ్డి
మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ఒంగోలు

డా॥ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
సమన్వయకర్త ఒంగోలు పార్లమెంట్


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 333

శుక్రవారం 23-2-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



పుస్తకాలు చూస్తూనే పరీక్ష!

నవంబర్–డిసెంబర్‌లో 9–12 తరగతులపై సీబీఎస్‌ఈ పైలట్ ప్రాజెక్ట్ - 6లో



విశాఖలో ఐపీఎల్ మ్యాచ్‌లు

ఐపీఎల్ మొదటి షెడ్యూల్ విడుదల.. మార్చి 22న తొలి పోరు - స్పోర్ట్స్‌లో

పెద్దదైన చిన్నదైన, అన్నిటికి ఒక్కటే bob!

కొత్త కరంట్ ఖాతలు అన్ని రకాల బిజినెస్ కోసం



సమర్పిస్తున్నాం

bob CURRENT ACCOUNT PACKAGE

- జీరో బ్యాలెన్స్ ఖాతలు
- ఉచిత RTGS/NEFT
- ఉచిత సౌండ్‌బాక్స్/POS/QR
- ఉచిత కార్పొరేట్ క్రెడిట్ కార్డ్
- రిటైల్ లోన్ల ప్రాసెసింగ్ ఫీ లో తగ్గింపు
- ఉచిత SMS/ఫోలియో చార్జీలు ఉండవు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda Hamesha Aapke Liye

(24x7) : 1800 5700 | www.bankofbaroda.in

ఫ్యాక్ట్‌చెక్

పరిమితికి లోబడ్డా పైశాచిక రాతలే!

ఎప్పటిలాగే రామోజీ మరోమారు అప్పులపై అసత్యాల డప్పు

పరిమితికి మించి అప్పు చేయడాన్ని మాత్రమే విపక్ష నేతగా జగన్ తప్పుబట్టారు

మీ బాబు అప్పులు చేసి ఒక్క శాశ్వత కట్టడం కట్టకపోవడాన్ని తప్పుబట్టారు

11లో

పవన్ తీరుపై కాపుల్లో కాక

విశాఖలో కొణతాలతో ఆయన ఇంటికి వెళ్లి భేటీ.. భీమవరంలో టీడీపీ నేతల ఇళ్లకు వెళ్లి చర్చలు..

కానీ, రాజమహేంద్రవరం వచ్చినా ముద్రగడ వైపు కన్నెత్తి చూడని పవన్ కళ్యాణ్

7లో

NECC Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 72

ఫారం వద్ద లైవ్ బర్డ్ 144 | డ్రెస్డ్ స్కిన్‌తో 241

రిటైల్ లైవ్ బర్డ్ 166 | స్కిన్‌లెస్ 274

బాబుకు బీసీలు బైబై

వెన్ను విరిచిన చంద్రబాబును తరిమేందుకు బీసీ బిడ్డలు సిద్ధం

సమాజానికి వెన్నెముకగా తీర్చిదిద్దిన వైఎస్సార్‌సీపీ వెంట పయనం

భీమిలి, దెందులూరు, రాప్తాడు సభలతో ప్రస్ఫుటితమైందంటున్న పరిశీలకులు

'బీసీ గర్జన' కంటే మిన్నగా మంచి చేస్తున్న సీఎం జగన్

రాజకీయ, సామాజిక సాధికారతతో బలహీన వర్గాలు బలోపేతం

కుప్పం స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 65,351 ఓట్ల మెజార్టీ

గత ఎన్నికల్లో 30,722 ఓట్ల ఆధిక్యతతో బయటపడ్డ బాబు

బీసీల గడ్డలో మళ్లీ పోటీకి వెనుకంజ.. సురక్షిత స్థానం కోసం అన్వేషణ

సొంత సామాజిక వర్గం ప్రాబల్యం ఉండే ప్రాంతాలపై కన్ను

2లో





యూజ్‌లెస్ ఫెలో.. గెటవుట్!

సీనియర్ నేత, మాజీ మంత్రి గంటాపై చంద్రబాబు అసహనం

చీపురుపల్లి వద్దని.. భీమిలిలోనే పోటీ చేస్తానని చెప్పినందుకు ఆగ్రహం

తాను చెప్పినట్లు చెయ్యకపోతే బయటకు పొమ్మన్న చంద్రబాబు

తనను ఓడించేందుకే ఇలా చేస్తున్నారని వాపోయిన గంటా శ్రీనివాసరావు

బయటకు వచ్చాక మాత్రం... సాధ్యాసాధ్యాలు చూశాకే నిర్ణయమని వ్యాఖ్య

8లో

అయినా రామోజీ మారలేదు..

అక్రమ డిపాజిట్లు ఆగలేదు



- మార్గదర్శి ఫైనాన్షియర్స్ మూసివేసినా ఆగని ఆర్థిక అక్రమాలు
- మార్గదర్శి చిట్‌ఫండ్స్ ముసుగులో అక్రమ డిపాజిట్ల దందా
- కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టాన్ని ఉల్లంఘించి మరీ ఆర్థిక దోపిడీ
- ఆర్‌బీఐ నిబంధనలూ ఉల్లంఘన.. రశీదులు, ష్యూరిటీల పేరుతో అక్రమంగా డిపాజిట్ల వసూలు
- యాజమాన్య కోటా టికెట్ల పేరుతోనూ అక్రమాలు.. చట్టాలను ఉల్లంఘించి చందాదారుల సొమ్ముతో అక్రమంగా పెట్టుబడులు
- సొంత కంపెనీలు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులుగా మళ్లింపు
- సీఐడీ సోదాల్లో ఆధారాలతో సహా అక్రమాలు బట్టబయలు
- ఏ1గా రామోజీ, ఏ2గా శైలజా కిరణ్‌పై కేసు నమోదు

8లో

గురివింద రామోజీ-2

ఇళ్ల పట్టాల్లో చారిత్రక ఘట్టం



పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ 31.19 లక్షల ఇళ్ల పట్టాలు అందించిన వైఎస్ జగన్ ప్రభుత్వం మరో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుడుతోంది. దేశంలోనే తొలిసారిగా పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ కన్వేయన్స్ డీడ్లు అందిస్తోంది. నేడు ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం ఎన్.అగ్రహారంలో సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

11లో

రాష్ట్రంలో ఆదిత్య బిర్లా గ్రూపు

భారీ పెట్టుబడులు



- ఇప్పటికే మూడు యూనిట్లు ఏర్పాటు
- రూ.2,700 కోట్లతో తూర్పుగోదావరి జిల్లాలో కాస్టిక్ సోడా యూనిట్
- రూ.110.38 కోట్లతో పులివెందులలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్
- తాజాగా నాయుడుపేటలో రూ.1,700 కోట్లతో కార్బన్ బ్లాక్ తయారీ పరిశ్రమ

2లో



brides of india

ఉత్తరం నుండి దక్షిణానికి, తూర్పు నుండి పడమరకి, ఆమె విచేస్తుంది మార్గదర్శిగా #ShowTheWay

మిమ్మల్ని మంత్రముగ్ధులను చేసే బ్రైడ్స్ ఆఫ్ ఇండియా వివాహాభరణాలను తిలకించండి. భారతదేశపు విభిన్న సంస్కృతి, సంప్రదాయాల ప్రేరణతో, బంగారం, వజ్రాలు, పోల్కీ మరియు విలువైన రత్నాలతో రూపొందించబడిన వివాహ ఆభరణాలు, మీ మనసుకు హత్తుకుని మిమ్మల్ని మైమరచి పోయేలా చేస్తాయి. అద్భుతమైన డిజైన్లతో నక్షత్రాల్లా మెరిసే విస్తృతశ్రేణి ఆభరణాల సేకరణలు అందిస్తుంది బ్రైడ్స్ ఆఫ్ ఇండియా.


ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం | తిరుపతి | కర్నూలు | విజయవాడ | కాకినాడ | రాజమండ్రి | గుంటూరు | భీమవరం | కడప | నెల్లూరు | అనంతపురం | శ్రీకాకుళం | ఏలూరు | ఒంగోలు | అనకాపల్లి | విజయనగరం.

Call: 1800 572 0916, 040 68138916 | BUY ONLINE AT: malabargoldanddiamonds.com

ఇండియా | ఆస్ట్రేలియా | కెనడా | యూ కె | యు ఎస్ ఎ | సింగపూర్ | మలేషియా | యు ఎ ఇ | ఖతర్ | కె ఎస్ ఎ | ఒమాన్ | కువైట్ | బహ్రెయిన్

croma | A TATA Enterprise

Vijaywada: Enikepadu | Eluru Road | Benz Circle
Tadepalle | 14+ stores across Andhra Pradesh



ఏదైనా ఎలక్ట్రానిక్స్ తీసుకురండి మరియు క్రోమా నుండి కొత్త ఏసిని తీసుకెళ్ళండి

వాట్సాప్‌లో డిస్కౌంట్ కూపన్ కోడ్ పొందడానికి స్కాన్ చేయండి

₹6,500 వరకు ఎక్స్ఛేంజ్ సేవింగ్స్

croma.com | stores | TATA NEU

ఎంపిక చేసిన కార్డులపై 15% వరకు క్యాష్‌బ్యాక్*

AMERICAN EXPRESS | HSBC | one card

ఫ్లాట్ ఈఎంఐ ప్రారంభం ₹1,444*

BAJAJ FINSERV | HDB | HDFC BANK | TVS CREDIT

ZIP CARE

₹1,999

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

స్వయం ఉపాధికి సర్కారు ఊతం



మా ఆయన చదువుకున్నప్పటికీ సరైన ఉద్యోగం లేదు. ఏదైనా వ్యాపారం చేసుకుని నిలదొక్కుకుందామనుకుంటే గత ప్రభుత్వం ఆశించిన సహకారం అందివ్వలేదు. ఇక చేసేది లేక ఎలాగోలా బతుకుతుండగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. మా కలలు సాకారం చేసుకోవడానికి అడుగులు పడ్డాయి. మహిళాభివృద్ధికి ఈ ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో మా సొంత ఊరైన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఆంధ్రా ఒడిశా సరిహద్దులోని బొడ్డపడలో సొంతంగా హోటల్ ఏర్పాటు చేసుకుందామని మా ఆయన నర్సింగ్ సాహు యోచించారు. వెంటనే పెట్టుబడి కోసం బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష రూపాయల రుణం తీసుకున్నాం. ఆ సొమ్ముతో బస్టాండ్ కూడలిలో చిన్నపాటి హోటల్ ఏర్పాటు చేశాం. మౌలిక వసతుల కోసం జగనన్న తోడు పథకం ద్వారా పది వేల రూపాయలు వడ్డీలేని రుణం తీసుకున్నాం. వైఎస్సార్ ఆసరా ద్వారా నాకు ప్రభుత్వం అందజేసిన రూ.14వేలు కూడా వ్యాపారానికి వినియోగించాం. ఇప్పుడు రోజుకు సుమారు ఐదు వందల వరకు లాభం వస్తోంది. అలాగే ప్రభుత్వం మాకు ఓ మంచి గూడును కూడా జగనన్న కాలనీలో సమకూర్చింది. ప్రతీ ఏడాది మా పాపకు జగనన్న విద్యా దీవెన అందుతుండటంతో ఆమె చదువు మాకు భారం కాలేదు. ఈ రోజు మా కుటుంబం ఇలా ఉందంటే దానికి కారణమైన ఈ ముఖ్యమంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటాం.

– కుమారీ సాహూ, బొడ్డబడ
(మద్దిలి కేశవరావు, విలేకరి, ఇచ్ఛాపురం రూరల్)

ఏ దిక్కూ లేని నాకు పింఛనే ఆధారం



నా వయస్సు 75 సంవత్సరాలు. భర్త దూరమై 20 ఏళ్లు అవుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరులో నివాసం ఉంటున్న నాకు బిడ్డలు, బంధువులు ఎవరూ లేరు. ఒంటరిగా జీవితాన్ని గడుపుతున్నాను. కిడ్నీ సమస్య, బీపీ, షుగర్‌తో బాధపడుతున్న నేను కనీసం కూలి పని కూడా చేసుకోలేను. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొడుకులా ఆదుకున్నాడు. ప్రతి నెలా రూ.3 వేల పింఛన్ ఇంటికి వచ్చి ఇస్తున్నారు. నెలా నెలా ఇంటికి బియ్యాన్ని ఉచితంగా తీసుకువస్తున్నారు. ఏ దిక్కూ లేని నాకు పింఛనే ఆధారం. మూడు పూటలా తింటూ బతుకుతున్నాను. బీపీ, షుగర్, ఇతర సమస్యలకు మందులు క్రమం తప్పకుండా ఉచితంగా ఇస్తున్నారు. నాకు ఎవరూ అండగా లేకపోయినా ఈ ప్రభుత్వ సాయంతో బతకగలుగుతున్నాను. మళ్లీ జగన్ సీఎం అయితేనే మా లాంటి పేదలు హాయిగా బతుకుతారు.

– పిల్లి శాంతమ్మ, సీలేరు
(చీపురుపల్లి రామారావు, విలేకరి, సీలేరు)

సమస్యలు తొలగి సంతోషంగా జీవనం



మాది చేనేత కుటుంబం. మా వృత్తికి సరైన ఆదరణ లేక... చేసిన పనికి గిట్టుబాటైన కూలి లేక నానా అవస్థలు పడేవాళ్లం. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండార్లంకలో మా అబ్బాయి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చిన్నపాటి కమ్మరేకుల ఇళ్లలో జీవిస్తున్నాం. గత ప్రభుత్వం మాలాంటివారికి ఎలాంటి సాయం అందివ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక మా బతుకులు మారాయి. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ మా ఇంటి తలుపులు తట్టి నాకు వృద్ధాప్య పింఛన్ అందిస్తోంది. మా అబ్బాయి భోగ భాగ్య నారాయణ తాతారావుకు వాహన మిత్ర పథకం ద్వారా ఏటా రూ.10 వేలు అందుకుంటున్నాడు. నా కోడలు లక్ష్మి ఇంట్లోనే చేనేత మగ్గాన్ని నేస్తూ నేతన్న నేస్తం పథకం ద్వారా ఏటా రూ.24 వేలు తీసుకుంటోంది. డ్వాక్రా రుణ మాఫీతో వచ్చిన సొమ్ముతో కుటుంబాన్ని తీర్చిదిద్దుతోంది. మా మనవడు క్రాంతికుమార్ స్కూల్లో చదువుకుంటున్నాడు. వాడికి అమ్మ ఒడి పథకం ద్వారా అందిస్తున్న రూ.15000లు ఏటా మా కోడలి ఖాతాలో జమవుతున్నాయి. మా కుటుంబానికి జగనన్న ఇంటి స్థలం కూడా ఇచ్చారు. త్వరలోనే ఇల్లు కట్టుకుని అక్కడకు వెళ్లిపోతాం. ఇప్పుడు నా కుటుంబం ఏ చీకూ చింతా లేకుండా ముందుకు సాగుతోంది. మాకుటుంబాన్ని ఆదుకున్న జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– కూర్మా దుర్గ, బండార్లంక
(పరసా సుబ్బారావు, విలేకరి, అమలాపురం టౌన్)

బాబుకు బీసీలు బైబై

వెన్ను విరిచిన చంద్రబాబును తరిమేందుకు బీసీ బిడ్డలు సిద్ధం



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా బైబై బాబూ..! అంటూ బీసీలు ''సిద్ధం'' అవుతున్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు చంద్రబాబును ఛీకొట్టగా తమను సామాజికంగా, రాజకీయంగా అక్కున చేర్చుకున్న వైఎస్సార్ సీపీ వెంట బీసీలు నడుస్తున్నారు. బలహీన వర్గాలు అత్యధికంగా ఉండే అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్ తాజాగా నిర్వహించిన సిద్ధం సభకు తరలివచ్చిన జనసందోహమే అందుకు నిదర్శమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. బీసీల గడ్డ కుప్పంలో సైతం వలస నేత చంద్రబాబును తరిమేందుకు బలహీన వర్గాలు సిద్ధం కావడంతో సొంత సామాజిక వర్గాన్ని శరణు వేడుతూ చంద్రబాబు పక్క చూపులు చూడటాన్ని ఉదహరిస్తున్నారు. 'కుప్పం'లో చొరబడి మూడున్నర దశాబ్దాలుగా పీడిస్తున్న చంద్రబాబు రాజకీయ జీవితానికి తెర పడటం ఖాయమైంది. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు గత ఎన్నికల్లో గెలుపొందిన కుప్పంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఆధిక్యాన్ని కట్టబెట్టడం ద్వారా ప్రజలు తమ అభీష్టాన్ని ఇప్పటికే తేటతెల్లం చేశారు. కుప్పం నియోజకవర్గ ఓటర్లలో బీసీలే అత్యధికం. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడంలో బీసీలే ప్రధాన భూమిక పోషించినట్లు టీడీపీ నేతలే అంగీకరిస్తున్నారు. దీంతో కుప్పం నుంచి మరోసారి బరిలోకి దిగితే రాజకీయ సమాధి తప్పదని పసిగట్టిన చంద్రబాబు పరువు కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఇక తనకు విశ్రాంతి అవసరమని స్వయంగా భార్య ద్వారా చెప్పించడం ద్వారా చంద్రబాబు ఇప్పటికే ఓటమిని అంగీకరించి చేతులెత్తేశారు. సొంత సామాజిక వర్గాన్ని నమ్ముకుంటూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సురక్షిత స్థావరాల కోసం అన్వేషిస్తున్నారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అంటూ తరచూ వల్లె వేస్తూ రాజకీయ అవసరాలు తీరాక ఆ వర్గాలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు బీసీలకు ఇచ్చిన హామీల కంటే మిన్నగా గత 58 నెలలుగా ముఖ్యమంత్రి జగన్ సామాజిక న్యాయం చేయడంతో ఆ వర్గాలు వైఎస్సార్‌సీపీ వెంట నడుస్తున్నాయి. భీమిలి, దెందులూరు, రాప్తాడులో నిర్వహించిన 'సిద్ధం' సభలు ఒకదానికి మించి మరొకటి విజయవంతం కావడంతో ఇది ప్రస్ఫుటితమైందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

తరిమిన 'కోట'..

చంద్రబాబు 1978 ఎన్నికల్లో సొంతూరు నారావారిపల్లె ఉన్న చంద్రగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందగా 1983లో అక్కడ చిత్తుగా ఓడిపోయారు. ఆ వెంటనే టీడీపీ పంచన చేరిన చంద్రబాబు ఓటమి భయంతో 1985 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఎన్టీఆర్ అభిమానులు, బీసీలు అధికంగా ఉండే కుప్పం నియోజకవర్గంలో 1983, 1985 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎన్.రంగస్వామినాయుడు అత్యధిక ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో 1989లో కుప్పం వలస వెళ్లిన చంద్రబాబు తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారి దొంగ ఓట్లను చేర్చి వరుసగా నెగ్గుకొస్తున్నారు. అయితే ఇటీవల అధిక భాగం దొంగ ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. మరోవైపు కుప్పాన్ని రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీగా చేసిన సీఎం జగన్ అభివృద్ధి బాట పట్టించారు. సంక్షేమ పథకాల ద్వారా కుప్పం వాసులకు మంచి చేస్తున్నారు. కుప్పం పరిధిలో మున్సిపాల్టీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 2,12,049 ఓట్లు ఉంటే 1,43,820 ఓట్లు పోలయ్యాయి. ఇందులో వైఎస్సార్‌సీపీకి 99,586 ఓట్లు రాగా టీడీపీకి కేవలం 34,235 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే టీడీపీ కంటే వైఎస్సార్‌సీపీకి 65,351 ఓట్ల మెజార్టీ వచ్చినట్లు స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో చంద్రబాబుకు లభించిన మెజార్టీ 30,722 ఓట్లు మాత్రమే. వీటిని పరిగణలోకి తీసుకుంటే చంద్రబాబుకు వచ్చిన మెజార్టీ కంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 34,629 ఓట్ల ఆధిక్యత లభించింది. తద్వారా చంద్రబాబు కోట ఇప్పటికే కుప్పకూలినట్లు స్పష్టమవుతోంది. కుప్పం నియోజక వర్గానికి కృష్ణా జలాలను తరలించే పేరుతో చంద్రబాబు నాడు ప్రభుత్వ ఖజానాను దోచేయగా ఇప్పుడు సీఎం జగన్ ఆ పనులను పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తుండటంతో వైఎస్సార్‌సీపీ పట్ల ప్రజలలో ఆదరణ మరింత పెరిగింది.

తోకలు కత్తిరిస్తా.. తాటతీస్తా

2014–19 మధ్య టీడీపీ అధికారంలో ఉండగా ఒక్కరంటే ఒక్క బీసీని కూడా రాజ్యసభకు పంపకుండా బలహీన వర్గాలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు. అగ్రవర్ణాలు.. అందులోనూ తన సామాజిక వర్గం వారినే అధికంగా రాజ్యసభకు పంపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని దారుణంగా కించపరిచి తన పెత్తందారీ పోకడలను చాటుకున్నారు. న్యాయం చేయాలని విన్నవించుకున్న నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానంటూ హూంకరించారు. హామీని నెరవేర్చాలని కోరిన పాపానికి తాట తీస్తానంటూ మత్స్యకారులను బెదిరించారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా? అని వ్యాఖ్యానించి దళితులను దారుణంగా అవమానించారు. బీసీలు న్యాయమూర్తులుగా పనికిరారంటూ బాబు అవహేళన చేసిన వైనాన్ని ఆయా వర్గాలకు చెందిన విద్యావేత్తలు గుర్తు చేస్తున్నారు.

వెన్నుకు దన్నుగా

గత ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి 17న ఏలూరులో నిర్వహించిన బీసీ గర్జనలో చెప్పిన దాని కంటే మిన్నగా 58 నెలలుగా ఆ సామాజిక వర్గాలకు సీఎం జగన్ గరిష్ట స్థాయిలో ప్రయోజనం చేకూర్చారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా 58 నెలల్లో డీబీటీతో పేదల ఖాతాల్లోకి రూ.2.55 లక్షల కోట్లు జమ చేయగా రూ.1,20,022.96 కోట్ల మేర బీసీలకే లబ్ధి చేకూరడం గమనార్హం. నాన్ డీబీటీ రూపంలో పలు వర్గాలకు రూ.1.76 లక్షల కోట్ల వరకు మేలు జరగ్గా అందులో బీసీలకు రూ.50,657.39 కోట్ల దాకా ప్రయోజనం దక్కింది. డీబీటీ, నాన్ డీబీటీతో కలిపి రూ. 1,71,290.37 కోట్ల మేర బీసీలకు సీఎం జగన్ లబ్ధి చేకూర్చారు.

రాజ్యాధికారంలో సింహభాగం..

సీఎం జగన్ మంత్రివర్గంలో 25 మంది ఉండగా అందులో 11 మంది బీసీలకే అవకాశం ఇచ్చారు. ఒకరిని డిప్యూటీ సీఎంగా నియమించడంతోపాటు ప్రధానమైన రెవెన్యూ, విద్యా, పౌరసరఫరాలు, వైద్యం, ఆరోగ్యం లాంటి ప్రధానమైన శాఖలను బలహీన వర్గాలకే అప్పగించి పరిపాలనలో సముచిత భాగస్వామ్యం కల్పించారు. శాసనసభ స్పీకర్‌గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారామ్‌కు అవకాశమిచ్చారు. బీసీ వర్గాలకు చెందిన నలుగురిని రాజ్యసభకు పంపిన సీఎం జగన్ శాసనమండలిలో సైతం సింహభాగం పదవులు ఆ వర్గాలకే ఇచ్చారు. స్థానిక సంస్థల్లో వైఎస్సార్‌సీపీకి దక్కిన 13 జడ్పీ ఛైర్మన్ పదవులకుగానూ 6 బీసీలకే ఇచ్చారు. 84 మున్సిపల్ ఛైర్మన్ పదవులకుగానూ 44 బలహీన వర్గాలకే కేటాయించారు. 14 కార్పొరేషన్ల మేయర్ పదవులకుగానూ తొమ్మిది బీసీలకే దక్కేలా చేశారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు కేటాయించేలా ఏకంగా చట్టం చేసి మరీ ఇచ్చారు. దాంతో రాజకీయ, ఆర్థిక, విద్యా, మహిళా సాధికారత ద్వారా సామాజిక సాధికారతను బీసీలు సాధించారు. తమను అవహేళన చేసిన చంద్రబాబును ఛీకొట్టిన బీసీలు సమాజానికి వెన్నెముకలా తీర్చిదిద్దుతున్న సీఎం జగన్ వెంట నడుస్తున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

గత ఎన్నికల్లో 50 శాతం ఓట్లతో 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించగా 39 శాతం ఓట్లతో 23 శాసనసభ, మూడు లోక్‌సభ స్థానాలకే టీడీపీ పరిమితమైంది. ఆ పార్టీ చరిత్రలో అదే ఘోర పరాజయం. సీఎం జగన్ అందిస్తున్న సుపరిపాలనతో బీసీలు వైఎస్సార్‌సీపీని అక్కున చేర్చుకుంటున్నారు. భీమిలి, దెందులూరు, రాప్తాడులో జరిగిన 'సిద్ధం' సభలకు లక్షలాది మంది పోటెత్తగా వారిలో బీసీలే అత్యధికంగా ఉన్నట్లు టీడీపీ నేతలే అంగీకరిస్తున్నారు. బీసీలు వైఎస్సార్‌సీపీ వెంట నడుస్తుండటంతో వచ్చే ఎన్నికల్లో మరో చారిత్రక పరాజయం తప్పదని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు.

ఏపీ స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కిసాన్ స్టూడియో, కాల్ సెంటర్

అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్రం

సాక్షి, అమరావతి: క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సమీకృత రైతు సమాచార కేంద్రం (ఐసీసీ కాల్ సెంటర్)' దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఏపీ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కిసాన్ అవుట్‌బౌండ్ కాల్ సెంటర్‌తో పాటు కిసాన్ స్టూడియోలను అందుబాటులోకి తెచ్చింది. వీటిని కేంద్ర మంత్రి అర్జున్ ముండా బుధవారం జాతికి అంకితం చేశారు. ఇప్పటికే తెలంగాణ ఓ కాల్ సెంటర్ ఏర్పాటుచేయగా, రాజస్థాన్‌లోనూ ఏర్పాటుకు అక్కడి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గన్నవరం ఐసీసీ కాల్ సెంటర్, ఆర్బీకే చానల్‌ను జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పరిశీలించారు. వారిచ్చిన సూచనలతోనే కేంద్రం జాతీయ స్థాయిలో కాల్ సెంటర్, స్టూడియోలను కేంద్రం తీసు కొచ్చిందని వ్యవసాయ రంగ నిపుణులు చెబుతున్నారు.

ఇదీ కేంద్ర కాల్ సెంటర్

ఈ కేంద్రం ద్వారా నిపుణులైన సిబ్బంది రైతుల సందేహాలను నివృత్తి చేస్తారు. సీనియర్ అధికారులు, మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు ఇందులో ఉంటారు. వ్యవసాయ, అనుబంధ రంగాల సమగ్ర సమాచారాన్ని క్రోడీకరిస్తూ రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఈ కాల్ సెంటర్‌ను తీర్చిదిద్దారు. ప్రధాన పంటలు సాగయ్యే ప్రాంతాల రైతులకు ఈ కాల్ సెంటర్ మార్గదర్శకంగా నిలుస్తుంది. రైతులకు ఫోన్ చేసి పంటల స్థితిగతులు, అక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారు. వాటి తీవ్రతను బట్టి అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఆ ప్రాంతాలకు పంపిస్తారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలపై రైతుల సూచనలు తీసుకుని అమలు చేస్తారు.

కార్పొరేట్ స్థాయిలో గన్నవరం ఐసీసీ కాల్ సెంటర్

ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల్లో భాగంగా నాలుగేళ్ల క్రితం ఐసీసీ కాల్ సెంటర్, ఆర్బీకే ఛానల్‌ను ఏర్పాటు చేశారు. కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, 67 మంది సిబ్బందితో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ రైతులకు సాగులో, క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొనే అన్ని సమస్యల పరిష్కారానికి చక్కని వేదికగా నిలిచింది. సమస్య తీవ్రతను బట్టి 24 గంటల్లో బృందాలను గ్రామాలకు పంపి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ రైతుల మన్ననలను చూరగొంది. ఛానల్ ద్వారా సీజన్‌లో పంటలవారీగా అభ్యుదయ రైతులు, శాస్త్రవేత్తలతో సలహాలు, సూచనలతో కూడిన వీడియోలతో పాటు ప్రత్యక్ష ప్రసారాలతో రైతులకు దగ్గరైంది. ఐసీసీ ద్వారా 8.26 లక్షల కాల్స్, 12,541 వాట్సప్ సందేహాలను నివృత్తి చేశారు. అలాగే ఆర్బీకే ఛానల్‌ను 2.81 లక్షల మంది సబ్‌స్క్రైబ్ చేసుకోగా, 57.12 లక్షల మంది వీక్షించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన 1,698 వీడియోలను అప్‌లోడ్ చేసుకొన్నారు. ఐసీసీ సేవలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో పాటు ఎన్నో రాష్ట్రాలు వాటి ప్రతినిధులను పంపి అధ్యయనం చేశాయి. బ్రిటిష్ హై కమిషనర్ గారెట్ వైన్ ఓనర్, యూఎన్‌వోకు చెందిన ఎఫ్‌ఏవో కంట్రీ హెడ్ చిచోరి, ఇథియోపియా దేశ వ్యవసాయ శాఖ మంత్రి మెలెస్ మెకోనెన్ ఐమెర్ వంటి ప్రముఖులు ఈ కేంద్రం పనితీరును ప్రశంసించారు.

మన విధానాలు కేంద్రం అనుసరిస్తోంది



సీఎం జగన్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు విధానాలను కేంద్రం అనుసరిస్తోంది. పలు రాష్ట్రాలు కూడా వాటిని ప్రవేశపెడుతున్నాయి. గన్నవరంలోని ఐసీసీ కాల్ సెంటర్ నాలుగేళ్లుగా రైతుల సేవలో తనదైన ముద్ర వేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. ఏపీ స్ఫూర్తితో కేంద్రం కేసీసీను తీసుకురావడం నిజంగా గొప్ప విషయం. ఐసీసీ కాల్ సెంటర్‌ను మరింత పటిష్ట పరిచి సేవలను మరింత విస్తృతం చేస్తాం.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

ఆగమోక్తంగానే స్వామివారి కైంకర్యాలు

- రమణ దీక్షితుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- కైంకర్యాల్లో అధికారుల జోక్యం లేదు
- ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు స్పష్టీకరణ



మాట్లాడుతున్న వేణుగోపాల దీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు

తిరుమల: తిరుమలలో శ్రీవారి కైంకర్యాలు అన్నీ ఆగమోక్తంగానే నిర్వహిస్తున్నామని తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు చెప్పారు. తిరుమలలోని అర్చక నిలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ పరిపాలన, అధికారులు, స్వామి వారి ఆలయంపై రమణ దీక్షితులు చేసిన వ్యాఖ్యలను అర్చకులందరం ఖండిస్తున్నామని అన్నారు. శ్రీవారి ఆలయంలో క్రమం తప్పకుండా అన్ని కైంకర్యాలు ఆగమోక్తంగానే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పరిపాలన అంశాలు, అధికారులపై రమణ దీక్షితులు మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వచ్చిందన్నారు. శ్రీవారి ఆలయంలోకి స్తంభాలు తీసుకువచ్చారని, తవ్వకాలు జరిగాయంటూ ఆ వీడియోలో రమణ దీక్షితు లు చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదని చెప్పారు. ఆగమ సలహాదారులు, ప్రధాన అర్చకుల సూచనల మేరకు ఆలయంలో కైంకర్యాలన్నీ యథావిధిగా జరుగుతున్నాయని అన్నారు. రమణ దీక్షితులు ఆగమ సలహా మండలి సభ్యుడుగా, ప్రధాన అర్చకులుగా ఉన్న సమయంలోనే ఆలయంలోని తిరుమలరాయ మండపం, రంగ మండపం ప్రాంతాల్లో కుంగిపోయిన పైకప్పు, బలహీన పడిన స్తంభాలను పటిష్టపరిచారన్నారు. కొత్తగా ఆ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలూ జరగలేదన్నారు. వంశపారంపర్యంగా సేవ చేసుకునే కుటుంబానికి చెందిన రమణ దీక్షితులు ఆలయ ప్రతిష్ట, వ్యవస్థపై అవాస్తవాలు మాట్లాడటం బాధాకరమని అన్నారు.

అవాస్తవాలు నమ్మకండి


భక్తులు ఇలాంటి అవాస్తవాలను నమ్మవద్దని, రమణ దీక్షితులు వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. రమణ దీక్షితులను ముఖ్యమంత్రి గౌరవ ప్రధాన అర్చకులుగా నియమించినప్పటికీ, నాలుగేళ్లుగా ఆయన గుడికే రాలేదని, ప్రతి నెలా రూ.80 వేల జీతాన్ని మాత్రం తీసుకుంటున్నారని తెలిపారు. రమణ దీక్షితులు, ఆయన కుమారుడు కూడా ఆలయానికి రావడంలేదని తెలి పారు. ఏడాదిలో రెండు మూడుసార్లు వచ్చి రెన్యువల్ చేసుకుని స్వామి కైంకర్యాల్లో పాల్గొనకుండా ఎక్కడో తిరుగుతున్నారని చెప్పారు. వ్యక్తిగత కారణాలతో రెండో కుమారుడు కూడా అర్చకత్వాన్ని విడిచిపెట్టారన్నారు. లుంగీలు, టీ షర్టులు ధరించిన అందరూ క్రిస్టియన్లు కారని అ న్నారు. లుంగీలు, టీషర్టులు ధరించిన ధర్మారెడ్డి క్రిస్టియన్ అని చెప్పిన రమణ దీక్షితులు కూడా ఆ వీడియోలో టీ షర్టు ధరించి ఉన్నారని తెలిపారు.

కైంకర్యంలో అధికారుల జోక్యం లేదు

స్వామివారికి నిర్వహించే కైంకర్యాల విషయంలో టీటీడీ చైర్మన్, ఈవో, ఆలయ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోరని ఆలయ మరో ప్రధాన అర్చకులు కృష్ణ శేషాచల దీక్షితులు తెలిపారు. ఆలయ వ్యవస్థపై, అధికారులపై తీవ్రస్థాయిలో ఆరోపించిన రమణ దీక్షితులే కొద్ది సమయంలోనే వీడియోలో ఉన్నది తన వాయిస్ కాదంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారన్నారు.

రాష్ట్రంలో ఆదిత్య బిర్లా భారీ పెట్టుబడులు

- ఇప్పటికే 3 యూనిట్ల ఏర్పాటు
- రూ.2,700 కోట్లతో తూర్పుగోదావరి జిల్లాలో కాస్టిక్ సోడా యూనిట్
- రూ.110.38 కోట్లతో పులివెందులలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్
- తాజాగా నాయుడుపేటలో రూ. 1700 కోట్లతో కార్బన్ బ్లాక్ తయారీ పరిశ్రమ
- విశాఖ జీఐఎస్ సదస్సులో రూ. 9,300 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం.. వాస్తవ రూపంలోకి రూ.4,510 కోట్ల పెట్టుబడులు



సాక్షి, అమరావతి: దేశీయ కార్పొరేట్ దిగ్గజాలు అనగానే గుర్తుకు వచ్చేది టాటా–బిర్లా గ్రూపులు. ఈ గ్రూపు గడచిన అయిదేళ్లలో రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెడుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహంతో ఆదిత్య బిర్లా గ్రూపు చైర్మన్ కుమారమంగళం బిర్లా స్వయంగా వచ్చి పెట్టుబడుల కార్యక్రమంలో పాల్గొన్నారంటే ఈ రాష్ట్రంపై ప్రత్యేక ఆసక్తిని తెలియజేస్తోంది. ఈ ఐదేళ్ల కాలంలో ఆదిత్య బిర్లా గ్రూపు మూడు భారీ ప్రాజెక్టులకు రాష్ట్రంలో శ్రీకారం చుట్టింది. విశాఖలో గతేడాది మార్చిలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో రూ.9,300 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుంది. అందులో ఇప్పటికే రూ.4,510 కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి రాగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి.

బలభద్రపురంలో కాస్టిక్ సోడా యూనిట్

ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో రూ.2,700 కోట్ల పెట్టుబడితో ఏటా రూ.1.50 లక్షల టన్నుల కాస్టిక్ సోడాను ఉత్పత్తి చేస్తే క్లోర్ ఆల్కాలి యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ యూనిట్‌ను గ్రూపు చైర్మన్ కుమారమంగళం బిర్లాతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2022 ఏప్రిల్ 21న ప్రారంభించారు. ఈ యూనిట్ ద్వారా ప్రస్తుతం 1,300 మందికి ఉద్యోగ అవకాశాలు రాగా పూర్తిస్థాయి సామర్థ్యం అందుబాటులోకి వస్తే ఈ సంఖ్య 2,400కు చేరుతుంది. ఆదిత్య బిర్లా గ్రూపునకు దేశవ్యాప్తంగా క్లోర్ ఆల్కాలికి సంబంధించి ఏడు యూనిట్లు ఉండగా, తూర్పు తీర ప్రాంతంలో తొలి యూనిట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేసింది. కోవిడ్ లాక్‌డౌన్‌లో కూడా పనులు వేగంగా జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అనుమతులు ఇవ్వడంతో రికార్డు సమయంలోనే ఈ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించింది.

పులివెందుల్లో గార్మెంట్స్ యూనిట్

ఆదిత్య బిర్లా గార్మెంట్స్ వైఎస్ఆర్ జిల్లా పులివెందులలో రెడిమేడ్ దుస్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. 2021 డిసెంబర్ 24న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ యూనిట్ రెండేళ్లల్లోనే అందుబాటులోకి వచ్చింది. రూ.110.38 కోట్ల వ్యయంతో 2112 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ యూనిట్ ఏర్పాటైంది. మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో ఉత్పత్తైన దుస్తులు ఆదిత్య బిర్లా రిటైల్ షోరూంలతో పాటు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. గతేడాది నవంబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన సందర్భంగా ఈ యూనిట్‌ను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న మహిళలతో ముచ్చటించారు. త్వరలోనే పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరువవుతున్న యూనిట్‌లో ప్రస్తుతం 500 మందికి పైగా పనిచేస్తున్నారు.

నాయుడుపేటలో కార్బన్ బ్లాక్

ఆదిత్య బిర్లా గ్రూపు చిత్తూరు జిల్లా నాయుడు పేటలో రంగులు, ఇంకు, టోనర్లు వంటి వాటిలో కీలకంగా వినియోగించే కార్బన్ బ్లాక్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సుమారు రూ.1,700 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఈ నెల 14న పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ యూనిట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. 24 నెలల్లో అందుబాటులోకి రానుంది.

పదివేల మందికి ఉపాధి


రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భారీ పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఆదిత్య బిర్లా గ్రూపు రెండు నెలల్లో రెండు యూనిట్లు ఏర్పాటు చేయడమే దీనికి నిదర్శనం. రెండు నెలల క్రితం వైఎస్ ఆర్ జిల్లాలో గార్మెంట్స్ తయారీ యూనిట్‌కు భూమి పూజ చేశాం. ఇప్పుడు తూర్పుగోదావరి బలభద్రపురంలో కాస్టిక్‌సోడా యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. మా గ్రూపునకు ఆంధ్రప్రదేశ్ చాలా కీలకమైనది. ఇప్పటికే ఆరు వ్యాపారాలకు సంబంధించి రెండు బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాం. వీటి ద్వారా 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే సత్తా రాష్ట్రానికి ఉంది.

■ 21–04–22న బలభద్రపురంలో క్లోర్ అల్కాలి (కాస్టిక్ సోడా) యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదిత్య బిర్లా గ్రూపు చైర్మన్ కుమార్ మంగళం బిర్లా



వ్యవసాయాన్ని పండుగ చేసిన నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్
నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్
గడప గడపకే విత్తనాలు, పంట కొనుగోళ్లు
మన రాష్ట్రం - మన రైతు
ఏపీలో రైతు రాజ్యంపై ఏలూరులో సమగ్ర చర్చా వేదిక
ప్రజా ప్రస్థానం ఈరోజు రాత్రి 7గంటలకు మీ సాక్షిటీవీలో...

ఇదండీ సంగతి



రిటైర్‌మెంట్ ఎంత అవసరమో చంద్రబాబుగారు మాట్లాడతారు!

'పది' పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

సాక్షి, అమరావతి: మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు నడపాలని పాఠశాల విద్యాశాఖ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఏపీఎస్ ఆర్టీసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు విద్యార్థులు తమ హాల్ టికెట్‌లు చూపించి సెంటర్లకు ఉచితంగా ప్రయాణించవచ్చని ప్రకటించింది. ఈ మేరకు విద్యార్థులు తమ ఇంటి నుంచి పరీక్ష కేంద్రాలకు అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా వెళ్లి, రావొచ్చని దేవానందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పరిధిలోని ముస్లిం ఉద్యోగులు, ఉపాధ్యాయులు రంజాన్ మాసంలో విధుల నుంచి గంట ముందు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. మార్చి 11వ తేదీ నుంచి ఏప్రిల్ 10 వరకు ప్రతి రోజూ సాయంత్రం 4.30 గంటలకు వారు విధులు ముగించుకొని వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని అన్ని శాఖలకు, ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, కలెక్టర్లకు, అన్ని జిల్లాల అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

'పవర్ లూమ్'లకు విద్యుత్ సబ్సిడీ

సాక్షి, అమరావతి: పవర్ లూమ్ (మగ్గం యంత్రం)లపై ఆధారపడి జీవించే చేనేతలకు ఏపీ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. పవర్ లూమ్‌లకు విద్యుత్ సబ్సిడీని ప్రకటించింది. ప్రస్తుతం యూనిట్‌కు రూ.1 గా ఉన్న విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ)ను ఆరు పైసలకు తగ్గించింది. అంటే 94 పైసలు రాయితీ కల్పించినట్టయ్యింది. ఈ మేరకు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 10,534 పవర్ లూమ్ యూనిట్లకు ఏటా రూ.4.46 కోట్ల మేర ప్రయోజనం చేకూరనుంది. తద్వారా వాటినే నమ్ముకున్న చేనేతలపై ఆర్థిక భారం తగ్గనున్నది. కుటుంబాల్లో వెలుగులు పంచనున్నది.

పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

అన్ని పరీక్షలను సమర్థంగా నిర్వహించాలి

- విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదు
- కలెక్టర్లు, ఇతర విభాగాల అధికారులకు మంత్రి బొత్స ఆదేశం
- టెన్త్, ఇంటర్, టెట్, డీఎస్సీ పరీక్షల నిర్వహణపై మంత్రి సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స. చిత్రంలో ప్రవీణ్ ప్రకాష్, సురేష్ కుమార్, సౌరభ్‌గౌర్

సాక్షి, అమరావతి: మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియెట్ పరీక్షలతోపాటు పదో తరగతి, ఏపీ టెట్, డీఎస్సీ పరీక్షలను అధికారులంతా కలిసి సమర్థంగా నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. పది, ఇంటర్, ఏపీ టెట్, డీఎస్సీ పరీక్షలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీసు, వైద్య, రెవెన్యూ, విద్యుత్, తపాలా, ఆర్టీసీ శాఖల రాష్ట్ర అధికారులతో గురువారం విజయవాడలోని సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మార్చి నెల మొత్తం పరీక్షల కాలమని, దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు, అభ్యర్థులు వివిధ పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. అధికారులంతా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఒకటి నుంచి ఇంటర్, 18 నుంచి పది పరీక్షలు

ఈ ఏడాది ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,559 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 10,52,221 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 47,921 మంది అధికంగా పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,17,939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలు, మొత్తం 6,23,092 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, వీరికోసం 3,473 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్టు వివరించారు. వీరితోపాటు పరీక్షలకు రీ ఎన్‌రోల్ చేసుకున్న 1,02,058 మంది విద్యార్థులు కూడా ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 682 మందితో సిట్టింగ్ స్క్వాడ్స్, 156 మందితో ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఓపెన్ స్కూలుకు సంబంధించి పదో తరగతి, ఇంటర్ పరీక్షలు మార్చి 18 నుంచి 26 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయని వివరించారు. ఓపెన్ టెన్త్‌లో 34,635 మంది విద్యార్థులు ఉండగా, 176 కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ విద్యార్థులు 76,572 మంది ఉండగా, 327 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరూ సెల్‌ఫోన్లు తీసుకువెళ్లకూడదని స్పష్టంచేశారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అదేవిధంగా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరీక్షా కేంద్రాలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై మంత్రి ఆరా తీశారు.

27 నుంచి ఏపీ టెట్

ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు జరిగే ఏపీ టెట్‌కు 2,79,685 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీబీటీ విధానంలో జరిగే ఈ పరీక్ష కోసం అధికారులు 120 కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు హైదరాబాద్, బెంగళూరు, బరంపురం, చెన్నై, ఖమ్మం, కోదాడ ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు డీఎస్సీ నిర్వహణ కోసం నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనర్ సౌరభ్ గౌర్, పాఠశాల విద్య డైరెక్టర్ పార్వతి, సమగ్ర శిక్ష ఏఎస్పీడీ శ్రీనివాసులురెడ్డి, పదో తరగతి పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి, ఏపీ టెట్ జేడీ మేరీచంద్రిక, ఏపీ మోడల్ స్కూల్ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యలో నవ్యత

పదో తరగతి పాఠ్యప్రణాళిక ఆవిష్కరణలో మంత్రి బొత్స

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 1000 ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేయడం ద్వారా ప్రభుత్వ విద్యా బోధనలో నవ్యత కనబడుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో సీబీఎస్ఈ పదో తరగతి పాఠ్య ప్రణాళిక మాడ్యూళ్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీబీఎస్ఈ నిబంధనల ప్రకారం రూపొందించిన పాఠ్య ప్రణాళికతో బోధనలో నూతనత్వం వస్తుందన్నారు. జాతీయ విద్యా విధానం–2020లోని నిర్మాణాత్మక బోధన సూత్రాల ఆధారంగా ఈ పాఠ్య ప్రణాళికను రూపొందించారని ఆయన తెలిపారు. జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేంవర్క్ పాఠశాల విద్య (ఎన్‌సీఎఫ్ఎస్ఈ)లో పేర్కొన్న పాఠ్య లక్ష్యాలు, సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలను ప్రతిబింబించేలా ఈ పాఠ్య ప్రణాళిక ఉందన్నారు. ఈ మాడ్యూళ్లను రూపకల్పనకు సహకరించిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమిషనర్ సురేశ్ కుమార్, ఇంటర్మీడియెట్ కమిషనర్ సౌరభ్‌గౌర్ పాల్గొన్నారు.

'చేంజ్ ఇంక్'తో విద్యాశాఖ ఒప్పందం

పిల్లల్లో వైకల్యాలను గుర్తించి, వారికి తగ్గట్టుగా విద్యాబోధన అందించేందుకు వీలుగా 'చేంజ్ ఇంక్' సంస్థతో విద్యాశాఖ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి మంత్రి సమక్షంలో గురువారం విజయవాడలోని సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ ఎస్ఎస్ శోభిక, చేంజ్ ఇంక్ సంస్థ ప్రతినిధి పూర్ణిత నంబియార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సంస్థ స్పెసిఫిక్ లెర్నింగ్ డిజెబిలిటీ విద్యార్థులను అకడమిక్ పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు పాటించాల్సిన విధానాలను రూపొందించనుంది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ముగ్గురు ఆర్టీఐ కమిషనర్ల నియామకం

సాక్షి, అమరావతి: సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కమిషనర్లుగాసీనియర్ పాత్రికేయురాలు రెహానా బేగంతోపాటు డాక్టర్ ఎ.ఉదయభాస్కర్‌రెడ్డి, చావలి సునీల్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మూడేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. జర్నలిజం, వైద్యం, క్రీడా రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన ఈ ముగ్గురినీ ఆర్టీఐ కమిషనర్లుగా ప్రభుత్వం నియమించింది. విభజిత ఏపీలో తొలి మహిళా ఆర్టీఐ కమిషనర్‌గా రెహానా బేగంనకు అవకాశం లభించింది.



సంస్కృత భాషాభివృద్ధికి ఎన్ఎస్‌యూ కృషి అభినందనీయం

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్


వర్చువల్‌గా ప్రసంగిస్తున్న మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

తిరుపతి సిటీ/ఏర్పేడు: సంస్కృత భాషాభివృద్ధికి తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం (ఎన్ఎస్‌యూ) ఎనలేని కృషి చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కొనియాడారు. గురువారం తిరుపతి ఎన్ఎస్‌యూలో ఉత్కల పీఠం (ఒడిశా చైర్) ఏర్పాటు చేసి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన రజతోత్సవ కార్యక్రమానికి ఆయన వర్చువల్ విధానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీవారి పాదాల చెంత వెలసిన సంస్కృత వర్సిటీ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రచారం చేసి పరిరక్షించడంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. వర్చువల్ విధానంలో వర్సిటీలో నూతన హాస్టల్ భవనాలను, తరగతి గదులను ప్రారంభించారు. ఉత్కల పీఠం రజతోత్సవ పైలాన్, శిలాఫలకాన్ని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షులు రేవతి రమణదాన ప్రభు ప్రారంభించారు.

ఇన్నోవేషన్ హబ్‌గా తిరుపతి ఐఐటీ


విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేస్తున్న జిందాల్, ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ

తిరుపతి కేంద్రంగా ఏర్పేడులో స్థాపించిన ఐఐటీ విద్యాసంస్థ అనతి కాలంలోనే ఇన్నోవేషన్ హబ్‌గా పేరుగాంచడం గర్వంగా ఉందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. గురువారం తిరుపతి ఐఐటీలో జరిగిన నాల్గోవ, ఐదవ స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ప్రసంగించారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటీలో అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన విద్య అందించడం శుభపరిణామమన్నారు. మొత్తం 355మంది బీటెక్, 106 మంది ఎంటెక్, ఇద్దరు డ్యూయల్ డిగ్రీ, 74మంది ఎమ్మెస్సీ, 17మంది ఎంఎస్, 21మంది పీహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు.

25 నుంచి కంచి కామకోటి పీఠాధిపతి విజయయాత్ర

- మార్చి 3వ తేదీ వరకు రాయలసీమ జిల్లాల్లో నిర్వహణ
- మహానందీశ్వర ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి


శ్రీశైలంలో పీఠాధిపతిని కలిసిన వేదపండితులు

మహానంది: లోక కల్యాణం కోసం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి నిర్వహిస్తున్న విజయయాత్ర ఈ నెల 25, 26వ తేదీల్లో రాయలసీమ జిల్లాల్లో కొనసాగనుందని మహానంది ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వేద పండితుడు రవిశంకర్ అవధానితో కలిసి విలేకరులతో మాట్లాడారు. విజయేంద్ర సరస్వతిస్వామి దేశవ్యాప్తంగా చేపట్టిన విజయయాత్రలో భాగంగా ఈ నెల 24న శ్రీశైలం, 25, 26వ తేదీల్లో మహానంది, 27న ఆళ్లగడ్డలోని గాయత్రీమాత ఆలయం, 29న కడప, మార్చి 3న తిరుపతిలో పర్యటిస్తారని చెప్పారు. లోక కల్యాణార్థం మహానందిలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





ఓ నా కుమారా! నమాజ్‌ను స్థాపించు. ధర్మాన్ని ఆదేశించు. అధర్మాన్ని నిషేధించు. ఆపదలో సహనం వహించు. నిశ్చయంగా, ఇవి ఎంతో గట్టిగా ఆజ్ఞాపించబడిన విషయాలు.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024

అరణ్యానికి ఆసరా


అడవులనూ, ఆదివాసీలనూ రక్షించుకోవటం అంటే మానవాళి తనను కాపాడుకోవటమేనని బ్రెజిల్ పర్యావరణవేత్త చికో మెండిస్ ఏనాడో చెప్పిన మాట. దాన్ని విస్మరించటం ఎంత అనర్థదాయకమో, అది చివరకు ఎటువంటి విపరిణామాలకు దారితీస్తుందో పాలకులు గ్రహించటం లేదు. కనుకనే అడవుల నిర్వచనానికి సంబంధించినంతవరకూ నిఘంటు అర్థానికీ, 1996లో తాము వెలువరించిన తీర్పునకూ తు.చ. తప్పకుండా కట్టుబడివుండాలని మొన్న సోమవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం చెప్పవలసి వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నా మన దేశంలో 'అడవి'కి నిర్దిష్టమైన నిర్వచనం లేదు. దేశంలో అటవీభూముల విస్తీర్ణం ఎంతో స్పష్టమైన, సమగ్రమైన రికార్డు కూడా లేదు. ఒక అంచనా ప్రకారం మన దేశంలో మొత్తం ఎనిమిది లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులున్నాయి. ఇది మరో 1,540 చదరపు కిలోమీటర్ల మేర పెరిగిందని మూడేళ్ల క్రితం కేంద్రం ప్రకటించింది. అయితే 1980 నాటి అటవీ సంరక్షణ చట్టానికి నిరుడు ఆగస్టులో తీసుకొచ్చిన సవరణల వల్ల ఆ చట్టం పరిధి కుంచించుకుపోయిందనీ, ఫలితంగా 1,97,000 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతానికి ముప్పు ఏర్పడిందనీ పిటిషనర్లు ఆరోపించారు. వివాదాస్పదమైన 1ఏ నిబంధన అటవీప్రాంతంగా రికార్డుల్లో వుండి 1980–96 మధ్య చట్టబద్ధంగా అటవీయేతర ప్రయోజనాలకు వినియోగిస్తున్న భూములు, అంతర్జాతీయ సరిహద్దులకు 100 కిలోమీటర్ల దూరంలోవుండి వ్యూహాత్మక అవసరాలకు వినియోగపడే ప్రాంతం ఈ చట్టం పరిధిలోనికి రాదని చెబుతోంది. అలాగే మావోయిస్టు ప్రాంతాల్లో ఆంతరంగిక భద్రతకై చేపట్టే నిర్మాణాల కోసం అయిదు హెక్టార్ల వరకూ అటవీయేతర భూమిగా రికార్డుల్లోవున్న ప్రాంతాన్ని సేకరించవచ్చని చెబుతోంది. ఇక జూ, సఫారీ వంటి అవసరాల కోసం కూడా ఈ తరహా భూమిని తీసుకోవచ్చని వివరిస్తోంది. అడవులే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వంవల్లనో, మరే ఇతర కారణంవల్లనో రికార్డుల్లోకి ఎక్కని భూములన్నిటికీ ఈ చట్టసవరణవల్ల ముప్పు ఏర్పడుతుందని పిటిషనర్ల వాదన. ఈ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తాత్కాలిక ఆదేశాల పర్యవసానంగా 1980 నాటి అటవీ సంరక్షణ చట్టం నిబంధనలూ, 1996లో సర్వోన్నత న్యాయస్థానం టీఎన్ గోదావర్మన్ కేసులో ఇచ్చిన ఆదేశాలూ వర్తిస్తాయి.

అడవులను సంరక్షించాలని పర్యావరణవేత్తలు కోరినప్పుడల్లా అభివృద్ధి మాటేమిటన్న ప్రశ్న వినబడుతూ వుంటుంది. ఆ రెండూ పరస్పర విరుద్ధాలన్నట్టు... ఒకటి కోల్పోతేనే రెండోది సాధ్యమన్నట్టు మాట్లాడతారు. ఇది సరికాదు. ఏ కారణంతో అడవుల్ని హరించినా అది ఆత్మవినాశనానికే దారితీస్తుంది. అడవులంటే కేవలం వృక్షాలు మాత్రమే కాదు... అక్కడుండే ఆదివాసులూ, ఆ అడవిని ఆలంబనగా చేసుకుని జీవించే వన్యమృగాలతో సహా సమస్త జీవరాశులూ కూడా! అడవులను ధ్వంసం చేసినప్పుడు ఆవాసం కరువై వన్యమృగాలు జనావాసాల్లోకి చొరబడతాయి. ఆదివాసులు జీవిక కరువై ఇబ్బందుల్లో పడతారు. ఇవన్నీ కొట్టొచ్చినట్టు కనబడేవి. కానీ పర్యావరణానికి కలిగే చేటు అపారమైనది. అటవీప్రాంతం తగ్గితే కరువు, అకాలవర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయి. అందువల్ల అభివృద్ధికీ, పర్యావరణ పరిరక్షణకూ సమతూకం వుండేలా ప్రభుత్వ విధానాలుండాలి. 2006 నాటి పర్యావరణ (పరిరక్షణ) చట్టం కింద రూపొందించిన పర్యావరణ ప్రభావ మదింపు నిబంధనలు కొంతమేరకు ఈ సమతూకాన్ని సాధించాయి. అయితే దాన్ని నీరుగార్చిన పర్యవసానంగా మైనింగ్ కోసం, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం, మౌలిక సదుపాయ ప్రాజెక్టుల కోసం, పారిశ్రామిక అవసరాల కోసం ఇస్తున్న అనుమతులు ఆ సమతూకాన్ని దెబ్బతీసి కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చాయని ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రిక వెలువరించిన కథనాలు వెల్లడించాయి. వివిధ కారణాలవల్ల పర్యావరణ అనుమతులు పొందని కంపెనీలకు ఆర్నెల్లపాటు మినహాయింపునిచ్చిన 2017 నాటి కేంద్ర నిబంధనలే ఇందుకు కారణం. 2017–24 మధ్య వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన బాక్సైట్, బొగ్గు, ఇనుము మైనింగ్‌లతోపాటు, సిమెంట్ ఫ్యాక్టరీలు, సున్నపురాయి వంటి వంద ప్రాజెక్టులకు అనుమతులు మంజూరయ్యాయని ఆ కథనం చెబుతోంది. 1996లో జస్టిస్ జేఎస్ వర్మ, జస్టిస్ బీఎన్ కృపాల్ ఇచ్చిన తీర్పు అడవికి విస్తృత నిర్వచనాన్నిచ్చింది. దాని ప్రకారం చట్టం నిర్వచనానికి సరిపోయే అటవీప్రాంతాలతోపాటు యాజమాన్యం ఎవరిదన్న అంశం జోలికి పోకుండా అడవిగా చట్టం గుర్తించిన అన్ని ప్రాంతాలూ అడవులుగానే భావించాలి. నిరుడు అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు తీసుకొచ్చిన సందర్భంగా పార్లమెంటులో మాట్లాడిన కేంద్ర పర్యావరణమంత్రి భూపేందర్ యాదవ్ ఆ చట్టం వల్ల ఆదివాసీ ప్రాంతాల్లోని పాఠశాలల్లో కనీసం ఆడపిల్లల కోసం మరుగుదొడ్లు కూడా నిర్మించలేకపోతున్నామని వాపోయారు. ఇందులో నిజం లేదు. 2006 నాటి అటవీ హక్కుల చట్టం అలాంటి అవసరాల కోసం మినహాయింపునిస్తోంది.

పర్యావరణ సమతూకాన్ని సాధించగలిగినప్పుడే దేశంలో హరితావరణాన్ని కాపాడుకోగలుగుతాం. చాలా దేశాలు అడవుల్ని కోల్పోయిన పర్యవసానంగా జరిగిన నష్టాన్ని గమనించుకుని వాటి పునరుద్ధరణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయి. బ్రెజిల్ వంటి దేశాలు అడవులను ప్రాణప్రదంగా చూసుకుంటున్నాయి. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. ధర్మాసనం చెప్పినవిధంగా ఏప్రిల్ 15కల్లా దేశంలోని అన్ని రకాల అటవీ భూములపై సమగ్ర వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి. అడవుల రక్షణపై పౌరుల అవగాహనను పెంపొందించే చర్యలకు ఉపక్రమించాలి.

చరిత్ర ఎరుగని వినూత్న నమూనాలు

విశ్లేషణ



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

వైఎస్ జగన్ భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత, గత 75 ఏళ్లలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనాను మార్చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర మానవాభివృద్ధికి బలమైన పునాది వేయడానికి అనేక చర్యలు తీసుకున్నారు. పిల్లల నాణ్యమైన విద్య కోసం ఖర్చు చేయడం మానవ వనరుల అభివృద్ధికి ఖర్చు చేయడమే తప్ప మరొకటి కాదు. దేశంలోని వికృతమైన విద్యా వ్యవస్థలో ఇది అత్యంత కష్టతరమైన సంస్కరణ. పాఠశాలలు, కళాశాలలపై దృష్టి సారించే మానవశక్తి అభివృద్ధి నమూనాను ఇంతవరకూ ఏ మూడవ ప్రపంచ దేశంలోనూ ప్రయత్నించలేదు. అలాగే, ప్రతి సంక్షేమ పథకాన్నీ పర్యవేక్షించడానికీ వాలంటీర్లను నియమించడం కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో పూర్తిగా కొత్త ఆలోచన.

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని అధికార వైఎస్సార్‌సీపీకీ, చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, భావోద్వేగ సినీ నటుడు పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీలకూ మధ్య పోటీ నెలకొంది. జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లు తమిళనాడులో వలె నామమాత్రపు ఆటగాళ్లుగా ఉన్నాయి. ఆసక్తికరంగా, బీజేపీ రాష్ట్ర శాఖకు చంద్రబాబు వదిన పురందేశ్వరి నాయకత్వం వహిస్తుండగా, కాంగ్రెస్ రాష్ట్ర శాఖను జగన్‌మోహన్ రెడ్డి చెల్లెలు షర్మిల నడిపిస్తున్నారు. రెండు జాతీయ పార్టీలు, తమ సమీప బంధువులైన ప్రాంతీయ పార్టీల అధినేతలను ఇబ్బంది పెట్టేందుకు మహిళా అధ్యక్షులను ఎంపిక చేశాయి. ఇలాంటి పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు.

2014 ఎన్నికల నుంచి జగన్ ఒంటరి పోరాటం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబు పొత్తుల కోసం తహతహలాడుతున్నారు. 2014లో బీజేపీతో పొత్తు పెట్టుకుని 102 సీట్లు గెలుచుకున్న చంద్రబాబు, 2019లో కేవలం 23 సీట్లు గెలుచుకుని జగన్ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. అందుకే ఇప్పుడు ఆయన జనసేన, బీజేపీతో పొత్తుకు తెగ ఆరాటపడుతున్నారు. ఇది కచ్చితంగా బాబులో ఉన్న అలజడిని తెలియజేస్తోంది.

2019 ఎన్నికలకు ముందు ప్రధాని మోదీపై చంద్రబాబు దూషణలు చేసినందున, ప్రధాని ఆయనకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. 'అందితే జుట్టు... అందకపోతే కాళ్లు' అనే తెలుగు సామెత చెప్పినట్టుగా ఉంది చంద్రబాబు రాజకీయ జీవితం. ఇప్పుడు చంద్రబాబు రాజకీయ స్థితిని మోదీ చక్కగా ఆస్వాదిస్తున్నట్లు కనిపిస్తోంది.

అయితే, ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌కు చాలా కీలకమైనవి. ఎందుకంటే వైఎస్ జగన్ 175 సీట్లలో 151 సీట్ల భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత, గత 75 ఏళ్లలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ప్రయత్నించని విధంగా రాష్ట్ర అభివృద్ధి నమూనాను మార్చేశారు. రాష్ట్రంలోని పాఠశాల, విశ్వవిద్యాలయ విద్య ప్రాథమిక నిర్మాణాన్ని మార్చడం ద్వారా వైఎస్ జగన్, భౌతిక అభివృద్ధి అని పిలుచుకునే అభివృద్ధి నమూనాను మానవ అభివృద్ధి నమూనాగా మార్చారు. గత ఐదేళ్లలో రాష్ట్ర మానవాభివృద్ధికి బలమైన పునాది వేయడానికి జగన్ అనేక చర్యలు తీసుకున్నారు. ఆయన తీసుకున్న మొదటి అడుగు – ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టడం. భారతదేశంలోని వికృతమైన విద్యా వ్యవస్థ చరిత్రలో ఇది అత్యంత కష్టతరమైన సంస్కరణ. పట్టణ పేదల పిల్లలను, వ్యవసాయ రంగంలోని గ్రామిక జనాల పిల్లలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటూ కదలలేని



ప్రాంతీయ భాషా విద్యా విధానంలో ఉంచాయి. భాషాప్రయుక్త రాష్ట్రాల ఆలోచన పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల మెడకు చుట్టుకుంది. ధనవంతులు తమ పిల్లలను ప్రైవేట్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చేర్పిస్తే, గ్రామీణ ప్రజలలో మాత్రం ప్రాంతీయ భాషావాదం ప్రచారం చేశారు. పాఠశాల మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఆర్థిక స్తోమత లేని పిల్లలకు మంచి ఆహారం కోసం బడ్జెట్‌ను ఖర్చు చేయడానికి ఏ ప్రభుత్వమూ కూడా సిద్ధపడలేదు. పిల్లల నాణ్యమైన విద్య కోసం ఖర్చు చేయడం మానవ వనరుల అభివృద్ధికి ఖర్చు చేయడమే తప్ప మరొకటి కాదు. అసెంబ్లీల బడ్జెట్ సమావేశాల్లో చర్చలన్నీ రోడ్లు, భవనాలు, అప్పుడప్పుడు డ్యామ్‌లకు మాత్రమే డబ్బు ఖర్చు చేసే విధంగా సాగుతుంటాయి. ఇలాంటి భౌతిక అభివృద్ధిలో భారీ మొత్తంలో డబ్బులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళతాయి.

పాఠశాల విద్యకూ, విశ్వవిద్యాలయ విద్యకూ; పేద పిల్లల తల్లిదండ్రుల ఖాతాలకు నగదు బదిలీ పథకాలకూ గణనీయమైన మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించడం ద్వారా ఆ నమూనాను జగన్ ప్రభుత్వం మార్చింది. ఇది దళారుల పాత్రను రూపుమాపింది. ఈ మార్పు అంతరార్థం ఏమిటంటే దళారీ వ్యవస్థ బలహీనపడుతుంది. తాము పొరపాటున అధికారంలోకి వచ్చినా, పాత భౌతిక వనరుల అభివద్ధి నమూనా వైపు తిరిగి వెళ్లలేమన్నది ప్రతిపక్ష పార్టీల ఆందోళన. అదే వైఎస్ జగన్ తిరిగి అధికారంలోకి వస్తే, సంస్కరణలు మరింత లోతుగా సాగుతాయి. పది పదిహేనేళ్లలో మంచి విద్యావంతులు, ఆత్మవిశ్వాసం ఉన్న గ్రామీణ యువత సామాజిక–రాజకీయ వ్యవస్థలోకి వస్తారు. మానవ వనరుల అభివృద్ధికి అలవాటు పడిన ఆర్థిక వ్యవస్థను మార్చడానికి వారు అనుమతించరు. పైగా ఉద్యోగస్వామ్యంతో పనిలేని అవినీతి రహిత కార్యకలాపాల కోసం పని చేస్తారు.

వివిధ స్థాయుల పరిపాలనలో 'సివిల్, పోలీసు నియంతల' వలె పని చేయాలనుకునే అవినీతి ఉద్యోగులు, ఉన్నత స్థాయి బ్యూరోక్రాట్లు కూడా ఈ మానవ అభివృద్ధి నమూనాకు మద్దతు ఇవ్వడానికి ఇష్టపడరు. కానీ నగదు బదిలీ జీవితాన్ని రుచి చూసిన పేద గ్రామీణ, పట్టణ ప్రజలు కొత్త వ్యవస్థకు కచ్చితంగా మద్దతు ఇస్తారు.

ప్రతి సంక్షేమ పథకాన్నీ పర్యవేక్షించడానికీ వాలంటీర్లను నియమించడం ప్రజాస్వామ్య పరిపాలనలో పూర్తిగా కొత్త ఆలోచన. వృద్ధులకు, రోగులకు ప్రభుత్వం నుండి వృద్ధాప్య పింఛన్ అందేలా లేదా రేషన్ వంటి ప్రయోజనాలను ఇంటి వద్దే ఇచ్చేలా వీరు సాయపడుతున్నారు. మధ్య, ఉన్నత స్థాయి బ్యూరోక్రాట్లు గ్రామాల్లో ఉన్న స్వచ్ఛంద సేవకులపై అసంతృప్తిగా ఉన్నప్పటికీ, పెద్ద సంఖ్యలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఒక గ్రామంలోని వాలంటీర్ ప్రతి గ్రామస్థునికీ ఒక సహాయ హస్తం!

పాఠశాలలు, కళాశాలలపై దృష్టి సారించే మానవశక్తి అభివృద్ధి నమూనాను ఇంతవరకూ ఏ మూడవ ప్రపంచ దేశంలోనూ ప్రయత్నించలేదు. ఉదాహరణకు, చైనా... విద్య, ఆరోగ్య వ్యవస్థలలో ఒక రకమైన సారూప్య వ్యవస్థను ప్రయత్నించింది. వారు పెద్ద సంఖ్యలో కాలినడక వైద్యులను నియమించారు. మెరుగైన పర్యవేక్షణ వ్యవస్థలతో కూడిన అసమానమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను కూడా జగన్ కల్పించారు. కరోనా సంక్షోభాన్ని అధిగమించడంలో ఇది ఎంతో సహాయపడింది. ఆరోగ్య రంగంలో కూడా గ్రామ వాలంటీర్లు చక్కటి పని చేస్తున్నారు. ఈ కొత్త ప్రయోగాలన్నీ దేశంలోని కాంట్రాక్టర్ వర్గాన్ని ఆశ్చర్యపరిచాయి.

కాంట్రాక్టర్ వర్గం భౌతికాభివృద్ధిని కోరుకుంటుంది కానీ భారీ స్థాయి మానవ శక్తి అభివృద్ధిని కాదు. తెలంగాణలో నా చిన్నతనంలో స్థానిక భూస్వాములు ఊరి స్కూల్ టీచర్లను చదువు చెప్పవద్దనీ, జీతం తీసుకుని ఇంట్లో సంతోషంగా ఉండమనీ అనేవారు. పల్లెటూరి పిల్లలందరూ చదువుకుంటే తమ పశువుల చుట్టూ బాలకార్మికులుగా ఎవరు పని చేస్తారు, పెద్దయ్యాక జీతగాళ్లుగా ఎవరు పని చేస్తారన్నది వారి తర్కం. ఆ సమయంలో భూస్వాములు విద్య ద్వారా మానవ శక్తిని అభివృద్ధి చేయడాన్ని భూస్వామ్య వ్యతిరేకతగా చూశారు. ఇప్పుడు ఏపీలో ఇంగ్లీషు విద్యావంతులైన మానవశక్తిని అభివృద్ధి చేయడాన్ని కాంట్రాక్ట్ వ్యతిరేక పెట్టుబడిగా చూస్తున్నారు. కాంట్రాక్ట్ పెట్టుబడికీ, ప్రైవేట్ విద్యా రంగానికీ, చంద్రబాబుకూ చాలా దగ్గరి సంబంధం ఉంది.

2024 ఎన్నికలలో జగన్ గెలిస్తే ఈ మోడల్ దాని మూలాలను మరింత లోతుగా పాతుకుపోయేలా చేస్తుంది. పైగా దానిని ఎవరూ మార్చలేరు. ఇది జాతీయ విద్యావ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ఇదా గౌరవం?



అత్యంత ప్రాధాన్యం గల తమ ప్రకటనల్లోంచి డాక్టర్ వర్గీస్ కురియన్‌ను తొలగించింది 'అమూల్'. ఒక్కొక్క రాయి పేర్చి ఆయన ఆ సంస్థను నిర్మించారు. అంతటా మోదీ మోదీ మాత్రమే! అదేదో ఇండియా 2014 లోనే పుట్టినట్టూ, అంతకుముందేమీ లేనట్టూ!

– సందీప్ మనుధానే, విద్యావేత్త

భారతీయుడిని!



మా నాన్న తన జీవితాంతం జిన్నానూ, పాకిస్తాన్‌నూ వ్యతిరేకించాడు. దేశవిభజన తప్పదు అనుకున్నప్పుడు లాహోర్ నుంచి ఢిల్లీకి వలస వచ్చాడు. స్కూల్లోనూ, ఆఖరికి పార్లమెంటులోనూ నన్ను పాకిస్తానీ అన్నారు. జిన్నా ప్రతిపాదించిన రెండు దేశాల సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన లక్షలాది మంది ముస్లింలు ఎదుర్కొనే దారుణమైన దూషణ ఇది. ఇదే తరహా దూషణకు గురయ్యే సిక్కుల బాధను నేను అర్థం చేసుకోగలను.

– షాహిద్ సిద్దిఖీ, ఆర్‌ఎల్‌డీ నేత

అంతవరకే...



నిత్యం సందడిగా ఉండే భారత రాజకీయాలకు తాను సరిపోతానని రాహుల్ గాంధీ నటించడం మానుకుంటే మంచిదని నా అభిప్రాయం. ఆయనకు ఉన్న పేరు గుర్తింపునకు ఇన్‌స్టాగ్రామ్ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా బాగా పనికొస్తారు. నేషనల్ జియోగ్రాఫిక్ కూడా ఆయనకో షో ఇవ్వొచ్చు.

– సదానంద్ ధూమే, వాల్‌స్ట్రీట్ జర్నల్ కాలమిస్ట్

అదే సాక్ష్యం



ఒక పార్సీ కుటుంబం నడిపే టాటా గ్రూప్ మొత్తం పాకిస్తాన్ స్థూల జాతీయోత్పత్తి కంటే ఎక్కువగా పెరిగింది. ఇండియాలో మైనారిటీ వ్యతిరేక ఎజెండా ఉండివుంటే, మతపీడన వల్ల ఇండియాకు శరణార్థులుగా వచ్చిన ఈ చిన్న సమాజం ఇంత విజయవంతం కాకపోయేది.

– ఒమార్ ఘాజీ, రచయిత

లేని మమత



పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, రానున్న తరాల్లో తల్లిదండ్రులు తమ కూతుళ్లకు మమత అని పేరు పెట్టడం ఆపేస్తారు. చూస్తూ ఉండండి.

– శాశ్వతీ సర్కార్, వ్యాఖ్యాత

ఇన్ బాక్స్

సాహితీ చందురుడు

ప్రజల నాడి తెలుసుకుని సమాజంలోని రుగ్మతలకు కాయకల్ప చికిత్స చేసే రచయిత వైద్యుడు లాంటివాడు. నిజంగా అలాంటి వైద్యుడు రచయిత కూడా అయితే... ఆ చికిత్స మహాద్భుతం. విజయవాడకు చెందిన డాక్టర్ జి.వి. పూర్ణచందు ఆ కోవలోకే వస్తారు. తాత, తండ్రుల నుంచి సాహితీ సంపదను వారసత్వంగా పొందారు. అంతకుమించి చదువు నేర్పిన గురువులు, సాహితీ దిగ్గజాల అడుగుజాడల్లో నడుస్తూ స్వతహాగా ఎదిగారు. యాభై ఏళ్ల కిందట స్లేట్ చేతపట్టకముందే కలం పట్టిన ఆయన ప్రస్తుతం చెయ్యి తిరిగిన ప్రముఖ రచయితల్లో ఒకరు. డాక్టర్ జి.వి. పూర్ణచందు చారిత్రక, వైజ్ఞానిక, పాకశాస్త్ర, సైన్స్ విభాగాల్లో ఎన్నో రచనలు చేశారు. 143 పుస్తకాలను ప్రచురించారు. కొన్ని పత్రికలకు సంపాదకుడిగా, మరికొన్నింటిలో కాలమిస్టుగా సేవలందించారు. ఆయన రచనలు 'సప్తసింధు' (నవల), 'కాంతిస్వప్న' (దీర్ఘ కవిత), జీవిత చరిత్ర తదితర రచనలపై ఎంఫిల్, ఆయన సాహితీ జీవితంపై పరిశోధనలు గావించి పలువురు పీహెచ్‌డీలు పొందడం విశేషం.



డా॥ జి.వి. పూర్ణచందు

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్న పూర్ణచందు ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 'హంస' పురస్కారం, అధికార భాషా సంఘం నుంచి 'తెలుగు భాషా' పురస్కారం, వేటూరి ప్రభాకరశాస్త్రి పీఠం, తిరుమల తిరుపతి దేవస్థానం, జానమద్ది వారి పురస్కారాలూ, 'అజోవిభో' సత్కారం... ఇలా లెక్కకు మించిన అవార్డులూ, రివార్డులూ అందుకున్నారు.

– చెన్నాప్రగడ వీఎన్నెస్ శర్మ । సీనియర్ జర్నలిస్ట్

(ఫిబ్రవరి 25న విజయవాడలో డా॥ జి.వి. పూర్ణచందు సాహితీ స్వర్ణోత్సవం)

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

సంక్షేమం పేదల హక్కు

అభిప్రాయం



డా॥ జి. నవీన్

ఇటీవలి కాలంలో బాగా చర్చ లోకి వస్తున్న రెండు అంశాలు: సంక్షేమం, అభివృద్ధి. సమాజంలో ఉన్న పరిస్థితుల వల్ల లాభపడిన వర్గాలు సంక్షేమం అంటే గవర్నమెంట్ పేద వాళ్లకు దోచి పెట్టడం అనే అపోహను సృష్టించారు. నిజానికి సంక్షేమం అంటే గవర్నమెంట్ పేద వాళ్ళ పట్ల తనకు ఉన్న బాధ్యతను నెరవేర్చడమే. ఒక రకంగా చెప్పాలి అంటే సంక్షేమం పేద వాళ్ళ హక్కు. ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం తన ప్రజల బాగోగులు అయినప్పుడు సంక్షేమం అందులో ముఖ్య భూమిక పోషించక తప్పదు. చరిత్రలో వేల సంవత్సరాల క్రితమే సమ్రాట్ అశోకుడు తన ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టారు. తమిళనాడు లాంటి రాష్ట్రాలలో ద్రావిడ రాజకీయాల వల్ల ఇప్పటికీ వందేళ్లుగా సంక్షేమానికి పెద్ద పీట వేయడం కొనసాగుతోంది. తమిళనాడు ఈ రోజున చాలా ప్రమాణాల్లో దేశంలోనే ముందంజలో ఉండడానికి కారణం అక్కడ అమలు కాబడుతున్న సంక్షేమ పథకాలే.

గడచిన ఐదేళ్లలో జగన్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంక్షేమం కూడా నిరవధికంగా ఇక ముందు కూడా కొనసాగితే అభివృద్ధి ఉరకలు వేస్తుంది. ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ విద్య వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. చిన్న వయసు లోనే పేద కుటుంబాల నుంచి వస్తున్న పిల్లలకు గ్లోబల్ లింక్ లాంగ్వేజ్ అయిన ఇంగ్లీ ష్‌పై పట్టు కల్పిస్తే వాళ్లలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. తద్వారా రాష్ట్రానికీ కొత్త అభివృద్ధి ద్వారాలూ తెరుచుకుంటాయి. ఇంగ్లీష్ నేర్చుకున్న ప్రతి విద్యార్థి విజయం సాధిస్తారు అని కాదు కానీ, తప్పనిసరిగా విజయం సాధించ గలిగే వారి నిష్పత్తి పెరగబోతోంది. తద్వారా ఒక మెట్టు పైన నిలబడగలిగే సామర్థ్యం గల యువశక్తి తయారవుతుంది. ఇవన్నీ కూడా రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే అంశాలే.

వృద్ధాప్య పెన్షన్ స్కీముల వల్ల కూడా తిరిగి సమాజానికీ, రాష్ట్రానికే ప్రయోజనం. వాళ్ళు ఇంకొకరిపై ఆధార పడే అవసరాన్ని తగ్గించడం వల్ల వారు కానీ, వారి కుటుంబీకులు కానీ పలు ఉత్పాదక పనుల్లో వారి శ్రమను వెచ్చించే అవకాశం కలుగుతుంది. ఇతర సంక్షేమ పథకాలూ ఇవే ఫలితాలనిస్తాయి. అయితే ప్రజలు వీటి వల్ల సోమరులవుతున్నారని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అటువంటి కువిమర్శలు ప్రజలను



తక్కువగా చూడడం కంటే మరొకటి కాదు. ఇలాంటి విమర్శకులు ఎప్పుడూ కూడా ఉచిత భూమి, నిధులు పొందుతున్న బడా పారిశ్రా మికవేత్తలను నామమాత్రంగానైనా ప్రశ్నించరు.

గతంలో తమిళనాడులో కరుణానిధి గవర్నమెంట్ హయాంలో ఉచిత కలర్ టీవీ పథకాన్ని అమలు చేశారు. దీన్ని కొందరు హేళన చేశారు. అయితే, కరుణానిధి ఆ పథకం ప్రవేశపెట్టడానికి ఒక బలమైన కారణం చెప్పారు. గ్రామాలలో పేద, ముఖ్యంగా దళిత బహుజన వర్గాలకు చెందిన జనాలు గొప్పింటి వారి ఇంటి బయట నుంచుని టీవీలు చూసేవారు. ఈ కలర్ టీవీ పథకం ద్వారా ఎవరింటిలో వారు కూర్చునే టీవీని చూడగల ఆత్మ గౌరవం సాధించగలిగారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ జరిపిన ఒక పరిశోధన కలర్ టీవీల వల్ల మహిళా సాధికారత బలపడినట్టు తేల్చడం గమనార్హం.

మిరిమిట్లు కొలిపే రహదారులూ, ఆకాశ హర్మ్యాలూ, పేరుకే తప్ప ఆచరణలో నిలబడలేని 'స్మార్ట్ సిటీ'లు అభివృద్ధికి సూచీలుగా చంద్రబాబు లాంటివారు పేర్కొంటారు. కింది వర్గాల ప్రజల స్థితిగతుల్ని మార్చే ప్రయత్నం చేయకుండా కేవలం వీటి మీదే దృష్టి కేంద్రీకరిస్తే వచ్చే అభివృద్ధి మాయాజాలమే అవుతుందని ఇప్పటికే పలుమార్లు రుజువయ్యింది. తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం కావించానని ఇప్పటికీ గొప్పలు చెప్పుకుంటారు చంద్రబాబు నాయుడు. కానీ హైదరాబాద్‌లో టీడీపీ దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. దాని అర్థం ఏమంటే ఎక్కడైతే అభివృద్ధి జరిగింది అని చెప్పారో అక్కడి ప్రజలే దానికి బలి అయ్యి తమ బ్రతుకులను ఛిద్రం చేసిన బాబును తిరస్కరించారు.

మళ్ళీ 2019లో అమరావతి పేరు మీద చేసిన రియల్ ఎస్టేట్ 'అభివృద్ధి' దందాను కూడా రాష్ట్రం మొత్తం తిరస్కరించడమే కాకుండా అక్కడి ప్రజలు కూడా ఛీత్కరించారు. వారు చెప్పే 'ట్రికిల్ డౌన్ ఎకనామిక్స్' ఆర్థిక పరిపుష్టి గలిగిన అమెరికా లాంటి దేశాల్లోనే విఫలమై నేడు అక్కడ కూడా సంక్షేమ అవసరాన్ని గుర్తిస్తున్నారన్న విషయాన్ని గమనించాలి. ప్రజలందరికీ గవర్నమెంటే ఆరోగ్య బీమా కల్పించాలి (మెడికేర్ ఫర్ ఆల్), సార్వత్రిక ప్రాథమిక ఆదాయం (యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్) గవర్నమెంటే కల్పించాలి అనే నినాదాలు మొదలయ్యాయి అక్కడ.

కొన్ని వేల ఏళ్లుగా వేళ్ళూనుకుపోయిన కుల, వర్గ వైషమ్యాలతో నిండిన సమాజంలో వంచిత ప్రజల సంక్షేమంతో కూడిన అభివృద్ధి మాత్రమే ముందుకు తీసుకువెళ్లే మార్గం.

వ్యాసకర్త సామాజిక, రాజకీయ అంశాల విశ్లేషకులు

ఇదే నేటి మహాయోగం!

మనిషి ఆనందంగా జీవితాన్ని కొనసాగించటానికీ, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికీ కృషిచేసిన మహనీయురాలు పరమ పూజ్యశ్రీ మాతాజీ శ్రీ నిర్మలాదేవి. మనుషులు తమలో ఉన్న దైవిక శక్తిని గుర్తించి, కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారాన్ని పొందే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు మాతాజీ. ఆమె అందించిన యోగమే సహజయోగం. అదే నేటి మహాయోగం. ఆమె ప్రసాదించిన సహజయోగ ప్రక్రియ నేడు ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో కొనసాగుతోంది. స్వతహాగా డాక్టర్ అయిన మాతాజీ నిర్మలాదేవి, మానవులు ఆధ్యాత్మిక ఉన్నతి పొందేందుకుగాను సహజ యోగాన్ని స్థాపించారు. మాతాజీ నిర్మాలాదేవి 1923లో రాత్రీ, పగలు సమానంగా ఉండే రోజైన ఫిబ్రవరి 21న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని చింద్వారాలో జన్మించారు.



మాతాజీ శ్రీ నిర్మలాదేవి

మనకు భగవంతుడు ప్రసాదించిన శక్తిని మళ్లీ భగవంతునితో కలుపుకోవడమే సహజ యోగం. ఈ ధ్యానంలో మనిషి మొదటగా తనలోని అంతర్గత శక్తియైన కుండలినీ శక్తి గురించి తెలుసుకుంటాడు. నిద్రాణ స్థితిలో ఉన్న కుండలినీ శక్తిని మాతాజీ చిత్రపటం సహాయంతో, సహజ సాధకుల సహకారంతో ఆత్మ సాక్షాత్కారం పొందొచ్చు. కుండలినీ జాగృతి ద్వారా ఆత్మసాక్షాత్కారం పొందిన సాధకుడు తనలోని భూత, భవిష్యత్, వర్తమాన ఆలోచనలను తగ్గించుకుని మధ్యే మార్గంలోకి వస్తాడు. ప్రస్తుత క్షణాన్ని ఆనందించే స్థితికి వస్తాడు. ఈ ఆనందకరస్థితి ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుంది. మనిషి ఒత్తిడికి దూరంగా ఉంటాడు. ఆలోచనా విధానం మారుతుంది. సత్యం వైపు అడుగులు వేస్తాడు. ఈ క్రమంలో తమో, రజో గుణాలను వదిలి సత్వ గుణాన్ని అలవర్చుకుంటాడు. మనిషి ఆత్మ ప్రకాశాన్ని పొంది భగవంతుని ప్రతి రూపమైన ఆత్మ తనలో కొలువై ఉందనే సత్యాన్ని గ్రహిస్తాడు. ఆత్మ– పరమాత్మ వేరు కాదనీ, రెండూ ఒక్కటేననీ గుర్తిస్తాడు. కానీ మనిషి సహజంగా మాయకు గురౌతాడు. అంతా భగవంతుడే చేస్తున్నాడనే విషయాన్ని ఆత్మసాక్షాత్కారంద్వారా తెలుసుకున్నప్ప టికీ మళ్లీ మాయలో పడి తానే అన్నీ చేస్తున్నానని అనుకుంటాడు.

ఆధ్యాత్మిక సాధన చేసే వ్యక్తి ప్రతిరోజూ ధ్యానం ద్వారా భూత, భవిష్యత్ ఆలోచనలను వదిలిపెట్టి వర్తమానంలోకి రావటం కోసం సాధన చేయాలి. ఈ సాధన ద్వారా మనిషి వివేకాన్నీ, శుద్ధ విద్యనూ, సంతృప్తినీ, ధైర్యాన్నీ, క్షమాగుణాన్నీ పొంది సత్వ గుణంలో స్థిరపడతాడు. ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తిని 'యోగి' అని అంటారు. మనిషిలోని కుండలినీ శక్తిని జాగృతం చేసి మూడు నాడులు (ఇడా, పింగళ, సుషమ్నా), ఏడు చక్రాల (మూలాధార, స్వాధిష్ఠాన, నాభి, అనాహత, విశుద్ధి, ఆజ్ఞా, సహస్రార)ను శక్తివంతం చేసుకునే విధానాన్ని మానవాళికి అందించిన మాతాజీ నిర్మలాదేవి వర్ధంతి (ఫిబ్రవరి 23 – పరమ చైతన్య దివస్) సందర్భంగా అక్షర నీరాజనం.

– సగ్గుర్తి నాగశిరోమణి, సహజయోగ సాధకురాలు

(నేడు మాతాజీ నిర్మలా దేవి వర్ధంతి)

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** శు.చతుర్దశి ప.3.17 వరకు, తదుపరి పౌర్ణమి, **నక్షత్రం:** ఆశ్లేష రా.7.18 వరకు, తదుపరి మఖ, **వర్జ్యం:** ఉ.7.10 నుండి 8.54 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.43 నుండి 9.31 వరకు, తదుపరి ప.12.37 నుండి 1.25 వరకు, **అమృతఘడియలు:** సా.5.34 నుండి 7.22 వరకు; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 6.27, **సూర్యాస్తమయం:** 6.00.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

రబీ ఉత్పత్తుల కొనుగోళ్లకు శ్రీకారం

- 1.14 లక్షల టన్నుల శనగల సేకరణకు ప్రభుత్వం అనుమతి
- ఆర్బీకేల ద్వారా రిజిస్ట్రేషన్లు ... 26 నుంచి కొనుగోళ్లకు ఏర్పాట్లు
- మినుములు, పెసలు, వేరుశనగ కొనుగోలుకు సన్నాహాలు



సాక్షి, అమరావతి: మార్కెట్‌లో కనీస మద్దతు ధర దక్కని రబీ ఉత్పత్తుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. శనగల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఆర్బీకేల ద్వారా రైతుల రిజిస్ట్రేషన్‌కు శ్రీకారం చుట్టారు. త్వరలో పెసలు, మినుముల కొనుగోలుకు సన్నాహాలు చేస్తున్నారు.

మద్దతు ధరకు సేకరణ...

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటాల్‌కు శనగలకు రూ.5440, పెసలకు రూ.8558, మినుముకు రూ.6950, వేరుశనగకు రూ.5850 చొప్పున కనీస మద్దతు ధరలను నిర్ణయించింది. రబీ–2023 –24 సీజన్‌లో 7 లక్షల ఎకరాల్లో శనగ, 7.50 లక్షల ఎకరాల్లో మినుము, 1.92 లక్షల ఎకరాల్లో పెసలు, 1.61 లక్షల ఎకరాల్లో వేరుశనగ పంటలు సాగయ్యాయి. శనగ 4.50 లక్షల టన్నులు, మినుము 3.89 లక్షల టన్నులు, వేరుశనగ 1.86 లక్షల టన్నులు, పెసలు 84 వేలటన్నుల దిగుబడులొస్తాయని అంచనా. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్‌కు పెసలకు రూ.9 వేల నుంచి 9300, మినుముకు రూ.9 వేల నుంచి 9500 ఉండగా, శనగలు మాత్రం రూ.5300 నుంచి రూ.5600 మధ్య ఉంది. కనీస మద్దతు ధరకు 1.14,163 టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు ఆర్బీకేల ద్వారా శనగలు కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ఏర్పాట్లు చేసింది. గురువారం నుంచి రైతుల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుడుతున్నారు. 26వతేదీ నుంచి కొనుగోలు చేపట్టనున్నారు. అదే రీతిలో మిగిలిన పంట ఉత్పత్తుల కొనుగోలుకు కూడా అనుమతి కోరుతూ మార్క్‌ఫెడ్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కేంద్రం నుంచి అనుమతి రాగానే మినుము, పెసలు, వేరుశనగ కొనుగోళ్లకు శ్రీకారం చుట్టనున్నారు.

సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం

పంట నమోదు (ఈ–క్రాప్) ఆధారంగానే ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. ప్రతి రైతు రబీలో సాగుచేసిన పంట వివరాలను సమీప ఆర్బీకేలో నమోదు చేసుకోవాలి. కొనుగోలు సందర్భంగా సన్న, చిన్నకారు రైతులకే తొలుత ప్రాధాన్యతనిస్తారు. పంట కోతల తేదీ ఆధారంగా కొనుగోలు తేదీని నిర్ధారిస్తారు. పంట సేకరణ తేదీ, కొనుగోలు కేంద్రం సమాచారాన్ని ఎస్‌ఎంఎస్ ద్వారా పంపిస్తారు దళారుల బెడద లేకుండా బయోమెట్రిక్ తప్పనిసరి చేశారు. కొనుగోలు వేళ రైతులకు ఈ–రసీదు ఇస్తారు. సేకరించిన ఉత్పత్తులను సులభంగా ట్రాక్ చేయడానికి వీలుగా సంచులకు క్యూఆర్ కోడ్/ఆర్‌ఎఫ్ ఐడీట్యాగ్ వేస్తున్నారు. చెల్లింపుల కోసం ప్రత్యేకంగా ఈ–సైన్ అమలు చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా కొనుగోళ్లు జరిగేలా థర్డ్ పార్టీ ఆడిట్ చేస్తున్నారు.

పారదర్శకంగా కొనుగోళ్లు...



కనీస మద్దతు ధరకు రైతుల నుంచి శనగల సేకరణకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. చిన్న, సన్న కారు రైతులకు తొలుత ప్రాధాన్యతనిస్తాం. ప్రభుత్వం అనుమతి రాగానే మినుము, పెసలు, వేరుశనగ కూడా మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం.

– డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు, ఎండీ, ఏపీ మార్క్‌ఫెడ్

'ఆప్టా' 2024 డైరీ ఆవిష్కరణ



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2024 డైరీని గురువారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆవిష్కరించారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్టా నాయకులు 98 ఎంటీఎస్ టీచర్స్ వేతన సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు గణపతిరావు, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్
చీఫ్ ఇంజినీర్-II కార్యాలయం, APIIC లిమిటెడ్, 9వ అంతస్తు, APIIC టవర్-I, IT పార్క్, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522503.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
Notice Nos. 07 & 08/CE-II/APIIC/2023-24, తేది: 22.02.2024
T.N. No. 07: MSE-CDP ప్రోగ్రామ్ క్రింద ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వద్ద ఇండస్ట్రియల్ పార్క్ (జ్యూయలరీ పార్క్) వద్ద ప్రస్తుతం గల CETP, 70KLD యొక్క స్థాయి పెంపుదల (2వ పిలుపు) ECV విలువ: రూ.96,41,537/- (తొంభై ఆరులక్షల నలభై ఒక్కవేల ఐదువందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)
T.N. No. 08: ఒక సంవత్సర కాలానికి (2023-24) గుంటూరు జిల్లా, మంగళగిరి వద్ద APIIC హెడ్ ఆఫీస్ బిల్డింగ్ 9వ, 10వ, 11వ, 12వ అంతస్తుల వార్షిక నిర్వహణ మరియు విద్యుత్ పనులు (3వ పిలుపు) ECV: రూ.46,78,011/- (నలభై ఆరులక్షల డెబ్బై ఎనిమిది వేల పదకొండు రూపాయలు మాత్రమే)
ప్రచురణ తేది: 21.02.2024, రా.8.00 గం. బిడ్ల దాఖలుకు ఆఖరి తేది: 07.03.2024న మ.3.00 గం.లు. టెండరు ప్రకటన వివరాలను మరియు బిడ్ డాక్యుమెంట్లను వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సం/- చీఫ్ ఇంజినీర్-II
DIPR RO No.2728PP/CL/Advt/1/1/2021-22, Dt. 22.02.2024

అక్రమ మద్యం కేసులో టీడీపీ కార్యకర్త అరెస్ట్

రౌతులపూడి: కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తూ మద్యం బాటిళ్లు విక్రయిస్తోన్న టీడీపీ కార్యకర్త గండేపల్లి శివను తుని ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతడి నుంచి 13 బీరు బాటిళ్లు, 7 బ్రాందీ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, తుని కోర్టుకు తరలించినట్లు తుని ఎక్సైజ్ ఎస్‌ఐ చిట్టిబాబు తెలిపారు. శివపై గతంలో అనేక అక్రమ మద్యం, క్రిమినల్ కేసులు ఉన్నట్లు సమాచారం.

వృద్ధాప్య సమస్యలపై జాతీయ సదస్సు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): శేషజీవితంలో హాయిగా గడపాల్సిన వృద్ధులు.. వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలపై విశాఖలో జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కేంద్ర న్యాయ సాధికార మంత్రిత్వ శాఖ (ఎన్‌ఐఎస్‌డీ), హెరిటేజ్ ఫౌండేషన్ రీజనల్ రీసోర్స్ ట్రెనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రేమసమాజం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ సదస్సును హెరిటేజ్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఆర్ గంగాధరన్ ప్రారంభించారు.

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF SPACE
CMG, SDSC - SHAR SRIHARIKOTA - 524124
Brief E-TENDER NOTICE : CORRIGENDUM-B
No:SHAR:CMG:CIVIL:MAINT:E-PT-20(B)/23-24 Dt:21.02.2024
Kindly refer to E-PublicTender - 20/23-24 dt 17.01.24 **"Repairs of 100 Qtrs. @ PHC-I & II"** (T/C-23-080, Est. cost ₹ 61.90 Lakhs); **"Structural repairs @ SLP"** (T/C-23-084, Est. cost ₹ 18.44 Lakhs). **Sale period extended up to 06.03.2024.** Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.
Sd/- GROUP HEAD, CMG/SDSC SHAR

ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
(A Statutory Body of the Government of A.P)
III, IV & V Floors, Neeladri Towers, Sri Ram Nagar, Atmakur (V), Mangalagiri (M) -522 503, Andhra Pradesh, www.apsche.org.
Notification No: APSCHE/NDC/2024-25
NOTIFICTION FOR ESTABLISHMENT OF PRIVATE UNAIDED DEGREE COLLEGES IN SPECIFIED LOCATIONS
Online Applications are invited from registered educational societies desirous of starting private unaided degree colleges in specified locations. Applications are to be submitted online by logging into www.apsche.org. For detailed guidelines and schedule visit www.apsche.org
Dt : 23-02-2024 SECRETARY

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య పన్నుల శాఖ
బహిరంగ వేలము ప్రకటన
రాజపత్రం-22, తేది: 06.02.2024
రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ వారికి M/s. REDDY ENTERPRISES, విజయవాడ వారు చెల్లించాల్సిన బకాయి రూ.56,95,19,461/- వసూలు చేయు నిమిత్తం సదరు యజమానికి చెందిన Park Villa, The grandeur edified, సుందరయ్య నగర్-1, C.M. Camp Office రోడ్డులోని 4 కోట్ల విలువ గల విల్లాను తాడేపల్లి, గుంటూరు జిల్లాలో 29-02-2024 నాడు పై ఆవరణలో బహిరంగంగా వేలం నిర్వహించబడును అని ప్రజలకు తెలియజేయటమైనది. ఫోన్: 9505686764..
సం/- డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్-1, వాణిజ్య పన్నుల శాఖ, మంగళగిరి సర్కిల్
DIPR RO No.13152/CL/Advt/1/1/2021-22, Dt: 22.02.2024

Andhra Pradesh State Co-operative Marketing Federation Limited
#56-2-11, Phase 3rd, Markfed Lay at no. 49/84, APIIC Colony Road, Jawahar Auto Nagar, Vijayawada, Vijayawada (Urban), NTR (Andhra Pradesh)-520007
e-TENDER for Agricultural Produce
e-Tender's notice is invited for reputed organizations for supply of once used sound gunnies of 50 Kg (B-Twill) and Transportation for MSP Operations. e-Tenders are followed by reverse auction. The RFP with all details can be downloaded from **tender.apeprocurement.gov.in from 23-02-2024 at 11:00 AM onwards.**
Sd/- MANAGING DIRECTOR

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VISAKHAPATNAM
GeM Tender Notice
Tenders are invited from APEPDCL for supply of 33KV & 11KV RMU's through GeM Portal. For further details please visit **www.gem.gov.in**
Phone No : **0891-2582302,303**, Email: **cgm_pmm@apeasternpower.com**
Advt-96 **Chief General Manager (P&MM)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
సవరణ నెంబర్ : 01, తేది : 21.02.2023
నోటిఫికేషన్ నెంబర్ 01/అవుట్ సోర్సింగ్/ప.వే/2024, తేది : 18.02.2024లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచూ పేపర్ ప్రకటన 21.02.2024 ద్వారా తెలియజేయున్నాము. మిగిలిన వివరములు https://ntr.ap.gov.in వెబ్‌సైట్ నందు అందుబాటులో కలవు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్, (ర.భ), విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లా
DIPR RO No.13165/CL/Advt/1/1/2021-22, Dt: 22.02.2024

SPORTS AUTHORITY OF ANDHRA PRADESH
IGMC STADIUM, LABBIPET, BANDAR ROAD, VIJAYAWADA
Tenders are hereby invited from reputed and experienced companies for the following tenders.
Tender ID: 725001. Name of the Work: Engagement of agency for the scope of work for design and development, testing, deployment maintenance of sports Data management system. Bid Starting date : 23.02.2024. Bid end date : 27.02.2024. Tender documents are available on e-procurement platform tender. **apeprocurement.gov.in.** Tenders will be opened in the presence of company representatives who attend the evaluation.
For further details contact : 0866-2499699.
Sd/- Vice Chairman & Managing Director
DIPR RO No.2726PP/CL/Advt/1/1/2021-22, Dt. 22.02.2024

ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్
5వ అంతస్తు, సెక్రటేరియట్, వెలగపూడి
లోక్‌సభ మరియు ఆం.ప్ర. రాష్ట్ర శాసన సభకు ఒకేసారి ఎన్నికలు -2024 కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (జోన్ వారీగా) వివిధ ప్రదేశాల వద్ద (పోలింగ్‌స్టేషన్లు) సర్వైలెన్స్ సిస్టమ్ (లైవ్ వెబ్ కాస్టింగ్, స్ట్రీమింగ్ (ఆడియో, వీడియో, రికార్డ్, వ్యూయింగ్, CCTV & ఇతర సర్వీసులు) ఏర్పాటు కొరకు ఏజెన్సీ ఎంపిక.
టెండరు సంబంధిత ఈవెంట్లు టైమ్‌షెడ్యూల్:
బిడ్ కోరు తేది: 22-02-2024, బిడ్ ముగింపు తేది/ సమయం: 01-03-2024, మ.12.00 గం.కు. సంప్రదించు వ్యక్తి: పేరు: G.చిన్నకొండారెడ్డి, హోదా: సెక్షన్ ఆఫీసర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎలక్షన్స్) డిపార్ట్‌మెంట్, ఎ.పి. సెక్రటేరియట్, వెలగపూడి. సంప్రదించుటకు నెంబరు మరియు మెయిల్: మొబైల్ +91 9705347616 ఇ మెయిల్: patakota.e1991@gmail.com. సవివరమైన టెండరు ప్రకటన, స్పెసిఫికేషన్లు మరియు డిజిటల్ సర్టిఫికెట్‌కు సంబంధించి తదుపరి వివరాల కొరకు https://www.ceoandhra.nic.in మరియు www.apeprocurement.gov.in దర్శించండి.
సం/-ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ & E.O. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
DIPR RO No.13163/CL/Advt/1/1/2021-22, Dt: 22.02.2024

The Andhra Pradesh Mineral Development Corporation Limited
Door No. 294/1D, 100 Feet Road, (Tadigadapa to Enikepadu Road), Kanuru, Vijayawada - 521137, Andhra Pradesh, India
Tel: +91-866-2429999, Fax: +91-866-2429977, Email: apmdchrdvjd@gmail.com
Employment Notification for Management Trainee (Survey) on Regular Basis
The APMDC has cancelled the earlier notification for only Assistant Manager (Survey) dated 16.12.2023 and inviting fresh applications for Management Trainee (survey) posts on regular basis. The detailed description of each post can be availed at our website www.apmdc.ap.gov.in/tender and eligible candidates can apply through website https://apmdc-recruitment.aptonline.in/.
Place: Vijayawada Sd/- V.G.Venkata Reddy
Date: 23.02.2024 Vice Chairman and Managing Director (FAC)

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED PROs
We're hiring result oriented admission Counsellors (PRO'S) to assist with admissions for
1) INTER+CLAT/IPM/CUET.
2) DEGREE + IAS.
Salary+ Incentives : 80,000/- PM
PRATHIBHA GROUP OF COLLEGES
KUKATPALLY, HYDERABAD
Ph. : 9121217743 / 8309894678

Yug Shakti — JOB OPPORTUNITY
Applications are invited for eligible candidates for the deployment of Vocational Trainers in the schools of Andhra Pradesh under NSQFProject.
Beauty and Wellness: Positions- 2. Qualification- Degree with Diploma in Cosmetology/ Beauty Therapy/ Beauty culture from recognized institute with Minimum 1 year Teaching/work experience in relevant field. Locations: Asr-1,Srikakulam-1.
Automotive: Positions- 37. Qualifications- Degree in Automobile Engineering/ Mechanical Engineering from a recognized Institute/ University with at least 1 year Teaching/work experience Or Diploma in Automobile Engineering/ Mechanical Engineering from a recognized Institute/ University with at least 3 years Teaching/work experience Or B. Voc (Bachelor in Vocational) in Automobile with at least 2-year Teaching/work experience in recognized institutes/organization. Locations: Asr-4, Srikakulam-2, Bapatla-7, Konaseema-5,Manyam-4, Palnadu-3, Visakhapatnam-1, Vizianagaram-4, West Godavari- 7.
Health care: Positions- 11. Qualifications- B.Sc. Nursing and Midwifery (4 years) or 3½ years Diploma in GNM with one year experience. Locations: Asr-1, Bapatla-1, Kurnool-2, Nandyal-1, Vizianagaram-6. Minimum Competency: Domain Knowledge, Effective Communication Skills, Soft skills. Age Limit-18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules. Only shortlisted candidates will be called for written test.
Gross Honorarium – RS. 20,000/- Per Month Fixed For all the post's
How to apply –Apply and upload documents at https://forms.gle/frQFJoiXovDrLPy5A link or Scan the QR code by 24/02/2024 till 5 PM. For any query, please mail on vcap@yugshakti.in
All positions are purely on contractual basis and selection process is strictly based on Written test, interview and Merit. Do not use any unfair means.

ICA — JOB OPPORTUNITIES (IT/Ites/Retail/Electronics and Automotive)
Recruitment of Vocational Trainer (Contractual Basic)
ICA EDU SKILLS PVT. LTD., Hyderabad
Applications are invited from eligible candidates for the deployment as Vocational Trainers in various Govt. schools of Andhra Pradesh, for the implementation of CSS-VSE in Alignment with NSQF.
No.of Vacancies-157 , Salary 20000/- ,Age-18-37 years as on 1st-Jan-2024.
IT/ITeS (45) : B Tech in CSE/IT or MCA or MSc Computers / IT or NIELIT "B" Level Certificate. Anakapalli – 5, Anantapur – 8, Chitoor – 4, Guntur – 4, Kakinada – 3, Kurnool – 3, Nandyal – 1, Palnadu – 4, Prakasham – 5,Satya Sai – 3, Vishakhapatnam – 1 , Vizianagaram – 4
Automotive (39) : Degree in Automobile /BTech in M.E. OR Diploma in Automobile/M.E from a recognized Institute /University, with at least 1-year work / teaching experience OR B.Voc (bachelor in vocational) in Automobile with at least 2 year work /teaching experience) Kurnool – 4, Nandyal – 4, Satya Sai – 3, Anantapur – 7, Annamaya – 5, East Godavari -5,Guntur – 3, Kakinada – 1, Krishna - 7
Electronics (41) : B Tech in ECE,EEE OR Graduate with Diploma in Electronics or SSC Certified on the said job role.Kakinada -7, Konaseema – 5, Krishna – 6, Kurnool – 4, Nandyal – 5, Nellore – 4, NTR – 3, Palnadu – 1, Prakasham – 4,Srikakulam – 2.
Retail (32) : Graduate in Retail Management or P.G. Diploma in Marketing with at least 50% marks and 1 year teaching / work experience. Preference given to higher education with MBA (Retail Marketing& Finance) and/ or PG Diploma in Retail Management.Chitoor – 12, Kadapa – 6, Prakasham – 9, Tirupathi – 5.
Last date for receipt of application is 24thFeb 2024. Only shortlisted candidates will be called for written test / personal interview.

ట్రిమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్‌లో ఉద్యోగ అవకాశాలు
ఆంధ్రప్రదేశ్‌లోని సెకండరీ, హయ్యర్ సెకండరీ, కె.జి.బి.వి. మరియు మోడల్ స్కూల్‌లో ఒకేషనల్ ట్రైనర్స్‌గా నియమించబడేందుకు నిర్దిష్టపరచిన అర్హత మరియు అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి ట్రిమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ వారు దరఖాస్తులు కోరుచున్నారు.
ఉద్యోగ దరఖాస్తుల కోసం అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు మెయిల్స్ ద్వారా చేయబడును. అన్ని ఉద్యోగాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన ఉండును. ఇది ప్రభుత్వ ఉద్యోగం కాదు మరియు ఎంపిక ప్రక్రియ ఖచ్చితంగా మెరిట్ ఆధారంగా ఉంటుంది. సి.వి. స్వీకరణ కోసం ఆఖరి తేది : 25 ఫిబ్రవరి 2024. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు మాత్రమే వ్రాతపరీక్ష కోసం పిలువబడతారు.
ఇ-మెయిల్ : tcllrecruitment@gmail.com

AISECT — Recruitment of Vocational Trainers For Implementing Vocational Education across Govt. schools in Andhra Pradesh
Contractual Institutional Positions for following sectors/traders: "Electronics and Hardware, Apparel & Made-Ups and Home Furnishing, Retail, Banking, Financial Services & Insurance (BFSI)
Applications are invited from eligible candidates for Vocational Trainers for above mentioned Sectors/Traders in various Govt. schools of Andhra Pradesh for Implementation of Centrally sponsored Scheme for Vocationalization of Schools in alignment with NSQF.
Age Limit-18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules

Sr.No.	Sector	Eligibility
1.	Apparel	Graduation in Textiles and Clothing or relevant area from a recognized Institute / University, with at least 01 year work/teaching experience in the relevant area Or Diploma in Textiles and Clothing or relevant area from a recognized Institute /University, with at least 01-year work/teaching experience in the relevant area.
2.	Electronics	Bachelor Degree in Computer Science / Engineering OR Electronics OR Graduate with Diploma in Electronics / Computer OR SSC Certified on the said job role.
3.	Retail	Graduate in Retail Management or P.G. Diploma in Marketing with at least 50% marks and 1-year teaching / work experience. Preference given to higher education with MBA(Retail Marketing & Finance) and / or PG Diploma in Retail Management.
4.	Banking, Financial Services & Insurance (BFSI)	Graduate in Commerce / management / Finance from a recognized institute / university and 1-year teaching / work experience. Preference given to higher education with MBA (Finance)

How to Apply: Eligible candidates can send Cvs and other related documents to aisectnsqfap@gmail.com
Last date for application submission: 24th February 2024 by 04.00 PM
Only Shortlisted candidates will be called for the Written Examination & Personal Interview
The selection will be done on the basis of written examination.
In case of any queries kindly reach out at aisectnsqfap@gmail.com
Note: All Communication for Job application to be done through e-mails. All positions are purely on Contractual basis. This is not a Government job and the selection process is strictly based on Merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reasons whatsoever.

LEARNET SKILLS FOR LIFE — VIJAYAWADA
Recruitment of Vocational Trainers (Contractual Basis)
Learnet Skills Ltd, a NSDC empanelled vocational training partner invites the applications for the position of Vocational Trainers for Sector to be engaged in the Secondary and Higher Secondary Government Schools of Andhra Pradesh
Eligibility Criteria:
- Applicant should be in the age group of 18 – 37 years as on 16-02-2024
- Electronics: Bachelor Degree in Computer Science/ Engineering OR Electronics OR Graduate with Diploma in Electronics/ Computer OR SSC Certified on the said job role.
- Apparel: Graduation in Textiles and Clothing or relevant area from a recognized Institute/University, with at least 01 year work/teaching experience in the relevant area Or Diploma in Textiles and Clothing or relevant area from a recognized Institute/University, with at least 01 year work/teaching experience in the relevant area.
- Automotive: Diploma/Degree in Automobile Engineering/Mechanical Engineering from a recognized University, with at least 1-year work/teaching experience.
- Healthcare: B.Sc. Nursing and Midwifery (4 years) or 3½ years Diploma in GNM with one year experience.
- Effective oral and written communication skills and basic computing skills
- Application to be sent to: learnetskillsap.nsqf@gmail.com
- Monthly remuneration of inclusive of all statutory deductions
- Last date of receiving duly filled application is up to 5.30 PM. Application received post the deadline will not be considered
- Only short-listed applicants will be called for the written examination.

How to Apply: Eligible candidates can send their updated CV's and other related documents in the Google form give below: https://forms.gle/5xZyXQudQW9Encns8
Email: learnetskillsap.nsqf@gmail.com
For more information log on to: www.learnetskills.com

APPOINTMENTS
ప్రతి మంగళ, శుక్రవారాలలో ప్రత్యేక ఫలకం సాక్షిలో ఉద్యోగ ప్రకటనలు
SAKSHI

FUNFIRST — JOB OPPORTUNITY VIJAYAWADA
Recruitment of Vocational Trainers (Contractual Basis)
Funfirst Global Skillers Pvt. Ltd. an NSDC empanelled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Electronics and Hardware Trade in 56 Govt.Secondary & Higher Secondary Schools in the State of Andhra Pradesh in the following District-wise vacancies: Anakapalli (7), Annamayya (7), Bapatla (3), Chittoor (5), East Godavari (5), Kadapa (6), Palnadu (1), Prakasam (2), Sri Satyasai (5), Srikakulam (4), Tirupati (9) & Vizianagaram (2).
Eligibility Criteria: Qualification: Bachelor Degree in Computer Science/Engineering OR Electronics OR Graduate with Diploma in Electronics/Computer OR SSC Certified on the said job role. He/ She should be able to communicate in English & Local Language.
Age Limit: 18-37 years (as on 16th Feb. 2024) Age relaxation as per Govt. rules.
Note: All communication for job application to be done through e-mails.All Positions are on Contractual basis. This is not a Government job and the selection process is strictly based on merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reasons whatsoever.
How to apply : Eligible candidates must send CV's at pkawalkar@funfirst.in or apply by using the below link https://forms.gle/sF15tNudcK2oroz29
Last date for receipt of CV: 24 Feb 2024
Only shortlisted candidates will be called for Written Test

PRISM EDUCATIONAL SOCIETY — Recruitment of Vocational Trainers
Join Our Team as a Vocational Trainer!
Prism Educational Society inviting applications for Vocational Trainers (VTs) specialized in the IT/ITeS Trade, as part of the NSQF Program. We are expanding our team to serve 48 Government Secondary & Higher Secondary Schools across various districts of Andhra Pradesh, including Annamayya(3), Bapatla(3), Chittoor(4), Eluru(4), Guntur(3), Kadapa(2), Kurnool(2), Nellore(6), Palnadu(4), Prakasam(5), Satyasai(4), Tirupati(4), and West Godavari(4).
Eligibility Criteria for VTs: B.E./B.Tech/M.Tech in Computer Science or IT, M.C.A or M.Sc in Computers or IT or NIELIT "B" Level Certificate and 1 to 2 years of relevant experience in the field. Age Limit :18 -37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules.
To Apply: Submit your CV to raghu@prismmultimedia.com and complete the application form at https://shorturl.at/cvyM1 Last date: 24-02-2024.
Shortlisted candidates will be invited for the Written Examination.
for more info@prismmultimedia.com or visit prismeducationalsociety.in
Join us in empowering the future generation with valuable vocational skills!

VEMU INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS | NAAC A+(CGPA 3.48) | NBA
(Approved by AICTE,New Delhi & Affiliated to JNTUA,Anantapur)
P.Kothakota, Puthalapattu(M),Near Pakala-517112,Chittoor District
FACULTY REQUIREMENT
We are looking for the Candidates for the following positions.The interested candidates may share their resume to jobs@vemu.org within 7 days
- Professors & Assistant Professors in CSE,MCA ,MBA,Physics,Chemistry,English & Mathematics
- Assistant Professors for Diploma(Computer Science)
- Trainers-Technical/Aptitude/Communication and Soft skills
- Non-Teaching Positions: Lab Assistants, Bus Drivers & Hostel Wardens (Boys)

ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
For Diploma (Computer Science) - Candidates with B.Tech Computers Science & MSc (Computer Science) Qualification can also apply
Qualifications as per AICTE Guidelines - Principal

Gram Tarang Employability Training Services
CUTM Campus, Ramachandrapur, Jatni, Khordha, Odisha-752050
CENTURION UNIVERSITY
RECRUITMENT
Applications are invited from eligible candidates (Andhra Pradesh Residents only) for Vocational Trainers in various Govt. Zilla Parishad High Schools of Andhra Pradesh for implementation of Vocational Education
Contractual on a fixed CTC Rs. 20,000/- per month
Sector: Agriculture — ELIGIBILITY & EXPERIENCE
Graduate OR Diploma in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1 year work / teaching experience.
Anakapalli-3, ASR-3, Bapatla-4, Guntur-1, Kadapa-1, Manyam-2, Nellore-2, NTR-1, Palnadu-1, Prakasam-3, Srikakulam-1, Tirupati-1, Vizianagaram-1.
MINIMUM COMPETENCY: Effective Communication (oral and written), Computing Technical Competency in respective field.
AGE LIMIT: 18-37 years as on 16 Feb. 2024. Age relaxation as per Govt. rules.
SELECTION PROCEDURE: Candidates short listed on the basis of CV/Resume / Biodata will have to go through a written test.
Last Date for receipt of application: 24.02.2024. Interested candidates can send CV & Documents on recruitment@gramtarang.org.in

JOB OPPORTUNITY
Under Indus Edutrain Private Limited
Indus Edutrain Private Limited Salt Lake City, Kolkata-700091, W.B., India.
Recruitment of Vocational Trainers (Contractual Basis)
Indus Edutrain Private Limited, an NSDC empaneled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Secondary & Higher Secondary, Tribal, Social Welfare & ModelSchool in Andhra Pradesh
Agriculture (17) – Graduation in Horticulture or Agriculture from a recognized Institute /University, with at least 1 year work/ teaching experience Or Diploma in Horticulture or Agriculture from a recognized Institute /University, with at least 1-year work / teaching experience.
Konaseema-7, Krishna-4, Kurnool-1, Nandyal-3, Sri Satya Sai-2.
Beauty & Wellness (12) - Diploma in Cosmetology/ Beauty Therapy/ Beauty Culture after graduation from a recognized Institution Minimum 1 year work/teaching experience in the relevant field.
Ananthapuram-2, Annamayya-1, Chittoor-3, Nellore-2, Prakasam-1, Tirupati-3.
IT / ITeS (20) - Bachelor of Engineering / Technology in Computer Science / Technology OR Master of Computer Application (MCA) OR Master of Science (Computer Science) OR Master of Science (Information Technology) OR NIELIT "B" Level Certificate.
East Godavari-5, Krishna-8, NTR-7.
Minimum Competency: Effective Communication Skills (oral and written), Basic Computing Skills, Technical Competency, Soft Skills, and Facilitation Skills. Age limit 18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules.
All-inclusive Gross Honorarium - 20,000/- per month.
All communications for job applications to be done through - mails. All positions are purely on contractual basis. This is not a government job, and the selection process is strictly based on merit.
Note: - Last date for receipt of CV:24-Feb-2024. On 25-Feb-2024 mail will be sent to only Shortlisted candidates and then will be called for Written Test and Personal Interview on 27-Feb-2024.
How to Apply: Or Scan the Code

MALLA REDDY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous Institution – UGC, Govt.of India)
(Accredited by NBA (Tier-1) & NAAC 'A' Grade and ISO 9001:2015 Certified Institution)
Maisammaguda, Dhulapally, Kompally, Secunderabad– 500 100
Ph: 9912325025/ 9640388872/ 7989792900 Email ID: mrcetcareer@gmail.com, www.mrcet.ac.in
FACULTY RECRUITMENT
PROFESSOR / ASSOC. PROFESSOR / ASST. PROFESSOR
CSE/ IT/ CSE(AI&ML, Data Science, Cyber Security
ECE/ EEE (Knowledge in Computer Science Subjects) /
French Language, MBA with Ph.D English/ Mathematics/ Chemistry / Physics – Ph.D (or) NET/ SLET Candidates Only
Admission Officer, Digital Marketing Executive, WEB Development Engineer
Qualification & Salary: As per UGC/AICTE Norms
Eligible candidates need to send their resume along with qualification certificates to: mrcetcareer@gmail.com; on (or) before 29.02.2024
Principal

JOB OPPORTUNITY
SKILL TREE CONSULTING PVT LTD
Corporate Lotus Park, Goregaon, Mumbai-400063, INDIA
Recruitment of Vocational Trainer (On Fixed Honorarium Basis)
Skill Tree Consulting (P) Limited, an NSDC empaneled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Secondary & Higher Secondary, APSWRS, APTWRS Schools in State of Andhra Pradesh
Trade: Agriculture (14):
Graduation in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1 year work / teaching experience Or
Diploma in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1-year work / teaching experience
Trade: Beauty & Wellness (17):
Diploma in Cosmetology / Beauty Therapy / Beauty Culture after graduation from a recognized Institution Minimum 1 year work / teaching experience in the relevant field
Trade: Healthcare (19):
B.Sc. Nursing and Midwifery (4 years) or 3 1/2 years Diploma in GNM with 1 year experience.
Trade: IT/ITeS (25):
Bachelor of Engineering / Technology in Computer Science / Technology OR Master of Computer Application (MCA) OR Master of Science (Computer Science) OR Master of Science (Information Technology) OR NIELIT "B" Level Certificate.
Minimum Competency: Effective communication skills (oral and written), Basic Computing Skills, Technical competency, Soft Skills, Facilitation Skills. Age Limit: 18-37 years (as on 16-02-2024). Age relaxation as per Govt. rules.
Note: All communication for job application to be done through e-mails. All Positions Purely on a Contractual Basis. This is not a Government job and The selection process is strictly based on merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reason whatsoever. The Candidate should be domicile of Andhra Pradesh.
All-inclusive Gross Honorarium 20000/- per month
Last date for receipt of CV: 24th Feb 2024
Email: recruitment@skilltree.org.in

WALK-IN INTERVIEW
విశాఖపట్నం మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక ధారుడ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.
2020 to 2023 PASSED OUT CANDIDATES

Job Title	Qualification	Age	Stipend (P.M)
Trainee Helper	S.S.C Pass (or) Fail, ITI (Fitter)	19-25yrs	Rs. 15,000/-
Trainee Supervisor/ Graduate Apprentice	B.Sc (Chemistry)	21-25yrs	Rs. 18,000/-
	B.Pharmacy B.Tech (Chemical/Mechanical)	21-25yrs	Rs. 20,000/-
	M.Sc (Organic Chemistry/ Analytical Chemistry /Micro Biology)	21-25yrs	Rs. 22,000/-
	M.Pharmacy (Pharmaceutical Chemistry/ Analysis/QA/RA)	21-25yrs	Rs. 24,000/-

గమనిక :పైన తెలుపబడిన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్ట్‌లలో పనిచేయవలసియుండును.

29-02-2024	NIRMALA COLLEGE OF PHARMACY, MANGALAGIRI, Guntur Dist.
29-02-2024	ANR COLLEGE, Vambey Colony, Thota, Bethavolu, GUDIVADA, NTR Dt.
01-03-2024	BAPATLA COLLEGE OF PHARMACY, BAPATLA, Bapatla Dist.
01-03-2024	SRI SIDDHARTHA COLLEGE OF PHARMACY, NUZVID, Krishna Dist.
02-03-2024	CHAITANYA BHARATHI DEGREE COLLEGE, Muntha vari Centre, CHIRALA, Bapatla Dist.
02-03-2024	PB SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE, Mogalrajapuram, Siddhartha Nagar, VIJAYAWADA, NRT Dist.
04-03-2024	SRI NAGARJUNA DEGREE COLLEGE, Lawyer Pet Extension, ONGOLE, Prakasam Dist.
04-03-2024	SSR DEGREE COLLEGE, Buttaipet, MACHILIPATNAM, Krishna Dist.
05-03-2024	DR.SAMUEL GEORGE INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES, Vidya Nagar, MARKAPURAM, Prakasam Dist.
05-03-2024	VIKAS GROUP OF INSTITUTIONS, NUNNA, Vijayawada, NTR Dist.

Interview Time : 9:00 am to 3:00 pm
సదుపాయములు: 1.బ్యాచ్‌లర్స్‌కు (పురుషులు) ఉచిత వసతి 2.ఉచిత యూనిఫాం 3.అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును 4.భోజన ఖర్చులో రాయితీ
Contact : 08694 - 257001

గ్రామాల అభివృద్ధితోనే 'వికసిత్ భారత్'

సన్నకారు రైతుల జీవితాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నాం

- ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి దేశంగా భారత్ రికార్డు
- అమూల్ కంపెనీని ప్రపంచంలో నంబర్ వన్ డెయిరీగా మార్చాలి
- జీసీఎంఎంఎఫ్ 50వ వార్షికోత్సవంలో మోదీ పిలుపు

అహ్మదాబాద్: గ్రామాలకు సంబంధించిన ప్రతి అంశానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా సన్నకారు రైతుల జీవితాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధితోనే 'వికసిత్ భారత్' లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని అన్నారు. గురువారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గుజరాత్ కో–ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్(జీసీఎంఎంఎఫ్) 50వ వార్షికోత్సవంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. లక్ష మందికిపైగా రైతులు, పాడి పశువుల పెంపకందారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రఖ్యాత అమూల్ కంపెనీని నిర్వహిస్తున్న జీసీఎంఎంఎఫ్‌ని ప్రపంచంలో నంబర్ వన్ డెయిరీగా మార్చడానికి కృషి చేయాలని పాడి రైతులకు, భాగస్వామ్యపక్షాలకు మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఈ సహకార సంఘం(అమూల్) ప్రపంచంలో ఎనిమిదో అతిపెద్ద డెయిరీ కంపెనీగా స్థానం దక్కించుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా డెయిరీ రంగం ఏటా 2 శాతం వృద్ధి సాధిస్తుండగా, మన దేశంలో మాత్రం 6 శాతం వృద్ధిని సాధిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 10 వేల రైతు ఉత్పత్తి సంస్థలు(ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని నిర్ణయించామని మోదీ చెప్పారు. ఇప్పటికే 8 వేల ఎఫ్‌పీఓలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సన్నకారు రైతులను వ్యవసాయ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా, ఎగుమతిదారులుగా మార్చాలని సంకల్పించామని అన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, తీసుకొచ్చిన పథకాలను ప్రస్తావించారు. రైతుల కోసం మైక్రో ఏటీఎంలు, గోబర్ధన్ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు తీసుకొచ్చామని గుర్తుచేశారు.

2 అణు విద్యుత్ రియాక్టర్లు జాతికి అంకితం

సూరత్: నవ్‌సారిలో సభ అనంతరం ఆయన పొరుగునే సూరత్ జిల్లాలో ఉన్న కక్రాపర్‌కు చేరుకున్నారు. కక్రాపర్ అణు విద్యుత్ స్టేషన్ వద్ద ప్రధాని మోదీ రెండు అణు విద్యుత్ రియాక్టర్లను జాతికి అంకితం చేశారు. కక్రాపర్ ఆటమిక్ పవర్ స్టేషన్‌లో 700 మెగావాట్ల చొప్పున సామర్థ్యం కలిగిన 3, 4 యూనిట్లను న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పీసీఐఎల్) రూ.22,500 కోట్లతో ఏర్పాటు చేసింది. దేశీయంగా రూపుదిద్దుకున్న అతిపెద్ద ప్రెస్సరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్లు ఇవే కావడం విశేషం. ప్రధాని ఇక్కడి సీనియర్ శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇక్కడ తయారైన విద్యుత్ గుజరాత్‌తోపాటు మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేంద్రపాలిత ప్రాంతాలు దాద్రా నాగర్ హవేలీ, డామన్ డయ్యూలకు సరఫరా అవుతుంది.



ఇంధన దాతగా, ఎరువుల దాతగా రైతులు

జంతు సంపదను వ్యాధుల బారి నుంచి కాపాడానికి రూ.15,000 కోట్లతో ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించామని, ఇప్పటికే 60 కోట్ల టీకా డోసుల ఇచ్చామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. గ్రామాల్లో కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇక్కడ పంటలకు సంబంధించి రైతుల సమస్యలకు శాస్త్రీయ పరిష్కార మార్గాలు లభిస్తున్నాయని వివరించారు. సేంద్రీయ ఎరువుల తయారీలో రైతులకు సహకారం అందిస్తున్నామని చెప్పారు. బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు సైతం తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను 'అన్నదాత' నుంచి ఇంధన దాతగా, ఎరువుల దాతగా మార్చాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

రైతుల సంక్షేమం విషయంలో తమ ప్రతిజ్ఞను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన ప్రతి డిమాండ్‌ను నెరవేర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో రైతన్నల బాగు కోసం ఇప్పటిదాకా ఎన్నో చర్యలు చేపట్టామని, చెరకు ధర పెంచడం కూడా అందులో ఒకటి అని తెలిపారు. దీనివల్ల కోట్లాది మంది చెరకు రైతులు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్ తాజాగా తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావిస్తూ మోదీ గురువారం 'ఎక్స్'లో పలు పోస్టు చేశారు. క్వింటాల్ చెరకు కనీస ధర(ఎఫ్ఆర్‌పీ)ను మరో రూ.25 చొప్పున పెంచుతూ మోదీ నేతృత్వంలో కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో క్వింటాల్ చెరకు కనీస ధర రూ.350కు చేరుకుంది. ఇదొక చరిత్రాత్మక నిర్ణయమని మోదీ అభివర్ణించారు. అంతరిక్ష రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను(ఎఫ్‌డీఐ) అనుమతిస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. గుర్రాలు, గాడిదలు, కంచర గాడిదలు ఒంటెలు వంటి జంతువుల సంతతి వృద్ధికి సంబంధించిన పరిశ్రమలు, వ్యక్తులకు 50 శాతం పెట్టుబడి రాయితీ మంజూరు చేస్తూ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

నన్ను అవమానించడమే వారి ఎజెండా

నవ్‌సారీ: సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కాంగ్రెస్ పార్టీపై విమర్శల బాణాలు వదిలారు. దక్షిణ గుజరాత్‌లోని నవ్‌సారీ పట్టణంలో ఒక ప్రజా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. '' మోదీ కులాన్ని ఎంత మంది కాంగ్రెస్ నేతలు దూషించారో మీరందరూ చూసే ఉంటారు. కానీ కాంగ్రెస్ వాళ్లకు తెలియని విషయం ఏంటంటే వాళ్లెంతగా నన్ను తిడతారో 400 లోక్‌సభ సీట్లు గెలవాలన్న మా సంకల్పం అంతగా బలపడుతుంది. దేశం కోసం కాంగ్రెస్‌కు ఎలాంటి ఎజెండా లేదు. నన్ను తిట్టడమే వారి ఎజెండా. దేశ భవిష్యత్తుపై వాళ్లకు ఎలాంటి చింతా లేదు. ఎంతగా మాపై బురద జల్లుతారో అంతగా ఆ బురదలో 370(సీట్లు) కమల పుష్పాలు విరబూస్తాయి' అంటూ లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 370 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. ''వారసత్వ రాజకీయాల మాటకొస్తే కాంగ్రెస్‌ను మించినది మరోటి లేదు' అని విమర్శించారు. 'బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారికి దేశ ఘన వారసత్వ పరిరక్షణ చేతకాదు' అని వ్యాఖ్యానించారు.



పుస్తకాలు చూస్తూనే పరీక్ష!

- ఎంపిక చేసిన స్కూళ్లలో 9–12 తరగతి విద్యార్థులపై పైలట్ ప్రాజెక్ట్
- నవంబర్–డిసెంబర్‌లో పరీక్షించనున్న సీబీఎస్‌ఈ

న్యూఢిల్లీ: పరీక్ష గదిలో విద్యార్థుల దగ్గర చీటీలు కనిపిస్తే వీపు వాయగొట్టే ఉపాధ్యాయులనే మనం చూశాం. అయితే పుస్తకాలు, నోటు పుస్తకాలు చూసుకుంటూ ఎగ్జామ్ ఎంచక్కా రాసుకోండర్రా అని చెప్పే విధానం ఒకదానికి పైలట్ ప్రాజెక్ట్‌గా పరీక్షించాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) నిర్ణయించింది. ఈ వినూత్న ఆలోచన 2023 డిసెంబర్‌లోనే బోర్డ్ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో చర్చకొచ్చింది. నిర్ణీత కాలావధిలో పాఠ్యపుస్తకాలను చూస్తూనే విద్యార్థి పరీక్షగదిలో ఎంత సృజనాత్మకంగా సమాధానాలు రాబట్టగలడు, సూటిగాలేని తికమక, క్లిష్ట ప్రశ్నలకు ఎలా జవాబులు రాయగలడు, విద్యార్థి ఆలోచనా విధానం, విశ్లేషణ సామర్థ్యం వంటి వాటిని మదింపు చేసే ఉద్దేశంతో ఈ 'ఓపెన్–బుక్ ఎగ్జామ్' పైలట్ ప్రాజెక్టుకు సీబీఎస్‌ఈ పచ్చజెండా ఊపింది. అయితే ఈ పరీక్ష విధానాన్ని 10, 12 తరగతి బోర్డ్ పరీక్షలో అమలుచేసే ఆలోచన అస్సలు లేదని సీబీఎస్‌ఈ అధికారులు స్పష్టంచేశారు. కొన్ని ఎంపిక చేసిన పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, గణితం, సామాన్య శాస్త్రాల్లో, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, గణితం, జీవశాస్త్రాల్లో ఈ ఓపెన్–బుక్ ఎగ్జామ్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టనున్నారు. స్టడీ మెటీరియల్‌ను రిఫర్ చేస్తూనే ఇలాంటి ఎగ్జామ్ పూర్తిచేయడానికి విద్యార్థి ఎంత సమయం తీసుకుంటాడు? అనే దానితోపాటు విద్యార్థులు, టీచర్లు, సంబంధిత భాగస్వాముల అభిప్రాయాలనూ సీబీఎస్‌ఈ పరిగణనలోకి తీసుకోనుంది. ఫార్మాటివ్ అసెస్‌మెంట్(ఎఫ్ఏ), సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)ల కోణంలో ఈ తరహా పరీక్ష అమలు తీరుతెన్నులపై సీబీఎస్‌ఈ ఓ నిర్ణయానికి రానుంది.

నేడు రైతు సంఘాల 'బ్లాక్ డే'

- దేశవ్యాప్తంగా రైతులకు ఎస్‌కేఎం పిలుపు
- సీఎం ఖట్టర్, మంత్రి విజల్‌పై హత్య కేసుకు డిమాండ్
- 26న ట్రాక్టర్లతో రహదారులను దిగ్బంధిస్తామని వెల్లడి

చండీగఢ్: పంజాబ్–హరియాణా సరిహద్దుల్లో ఖనౌరి వద్ద బుధవారం చోటుచేసుకున్న రైతు మరణంపై హరియాణా ముఖ్యమంత్రి, హోం మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతు మృతికి సంతాపం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం 'బ్లాక్ డే' గా పాటించాలని రైతులను కోరింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హరియాణా సీఎం ఖట్టర్, రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్‌ల దిష్టిబొమ్మలను దహనం చేయనున్నట్లు తెలిపింది. ఈ నెల 26వ తేదీన రైతులంతా తమ ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించాలని పిలుపునిచ్చింది. అదేవిధంగా, మార్చి 14వ తేదీన ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మహాపంచాయత్‌లో చేపట్టనున్నట్లు తెలిపింది. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం)లు కలిసి చేపట్టగా ఎస్‌కేఎం మద్దతు మాత్రమే ఇస్తోంది. 2020–21లో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘంగా పోరాడిన ఎస్‌కేఎం నేతలెవరూ 'ఢిల్లీ చలో'లో పాలుపంచుకోవడం లేదు. గురువారం ఎస్‌కేఎం నేతలు చండీగఢ్‌లో సమావేశమై సరిహద్దుల్లోని శంభు, ఖనౌరిల వద్ద నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఎస్‌కేఎం నేతలు బల్బీర్ సింగ్ రాజేవాల్, జోగీందర్ సింగ్ ఉగ్రహాన్, రాకేశ్ తికాయత్, దర్శన్‌పాల్ మీడియాతో మాట్లాడారు. ఖనౌరి వద్ద బుధవారం జరిగిన ఆందోళనల్లో శుభ్‌కరణ్ సింగ్ అనే రైతు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సీఎం ఖట్టర్, మంత్రి విజ్‌లపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిద్దరూ వెంటనే పదవులకు రాజీనామా చేయాలన్నారు. మృతుడి కుటుంబానికి పరిహారంగా రూ.కోటి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతడికున్న రూ.14 లక్షల రుణాలను మాఫీ చేయాలన్నారు. ఈ నెల 26వ తేదీన ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీవో) దిష్టిబొమ్మను కూడా దహనం చేస్తామన్నారు. ఎస్‌కేఎం (రాజకీయేతర)ను కూడా కలుపుకుని పోయేందుకు చర్చలు ప్రారంభిస్తామని చెప్పారు.

మణిపూర్ హైకోర్టు ఉత్తర్వులో సవరణ

కుకీలు, మైతేయిల ఘర్షణకు దారితీసిన పేరాను తొలగించిన న్యాయస్థానం

ఇంఫాల్: మణిపూర్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రెండు ప్రధాన వర్గాలైన కుకీలు, మైతేయిల మధ్య ఘర్షణకు దారితీసిన తమ వివాదాస్పద ఉత్తర్వులో సవరణ చేసింది. మైతేయి వర్గాన్ని షెడ్యూల్డ్ తెగ(ఎస్టీ)ల్లో చేర్చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 2023 మార్చి 27న జారీ చేసిన ఉత్తర్వులో ఒక పేరాను తొలగించింది. అప్పట్లో కోర్టు ఉత్తర్వును వ్యతిరేకిస్తూ గిరిజనులైన కుకీలు ఆందోళన ప్రారంభించారు. క్రమంగా పెద్ద ఘర్షణగా మారింది. రాష్ట్రంలో నెలల తరబడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు వర్గాల మధ్య జరిగిన హింసాకాండలో దాదాపు 200 మంది మృతిచెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. హైకోర్టు ఉత్తర్వును వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆల్ మణిపూర్ ట్రైబల్ యూనియన్ గతేడాది అక్టోబర్ అప్పీల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివాదాస్పద ఉత్తర్వులో రెండు తెగల మధ్య శత్రుత్వానికి కారణమైన ఒక పేరాను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది.



రెండు ముక్కలైన వంతెన

చైనాలో వంతెనను ఢీకొట్టిన కార్గో నౌక

వాహనాలు నదిలో పడి ఐదుగురి దుర్మరణం

బీజింగ్: చైనాలోని ఒక సరుకు రవాణా నౌక అక్కడి పెర్ల్ నదిపై నిర్మించిన వంతెనను ఢీకొట్టింది. దీంతో వంతెనలో కొంతభాగం కూలి, వాహనాలు నదిలో పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. గ్వాంగ్జూ తీర పట్టణం సమీపంలోని సాన్మిన్ ద్వీపం వద్ద ఈ దుర్ఘటన జరిగింది. గ్వాంగ్జూ నౌకాశ్రయానికి వెళ్లే చిన్నపాటి కార్గో నౌకలు 600 మీటర్ల వెడల్పున్న ఈ లిక్సించా వంతెన కింద నుంచే వెళ్తుంటాయి. వంతెన ఎత్తు తక్కువగా ఉందని, ఆధునీకరించాలని ప్రతిపాదనలున్నా పనులు జరగట్లేవు. ఈలోపే ఇలా ప్రమాదం జరిగింది. ప్రధానభూభాగాన్ని పక్కనే ఉన్న సాన్మిన్ ద్వీపంతో కలుపుతూ ఈ వంతెన నిర్మించారు. ఇప్పుడు ఇది కూలడంతో రాకపోకలతోపాటు తాగునీటి సరఫరా పూర్తిగా ఆగిపోయింది.

కాంగ్రెస్, ఆప్ సీట్ల సర్దుబాటు!

న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపే అంశంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు మంతనాలు మొదలెట్టాయి. త్వరలోనే ఢిల్లీ, గుజరాత్, హరియాణా రాష్ట్రాల్లో సీట్ల పంపకాలపై తుది నిర్ణయం వెలువడనుందని విశ్వసనీయ వర్గాలు గురువారం తెలిపాయి. అయితే ఇప్పటికే కొన్ని ఎంపీ స్థానాల్లో ఏ పార్టీ అభ్యర్థిని నిలబెట్టాలనే దానిపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, వాయవ్య ఢిల్లీ, న్యూఢిల్లీ స్థానాల్లో ఆప్ బరిలో దిగనుంది. చాంద్‌నీ చౌక్, తూర్పు ఢిల్లీ, ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ తన అభ్యర్థిని నిలబెడుతుందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. గత ఎన్నికల్లో ఈ ఏడు ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలిచింది. హరియాణాలో ఒకటి, గుజరాత్‌లో రెండు స్థానాలను ఆప్‌కే కేటాయించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గురుగ్రామ్ లేదా ఫరీదాబాద్‌లో ఆప్ పోటీచేయనుంది. గుజరాత్‌లోని భరూచ్ స్థానం నుంచి ఆప్ నేత చైతర్ వసావా, భావ్‌నగర్‌లో ఉమేశ్‌భాయ్ మాక్వానా పోటీ చేస్తారని ఇప్పటికే ఆప్ ప్రకటించింది.

ఇజ్రాయెల్ దాడుల్లో 48 మంది మృతి

రఫా: గాజాలోని దక్షిణ, మధ్య ప్రాంతాలపై బుధవారం రాత్రి ఇజ్రాయెల్ బలగాలు జరిపిన దాడుల్లో కనీసం 48 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో సగం మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. రఫాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, సెంట్రల్ గాజాలో 14 మంది చిన్నారులు, 8 మంది మహిళలు సహా మొత్తం 44 మంది ప్రాణాలు కోల్పోయారు. రఫా చుట్టుపక్కల జరిగిన వైమానిక దాడుల్లో అల్ ఫరూక్ మసీదు నేలమట్టం అయింది. మరోవైపు, వెస్ట్‌బ్యాంక్ జాతీయరహదారిపై గురువారం ఉదయం రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో సాయుధులు కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఒక ఇజ్రాయెల్ యువకుడు చనిపోగా మరో అయిదుగురు గాయపడ్డారు. ఇజ్రాయెల్ పోలీసుల కాల్పుల్లో ఇద్దరు దుండగులు చనిపోయారు. మూడో వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ కాల్పులకు కారణమని ఎవరూ ప్రకటించుకోనప్పటికీ హమాస్ సాయుధబలగాలు మాత్రం హర్షం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ దాడులు ఆగి, స్వతంత్ర పాలస్తీనా అవతరించేదాకా ఇటువంటి మరిన్ని దాడులకు దిగాలని పిలుపునిచ్చారు.



బీబీసీ చైర్మన్‌గా భారతీయుడు

లండన్: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ) నూతన చైర్మన్‌గా తొలిసారిగా భారతీయ మూలాలున్న డాక్టర్ సమీర్ షా ఎంపికయ్యారు. 72 ఏళ్ల సమీర్ భారత్‌లోని ఔరంగాబాద్‌లో జన్మించారు. తర్వాత 1960లో బ్రిటన్‌కు వలస వెళ్లారు. టీవీ ప్రొడక్షన్, పాత్రికేయరంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం గడించిన సమీర్ గతంలో బీబీసీ నాన్–ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందించారు. బీబీసీలో సమకాలీన, రాజకీయ వ్యవహారాల విభాగం చీఫ్‌గానూ పనిచేశారు. బ్రిటన్ రాజు చార్లెస్–3 ఈవారమే సంబంధిత ఎంపిక ప్రక్రియకు ఆమోదముద్ర వేయడంతో గురువారం ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. మార్చి నాలుగో తేదీ నుంచి నాలుగేళ్లపాటు ఈ పదవిలో కొనసాగే సమీర్ దాదాపు రూ.1.68 కోట్ల వార్షిక వేతనం అందుకోనున్నారు. బ్రిటన్ టెలివిజన్ రంగానికి చేసిన విశేష కృషికిగాను 2019లో దివంగత బ్రిటన్ రాణి ఎలిజబెత్–2 సమీర్‌ను కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌తో సత్కరించారు. 1998 నుంచి సొంతంగా జ్యూపిటర్ టీవీని ఈయన నడుపుతున్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

రైతు ఉద్యమ సంబంధ 'ఎక్స్' ఖాతాలపై కేంద్రం ఆంక్షలపై కాంగ్రెస్ ఆగ్రహం

న్యూఢిల్లీ: ఉధృతంగా కొనసాగుతున్న రైతుల ఉద్యమ సంబంధ 'ఎక్స్'ఖాతాలను స్తంభింపజేయాలంటూ 'ఎక్స్' సంస్థకు మోదీ సర్కార్ నుంచి ఆదేశాలు రావడంపై కాంగ్రెస్ కన్నెర్రజేసింది. భావప్రకటనా స్వేచ్ఛను కాలరాస్తూ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తోందని కాంగ్రెస్ మండిపడింది. రైతుల ఉద్యమంతో సంబంధం ఉన్న దేశంలో 177 సామాజికమాధ్యమాల ఖాతాలను తాత్కాలికంగా నిలిపేయాలంటూ 'ఎక్స్'కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలిచ్చింది. కేంద్ర హోం శాఖ సిఫార్సుమేరకు ఈ ఆదేశాలొచ్చాయి. దీనిపై తొలుత 'ఎక్స్' స్పందించింది. '' పెనాల్టీలు, జరిమానాలు, నిర్బంధాలకు వీలయ్యేలా 177 ఖాతాలను బ్లాక్ చేస్తూ కేంద్రం నుంచి ఉత్తర్వులొచ్చాయి. తప్పని పరిస్థితుల్లో ఆ ఆదేశాలను పాటించాం. కానీ ఇలా భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడం సబబు కాదు. ఈ అంశంలో పారదర్శకత కోసం ఆయా ఉత్తర్వుల కాపీలను బహిర్గతం చేయాల్సింది. అయితే చట్టంలోని నిబంధనల కారణంగా మేం ఆ పనిచేయలేకపోతున్నాం. పారదర్శకత లేనంత కాలం, బహిర్గతం చేయనంతకాలం ఈ వ్యవస్థలో జవాబుదారీతనం లేనట్లే'' అని 'ఎక్స్' గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ బృందం ఒక ప్రకటన విడుదలచేసింది.

అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మోదీ

వాషింగ్టన్: ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో ఘనత సాధించారు. అమెరికాకు చెందిన 'మార్నింగ్ కన్సల్ట్' అనే ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఈ ఏడాది జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ దాకా ఈ సర్వే నిర్వహించారు. దేశాధినేతలకు వారి సొంత దేశాల్లో ప్రజాదరణ ఏ స్థాయిలో ఉందో గుర్తించారు. 'మార్నింగ్ కన్సల్ట్' వెబ్‌సైట్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. నరేంద్ర మోదీకి సొంత దేశం భారత్‌లో 78 శాతం జనాదరణ ఉన్నట్లు తేలింది. అంటే దేశ జనాభాలో 78 శాతం మంది మోదీని నాయకత్వాన్ని ఆమోదిస్తున్నట్లు తేలింది. మోస్ట్ పాపులర్ గ్లోబల్ లీడర్‌గా ఆయన తొలి స్థానం దక్కించుకున్నారు. మరో విశేషం ఏమిటంటే.. గత ఏడాది డిసెంబర్ నిర్వహించిన ఇదే సర్వేలో నరేంద్ర మోదీకి 76 శాతం ప్రజాదరణ లభించింది. అంటే నెల రోజుల్లో మరో 2 శాతం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ జాబితాలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో, బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ తదితరులు మోదీ కంటే వెనుకబడి ఉన్నారు. మెక్సికో అధ్యక్షుడు అండ్రూస్ మాన్యుల్ లోపెజ్ ఒబ్రాడర్ రెండవ స్థానంలో నిలిచారు.

కాంగ్రెస్ చీఫ్ ఖర్గేకు జెడ్ ప్లస్ భద్రత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జెడ్–ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నట్లు గురువారం కేంద్ర హోం శాఖ ఆదేశాలిచ్చింది. ఆయన భద్రతకు ఉన్న ముప్పును పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక అధికారి వివరించారు. దేశంలో ఆయన ఎక్కడికెళ్లినా సీఆర్‌పీఎఫ్ జవాన్లు వెన్నంటి ఉంటారు. రానున్న ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఖర్గే దేశవ్యాప్తంగా పర్యటించాల్సి ఉంటుంది. అందుకే ఆయనకు భద్రతను పెంచినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇకపై ఆయనకు 24 గంటలపాటూ మూడు షిఫ్టుల్లో 30 మంది సీఆర్‌పీఎఫ్ కమాండోలు రక్షణ కల్పిస్తారు. దీంతోపాటు, బుల్లెట్ ప్రూఫ్ వాహనం, పైలట్, ఎస్కార్టు సమకూరుస్తారు. ప్రధాని మోదీకి అత్యంత కట్టుదిట్టమైన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ భద్రత ఉంది. దేశంలో అధిక ముప్పు ఉన్న వారికి అందించేదే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత. ఆ తర్వాత ఎక్స్, వై కేటగిరీలుంటాయి.

కేజ్రీవాల్‌కు ఏడోసారి ఈడీ నోటీసులు

సాక్షి, న్యూఢిల్లీ: మద్యం విధానం కుంభకోణం కేసులో గురువారం ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఏడోసారి నోటీసులిచ్చింది. ఈనెల 26వ తేదీన తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని కోరింది. ఆరుసార్లు నోటీసులిచ్చినా స్పందించకపోవడంతో కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఇటీవల ఈడీ ఫిర్యాదు చేసింది. కోర్టు సమన్లు అందుకున్న కేజ్రీవాల్ ఈనెల 17న వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరయ్యారు. విచారణ చేపట్టిన రౌస్ అవెన్యూ సీబీఐ కోర్టు విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఇదే కేసులో 26వ తేదీన విచారణకు రావాలంటూ సీబీఐ అధికారులు బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఒకేరోజు కేజ్రీవాల్‌ను ఈడీ, కవితను సీబీఐ లిక్కర్ స్కాంపై విచారించనుండటం గమనార్హం.

అవినీతికి, అభివృద్ధికి మధ్య పోరు: నడ్డా

ముంబై: రానున్న లోక్‌సభ ఎన్నికలు ఒకవైపు వారసత్వ రాజకీయాలు, అవినీతికి, మరోవైపు అభివృద్ధికి మధ్య పోరుకు వేదికగా మారనున్నాయని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. ముంబైలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో నడ్డా మాట్లాడారు. ప్రపంచంలో అయిదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడో స్థానానికి చేరుకుందని చెప్పారు. బీజేపీ వ్యతిరేక ప్రతిపక్ష పార్టీలన్నీ వారసత్వ రాజకీయాలు, అవినీతితో కూరుకుపోయి ఉన్నాయని విమర్శించారు. ఇటువంటి పార్టీలతో జరిగేది వినాశనమేనని హెచ్చరించారు.

సింహాలకు సీత, అక్బర్ వంటి పేర్లు పెట్టొద్దు

జూ అధికారులకు కలకత్తా హైకోర్టు మౌఖిక ఉత్తర్వులు

కోల్‌కతా: సిలిగురిలోని బెంగాల్ సఫారీ పార్కుకు తీసుకువచ్చిన రెండు సింహాలకు సీత, అక్బర్ అంటూ పేర్లు పెట్టడం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. హిందువుల విశ్వాసాలను దెబ్బతీసేలా ఉందంటూ వీహెచ్‌పీ తదితరులు వేసిన పిటిషన్లను గురువారం కోల్‌కతా హైకోర్టులోని జల్పాయ్‌గురి సర్క్యూట్ బెంచ్ విచారణ జరిపింది. ఆ రెండు జంతువులకు ఆ పేర్లను మార్చాలని పశ్చిమబెంగాల్ జూ అథారిటీని కోరింది. వివాదానికి తావివ్వని రీతిలో వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని మౌఖిక ఆదేశాలిచ్చింది. ఆడ సింహానికి సీత అని, మరో సింహానికి అక్బర్ అనే పేర్లను అవి పుట్టినప్పుడే 2016, 2018లలో త్రిపురలోని సెపహిజలా జూలాజికల్ పార్కు అధికారులు పెట్టారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మార్పిడిలో భాగంగా వాటిని ఇక్కడికి తెచ్చారని అన్నారు.

జాహ్నవిని బలిగొన్న పోలీసుపై చర్యలు లేనట్లే!

వాషింగ్టన్: అమెరికాలో నిర్లక్ష్యంగా వాహనం నడిపి, తెలుగు విద్యార్థిని కందుల జాహ్నవి ప్రాణాలను బలిగొన్న పోలీసు అధికారిపై చర్యలు తీసుకొనే అవకాశం లేదని తేలిపోయింది. గత ఏడాది జనవరి 23న అమెరికాలోని సియాటెల్‌లో కెవిన్ డేవ్ అనే పోలీసు అధికారి నిర్వాకం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన 23 ఏళ్ల కందుల జాహ్నవి బలైపోయిన సంగతి తెలిసిందే. రోడ్డు దాటుతుండగా, కెవిన్ డేవ్ నడుపుతున్న పోలీసు పెట్రోలింగ్ వాహనం వేగంగా ఢీకొట్టడంతో ఆమె చనిపోయింది. అయితే, ఈ కేసులో కెవిన్ డవే ప్రమేయాన్ని నిర్ధారించే బలమైన సాక్ష్యాలు వాషింగ్టన్ రాష్ట్రం చట్టం ప్రకారం లేవని, అందుకే అతడిపై నేరాభియోగాలు మోపి, చర్యలు తీసుకోలేమని కింగ్ కౌంటీ ప్రాసిక్యూటింగ్ అటార్నీ కార్యాలయం బుధవారం తేల్చిచెప్పింది. జాహ్నవి మరణం తమకు ఎంతో ఆవేదన కలిగించిందని, కానీ, చట్టప్రకారం ముందుకెళ్లలేకపోతున్నామని అటార్నీ లీసా మానియన్ పేర్కొన్నారు. జాహ్నవి ప్రాణాలకు పెద్దగా విలువ లేదంటూ ఎగతాళిగా మాట్లాడిన పోలీసు అధికారి డేనియల్ అడేరెర్ తీరును మానియన్ తప్పుపట్టారు.

సత్యపాల్ ఇంట్లో సీబీఐ సోదాలు



న్యూఢిల్లీ: కిరో హైడ్రోపవర్ ప్రాజెక్టులో అవినీతి కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు గురువారం జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్‌మాలిక్ ఇల్లు, ఇతర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. రూ.2,200 కోట్ల ఈ ప్రాజెక్టులో వందలకోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో వార్తలొచ్చాయి. దీంతో 100 మంది అధికారులు ముంబై, ఢిల్లీ, గురుగ్రామ్, శ్రీనగర్‌సహా 30 ప్రాంతాల్లో గురువారం ఉదయం ఆకస్మిక తనఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో భారీ ఎత్తున నగదు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆస్తుల్లో పెట్టుబడుల సంబంధిత డాక్యుమెంట్లు, డిజిటల్ పత్రాలను స్వాధీనం చేసుకున్నామని సీబీఐ అధికార ప్రతినిధి తర్వాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాలిక్, ఆయన సంబంధీకులకు చెందిన నివాసాలు, స్థలాల్లోనూ సోదాలు జరిగాయి. దీనిపై మాలిక్ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు. 'అనారోగ్యంతో నాలుగు రోజులుగా ఆస్పత్రిలోనే ఉన్నా. నేను రైతు బిడ్డను. నన్నెవరూ దాడులతో భయపెట్టలేరు అని అన్నారు. జమ్మూకశ్మీర్‌కు మాలిక్ 2018–2019 కాలంలో గవర్నర్‌గా ఉన్నారు.

గుల్‌మార్గ్‌లో హిమపాతం

గుల్‌మార్గ్: జమ్మూకశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతం గుల్‌మార్గ్‌ను హిమపాతం ముంచెత్తింది. అఫర్‌వాత్ కొండ ఉన్న ఖిలాన్ మార్గ్ వద్ద సంభవించిన ఈ హిమపాతంలో మంచులో కూరుకుపోయి ఒక రష్యన్ పర్వతారోహకుడు ప్రాణాలు కోల్పోయాడు. హిమపాతాలకు నెలవైన నిషేధిత ఆర్మీ రిడ్జ్ ప్రాంతంలో స్థానిక గైడ్‌తో కలిసి కొందరు రష్యన్లు పర్వతారోహణకు వెళ్లినపుడు ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. హిమపాతం జరిగిన వెంటనే పర్యాటక విభాగం గస్తీ, ఆర్మీ, పోలీసులు సహాయక, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి మంచులో కూరుకుపోయిన ఏడుగురిని రక్షించారు. వీరిని ఆస్పత్రిలో చేర్పించారు. మృతుడిని మాస్కోవాసి హాంటెన్‌గా గుర్తించారు.

క్లుప్తంగా...

27న ప్రజారోగ్య జిల్లా కార్యాలయాల్లో గ్రీవెన్స్ డే

సాక్షి, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖాధికారుల కార్యాలయాల్లో ఈ నెల 27న గ్రీవెన్స్ డే నిర్వహించాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి పరిధిలో పనిచేసే ఉద్యోగులు తమ సమస్యలపై ఆ రోజున వినతులు ఇవ్వవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో అందిన వినతులన్నింటినీ రాష్ట్ర కార్యాలయానికి తెప్పించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ఒక ప్రకటనలో ఆమె తెలిపారు.

కక్షిదారులు తమ కులం, మతం చెప్పాల్సిన అవసరం లేదు

న్యాయస్థానాలకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: కక్షిదారులు తమ పిటిషన్లు, దావాలు, ఇతర ప్రొసీడింగ్స్‌లో ఎక్కడా తమ కులం, మతం గురించి పొందుపరచాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాలను ఆదేశించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను అన్ని న్యాయస్థానాలు తప్పక పాటించాల్సిందేనని తేల్చి చెప్పింది. హైకోర్టు న్యాయవాదుల సంఘంతోపాటు రాష్ట్రంలోని అన్ని న్యాయవాద సంఘాలు కూడా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. షామా శర్మ వర్సెస్ కిషన్‌కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు, కింది కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసే కక్షిదారులు ఎవరూ తమ పిటిషన్లు, ఇతర ప్రొసీడింగ్స్‌లో ఎక్కడా తమ కులం, మతం గురించి చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను అన్ని న్యాయస్థానాలు పాటించాలని ఆదేశించింది. తమ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని దేశంలోని అన్ని హైకోర్టులను ఆదేశించింది. దీంతో హైకోర్టు తాజాగా ఆ దిశగా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని కింది కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాల గురించి తెలియజేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

పోలీస్‌స్టేషన్‌లో హాజరైన టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు: బాపట్ల జిల్లా పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గురువారం పోలీస్‌స్టేషన్‌లో హాజరయ్యారు. గత నెల 30వ తేదీ అనంత గ్రానైట్ ఫ్యాక్టరీలో మైనింగ్, విజిలెన్స్ అధికారులపై తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి దౌర్జన్యం చేశారనే విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణలో భాగంగా ఏలూరి సాంబశివరావు ఈనెల 22న స్టేషన్‌లో హాజరై వివరణ ఇవ్వాలని సీఐ రాజశేఖరరెడ్డి గత వారం 41 (ఏ1) నోటీసులు జారీ చేశారు. దీంతో ఏలూరి గురువారం హాజరై వివరణ ఇచ్చారు.

జనసేనలో చేరుతున్నా

ప్రకటించిన మాజీ మంత్రి కొత్తపల్లి



నరసాపురం: మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేన పార్టీలో చేరుతున్నట్టు గురువారం ప్రకటించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది వరకు వైఎస్సార్‌సీపీలో ఉన్న కొత్తపల్లి.. నరసాపురం జిల్లా కేంద్రం విషయంలో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడంతో సస్పెన్షన్‌కు గురయ్యారు. అప్పటి నుంచి స్తబ్దుగా ఉన్న ఆయన తాజాగా జనసేన తీర్థం పుచ్చుకోబోతున్నట్టు చెప్పారు.

ఆది నుంచీ జంపింగ్‌లే...

నరసాపురం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచిన కొత్తపల్లిపై తరచూ పార్టీలు మారతారనే అపప్రద ఉంది. టీడీపీలో రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఈయన 2009లో ప్రజారాజ్యంలో చేరారు. 2012లో కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యే అయ్యారు. మళ్లీ 2014లో వైఎస్సార్‌సీపీలో చేరి ఏడాది తిరగకుండానే టీడీపీలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఇవ్వకపోవడంతో మళ్లీ వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు. ఇప్పుడు కొత్తగా జనసేన గూటికి వెళుతున్నారు.

రైతులకే ప్రా'ధాన్యం'...
'పచ్చ'రాతల్లోనే ధైన్యం!

దళారులకు ధాన్యం దక్కట్లేదనే రామోజీ ఆక్రోశం

- రైతుకు సంపూర్ణ మద్దతు ధర లభిస్తుంటే ఓర్వలేక ఏడుపుగొట్టు రాతలు
- టీడీపీ హయాంలో రైతుల పేరుతో దళారులకే మద్దతు
- ఈ ప్రభుత్వంలో రైతుకే నేరుగా జరుగుతున్న మేలు
- గతంతో పోలిస్తే 20లక్షల మంది రైతులకు అదనంగా లబ్ధి
- రైతుకు మద్దతు ధర వస్తున్నప్పుడు ఎక్కడైనా అమ్ముకునే వెసులుబాటు
- కానీ, ప్రభుత్వ సేకరణ తగ్గిపోతోందంటూ ఈనాడు వక్రభాష్యం

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2014-15లో రెండు సీజన్లలో కలిపి 1.18 లక్షల మంది రైతుల నుంచి 40.62 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఇందు కోసం రూ.5,583 కోట్లు చెల్లించింది. ఇక్కడ సగటున ఒక రైతు నుంచి సేకరించిన ధాన్యం 34.42 టన్నులు. చిన్న, సన్నకారు రైతులు అధికంగా ఉన్న రాష్ట్రంలో ఒక్కో రైతు నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఎలా కొనుగోలు చేశారన్నది ఎవరికైనా కలిగే సందేహం. అంటే ఇక్కడ దళారులు, మిల్లర్లు కొందరు రైతుల పేరిట ప్రభుత్వానికి ధాన్యం విక్రయించి మద్దతు ధర కొట్టేశారన్నది సుస్పష్టం. 2015-16లో సగటున ఒక రైతు నుంచి 24 టన్నుల ధాన్యం సేకరించినట్టు చూపారు. ఇక్కడ కూడా మద్దతు ధర మధ్యవర్తులే కాజేశారని తెలుస్తోంది కదా... దీనిని బట్టి టీడీపీ హయాంలో ధాన్యం దోపిడీ ఎంతగా సాగిందో అర్థమవుతోంది. కానీ నాడు కళ్లకు గంతలు కట్టుకున్న ఈనాడుకు ఇవేవీ కనిపించలేదు. ఇప్పుడు పారదర్శకంగా సేకరణ జరుగుతున్నా... లేనిపోని ఏడుపుగొట్టు రాతలు.

సాక్షి, అమరావతి: రైతులకు మద్దతు ధర పేరుతో దళారులకు, మిల్లర్లకు దోచిపెట్టడం తెలుగుదేశం సంస్కృతి. వారి హయాంలో పేరుకే ప్రభుత్వం ధాన్యం సేకరించేది. కొనేదంతా మిల్లర్లు, దళారులే. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని 75 కేజీల బస్తాకు మద్దతు ధర కంటే రూ.200ల వరకు తగ్గించి ఇచ్చేవారు. ఇలా ఎకరానికి తక్కువలో తక్కువ 30 నుంచి 33 బస్తాల దిగుబడి వేసుకున్నా.. రూ.6వేలకు పైగా ప్రత్యక్షంగా రైతులు నష్టపోయేవారు. కానీ, సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ప్రతి సీజన్‌లోనూ ఆర్బీకేల ద్వారా ఈ-క్రాప్ ప్రామాణికంగా పంట కొనుగోలు చేపట్టడంతో వాస్తవ రైతుకు పూర్తి మద్దతు ధర దక్కుతోంది. దీంతో తమ దళారుల దోపిడీ వ్యవస్థను నాశనం చేశారన్న ఆక్రోశం రామోజీ రాతల్లో నిలువెల్లా కనిపిస్తోంది. వాస్తవానికి రైతుకు మద్దతు ధరతో పాటు గన్నీ, లేబర్, రవాణా చార్జీలను సొంతంగా పెట్టుకున్న రైతుకు టన్నుకు రూ.2,523ల వరకు ప్రభుత్వం చెల్లిస్తోంది. అందుకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా బయట మార్కెట్‌లోని వ్యాపారుల్లో ధాన్యానికి డిమాండ్ పెరిగింది. చేసేదేమీ లేక వారు సైతం ప్రభుత్వం చెప్పిన మద్దతు ధరకు మించి చెల్లిస్తూ కల్లాల్లోంచే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి వచ్చింది. అందువల్ల రైతులు మంచి రేటు వస్తున్న చోటే ధాన్యం అమ్ముకుంటున్నారు. అంత మాత్రాన ప్రభుత్వ సేకరణ తగ్గిందనడం ఎంతవరకు సమంజసం. ఈ వాస్తవాన్ని మరుగునపెట్టి రామోజీ రైతులపై కపట ప్రేమను ఒలకబోయడం చూస్తే జాలేస్తోంది. టీడీపీ ఐదేళ్లలో 17.94లక్షల మంది రైతుల నుంచి రూ.40,236.91 కోట్ల విలువలైన 2.65 కోట్ల టన్నులను ధాన్యాన్ని మాత్రమే సేకరించింది. కానీ, ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఏకంగా 37.68 లక్షల మంది రైతుల నుంచి రూ.65,142.29 కోట్ల విలువైన 3.40 కోట్ల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి అండగా నిలిచింది. అంటే గతంతో పోలిస్తే దాదాపు 20లక్షల మంది అదనంగా రైతులు సంపూర్ణ మద్దతు ధరను అందుకున్నారు.

ఆశాజనకంగా దిగుబడులు

గత ఖరీఫ్‌లో దిగుబడులు ఆశాజనకంగా వచ్చాయి. గతేడాది చివరల్లో మిచాంగ్ తుఫాన్ కొంత ఇబ్బంది పెట్టినా ఎకరాకు అత్యధికంగా 40-42 బస్తాల దిగుబడి వచ్చింది. జనవరి పండుగ సీజన్ కావడం, పొరుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు బియ్యం అవసరం పెరగడంతో దాదాపు 15 లక్షల టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరకు మించి(సాధారణ రకానికి రూ.100కు పైగా ఫైన్ వెరైటీలకు రూ.200-500లకు పైగా) చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేయడం విశేషం. ఇదే క్రమంలో ఆర్బీకే ద్వారా 29.58 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ లెక్కన 44.58 లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి బయటకు వెళ్లిపోయింది. అంటే దాదాపు ఈఖరీఫ్‌లో పంట మొత్తం విజయవంతంగా కొనుగోలు చేశారు. ఇంతటి ఫలితాన్ని రామోజీ కలలోకూడా ఊహించి ఉండరు. కానీ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు అడ్డగోలు అభాండాలు వేశారు.

కేంద్ర నిబంధనలు రామోజీకి తెలియవా...

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర దక్కట్లేదని గుండెలు బాదుకున్న రామోజీకి.. ధాన్యం కొనుగోలు విషయంలో నిబంధనలు విధిస్తుందన్న విషయం తెలీదా? ఆ ప్రకారం తేమ 17శాతం మించితే కొనుగోలుకు ఎక్కడైనా అభ్యంతరం చెబుతారు కదా? ఇదే ఆసరాగా చేసుకుని టీడీపీ హయాంలో బస్తాలకు బస్తాలు అదనంగా రైతు నుంచి దోచేసినప్పుడు ఈనాడు గొంతెందుకు మూగబోయిందన్నది ఇక్కడి ప్రశ్న. అధికారంలో మనవాడు లేకుంటే దుమ్మెత్తి పోయడమే వారికి తెలిసిన న్యాయం. కానీ, సీఎం జగన్ రైతుకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా తేమ శాతం ఎక్కువగా ఉన్నా మద్దతు ధరకు కొనుగోలు చేసి డ్రయర్ సౌకర్యం ఉన్న మిల్లులకు తరలిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని సైతం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారు.

➢ ఇక దుడ్డు రకాలు(జయ రకం ధాన్యం) కేరళకు ఎగుమతి చేసేందుకు పౌరసరఫరాల శాఖ ఒప్పందం చేసుకుంది. అందువల్ల గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో రైతులు ఆ రకాలనే సాగు చేసేందుకు మొగ్గు చూపారు. గతేడాది తుఫాన్ కంటే ముందే అక్కడ కోతలు పూర్తవడం, ప్రభుత్వం కంటే ముందుగా బయట వ్యాపారులు వచ్చి మంచి రేటు ఇచ్చి పంట కొనుగోలు చేయడంతో ప్రభుత్వానికి సేకరించే అవకాశం రాలేదు. దీనిని కూడా ఈనాడు వక్రీకరించింది.

➢ ధాన్యం సేకరణలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వమే కళ్లాల్లోని ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తోంది. అక్కడ కస్టమ్ మిల్లింగ్ చేసిన తర్వాత బియ్యాన్ని బఫర్ గొడౌన్లు, మండల నిల్వ కేంద్రాలకు తరలించాలి. వీటిన్నింటికీ ప్రతి స్టేజీలో వేర్వేరు రవాణా వ్యవస్థలు ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ ప్రాంతాల్లో సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని ప్రతిపాదించింది. దానిపై దీనిని ఈనాడు ధాన్యం సేకరణ మిల్లర్లకు అప్పగిస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేస్తోంది.

గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లు ఇలా..

సంవత్సరం	పరిమాణం (లక్షల టన్నులు)	రైతులు (లక్షల్లో)	విలువ (రూ.కోట్లు)
2014-15	40.62	1.17	5,583.03
2015-16	64.72	2.72	9,238.41
2016-17	55.57	5.26	8,261.40
2017-18	59.72	4.96	9,352.26
2018-19 (ఖరీఫ్ మాత్రమే)	44.45	3.81	7,801.81
మొత్తం	265.08	17.92	40,236.91



ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లు


సంవత్సరం	పరిమాణం (లక్షల టన్నులు)	రైతులు (లక్షల్లో)	విలువ (రూ.కోట్లు)
2018-19 (రబీ మాత్రమే)	27.52	1.89	4,838.03
2019-20	82.57	6.75	15,037.12
2020-21	84.56	8.03	15,841.41
2021-22	66.54	8.11	12,943.50
2022-23	49.48	7.98	10,105.92
2023-24 (ఖరీఫ్ ఇప్పటి వరకు)	29.58	4.92	6,465.09
మొత్తం	312.73	35.79	60,393.04



పవన్ తీరుపై కాపుల్లో కాక

విశాఖలో కొణతాలతో ఆయన ఇంటికి వెళ్లి భేటీ..

- భీమవరంలో టీడీపీ నేతల ఇళ్లకు వెళ్లి చర్చలు..
- కానీ, రాజమహేంద్రవరం వచ్చినా ముద్రగడ వైపు కన్నెత్తి చూడని పవన్
- జనసేన అధినేత తీరుపై రగిలిపోతున్న ముద్రగడ అనుచరులు, కాపు సామాజికవర్గం
- చంద్రబాబుతో పవన్ పొత్తుపై వారిలో తీవ్ర అసంతృప్తి
- టీడీపీ అధినేతతో గత అనుభవాలను గుర్తుచేస్తున్న నేతలు



సాక్షి ప్రతినిధి, కాకినాడ: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తీరుపై కాపు సామాజికవర్గం రగిలిపోతోంది. ముఖ్యంగా.. కోస్తా జిల్లాల్లో ఆ సామాజికవర్గంలో బలమైన ముద్ర కలిగిన కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం విషయంలో పవన్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన అనుచరులు మండిపడుతున్నారు. నిజానికి.. వివిధ కారణాలతో ముద్రగడ కాపు ఉద్యమాన్ని విడిచిపెట్టి చాలా కాలం నుంచి ఇంటికే పరిమితమయ్యారు. రాజకీయాలపై ఆసక్తి కూడా లేనట్లుగా ఉంటున్నారు.

ఈ తరుణంలో పవన్ ఆదేశాలతో ఇటీవల తాడేపల్లిగూడెం జనసేన ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్, వరుపుల తమ్మయ్యబాబు తదితరులు కిర్లంపూడిలోని ముద్రగడ ఇంటికి వెళ్లి ఆయనను కలిశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన్ను ఆహ్వానించారు. కానీ, వీరి ప్రతిపాదనను ముద్రగడ సున్నితంగా తిరస్కరించినట్లు ప్రచారం జరిగింది. ఇలా ముద్రగడను జనసేన నేతలు రెండు మూడు దఫాలు కలిశారు. ఆ సందర్భంలో ఫిబ్రవరి 15 తరువాత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా కోనసీమ, రాజమహేంద్రవరం వచ్చినప్పుడు పవన్ నేరుగా కిర్లంపూడి వచ్చి ముద్రగడను కలుస్తారని ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు. దీంతో బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు మాట్లాడి వెళ్లాక కోనసీమ ప్రాంతం నుంచి జనసేన నేతలు వరుసగా ముద్రగడ పద్మనాభాన్ని కలుస్తున్నారు.

కావాలనే ముద్రగడకు దూరంగా పవన్!?

ఈ నేపథ్యంలో.. ఆదివారం రాత్రి పవన్‌కళ్యాణ్ విశాఖలో పర్యటించి కొణతాల రామకృష్ణను ఆయన ఇంటికి వెళ్లి కలిశారు. అక్కడి నుంచి సోమవారం సాయంత్రానికి రాజమహేంద్రవరం వచ్చిన పవన్ ఆ రోజు రాత్రి అక్కడే బసచేశారు. అక్కడ నుంచి మంగళగిరికి మంగళవారం మధ్యాహ్నం వెళ్లారు. అనంతరం బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వెళ్లారు. అక్కడ టీడీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతామహాలక్ష్మి వంటి నేతలను వారి ఇళ్లకు వెళ్లి మరీ పవన్ కలిశారు. అంతమంది ఇళ్లకు వెళ్లిన పవన్.. అటు విశాఖ, ఇటు రాజమహేంద్రవరం వచ్చినా ముద్రగడ వైపు కన్నెత్తి కూడా చూడకుండా వెళ్లిపోవడంపై ఆయన అనుచరగణం, కాపు సామాజికవర్గం మండిపడుతోంది. రాజమహేంద్రవరం నుంచి కిర్లంపూడి మధ్య దూరం కేవలం 50 కిలోమీటర్లే. కానీ, ముద్రగడను కావాలనే పవన్ విస్మరించినట్లుగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముఖం చాటేయడానికి అదే కారణమా?

తొలుత ముద్రగడ ఇంటికి వస్తానన్న పవన్.. ఆ తరువాత ముఖం చాటేయడానికి కాపు నేతలకు వచ్చిన ధర్మసందేహమే ఆయనకు కూడా రావడమే కారణమని అంటున్నారు. ముద్రగడను జనసేన నేతలు కలిసినప్పుడు ఆ పార్టీకి అధికారం షేరింగ్ విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబుతో కుదిరిన ఒప్పందం విషయం చర్చకు వచ్చిందని విశ్వసనీయ సమాచారం. చంద్రబాబును నమ్మి రాజకీయంగా ప్రయాణం చేయడమంటే ఆత్మహత్యా సదృశమే అవుతుందనే అభిప్రాయం కాపు సామాజికవర్గంలో బలంగా ఉంది. ముద్రగడ కూడా ఇదే అభిప్రాయంతో ఉండటంతో ఆ విషయంలో స్పష్టత కోరుతారేమోనన్న భావనతో పవన్ ముఖం చాటేసి ఉంటారనే చర్చ కాపు సామాజికవర్గంలో జోరుగా సాగుతోంది. వాస్తవానికి.. బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం జరిగిన సమయంలో గోదావరి జిల్లాల్లోని కాపులపై చంద్రబాబు సాగించిన అణచివేతను ఆ సామాజికవర్గం ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతోంది. అటువంటి చంద్రబాబుతో పవన్ పొత్తు పెట్టుకోవడంపై గోదావరి జిల్లాల్లోని కాపు సామాజికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. చంద్రబాబు దాష్టీకాన్ని ఉద్యమ సమయంలో స్వయంగా చవిచూసిన ముద్రగడ సైతం.. జనసేన నేతలతో చర్చల సందర్భంగా ఆ రెండు పార్టీల పొత్తుపై సందేహం వ్యక్తం చేయడంతో.. దానికీ సమాధానం చెప్పలేకే పవన్ ముఖం చాటేసి ఉంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, ముద్రగడ ఇంటికి వెళ్లి పవన్ కలవకపోవడానికి తన పార్టనర్ చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడమే కారణమై ఉంటుందని కూడా మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. ముద్రగడ తన రాజకీయ భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అనే ఆసక్తి రాజకీయవర్గాల్లో నెలకొంది.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్

- ఆర్కే మళ్లీ పార్టీలోకి రావడం మంచి పరిణామం
- రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

తాడేపల్లిరూరల్: రాష్ట్రంలోని నిరుపేదలకు సంక్షేమపథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా పట్టాభిషేకం చేద్దామని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని క్రిష్టియన్‌పేట నవోదయకాలనీలో తాడేపల్లి పట్టణ, రూరల్ వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని విజయసాయిరెడ్డి గురువారం రాత్రి ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు ఇక నుంచి ఈ కార్యాలయం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నిత్యం అందుబాటులో ఉండే స్థానికుడు కావాలా... చుట్టంచూపులా వచ్చే పరదేశి కావాలో మీరే నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నివాసముండే వ్యక్తి వల్ల స్థానిక ప్రజలకు అపాయింట్‌మెంట్ దొరికే అవకాశం లేదన్నారు. మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి తిరిగి పార్టీలోకి రావడం శుభ పరిణామమని అభిప్రాయపడ్డారు. గతంలో ఆర్కేకి ఎలా సహకరించి గెలిపించారో.. అదేవిధంగా సీఎం వైఎస్ జగన్ ఎంపిక చేసే వ్యక్తి విజయానికి కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఇక్కడ చేనేత వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, అది ఎవరనేది త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. ఆళ్ళ రామకృష్ణారెడ్డి లేని కాలంలో నియోజకవర్గ సమన్వయ కర్త గంజి చిరంజీవి అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. తాడేపల్లి, దుగ్గిరాల, మంగళగిరి పార్టీ కార్యాలయాలు ప్రజలందరికి అందుబాటులో ఉంటాయన్నారు. దుగ్గిరాల మండలంలో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, కాలువల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. త్వరలో నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తామని, క్రికెట్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ సమన్వయ కర్త గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అమరా నాగయ్య, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, రూరల్ అధ్యక్షుడు మున్నంగి వివేకానందరెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

సామాన్యులు చట్ట సభలకు: ఆర్.కృష్ణయ్య



క్రోసూరు: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్లమెంట్, రాజ్యసభ, అసెంబ్లీ, నామినేట్ పదవులు ఇచ్చి బడుగుల ఆత్మగౌరవం పెంచిన నేత సీఎం జగన్ అని జాతీయ బీసీ సంఘం నేత, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో గురువారం రాత్రి నిర్వహించిన బీసీ ఆత్మీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా 11 ఎమ్మెల్సీలు, 11 మంత్రి పదవులు ఇచ్చి బీసీల గుండెల్లో నిలిచిపోయారన్నారు. చంద్రబాబు ఎప్పుడూ తన కులం, తన కుటుంబం బాగుండాలనే కోరుకుంటారని తెలిపారు. గ్రామంలో పుట్టిన తాను, తన తాత గొర్రెలు కాసుకునేవారమని, అలాంటి తనను రాజ్యసభకు పంపారని గుర్తుచేశారు.

బీసీలకు పెద్దపీట: మోపిదేవి

ఎంపీ మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ దేశ చరిత్రలో రాజ్యసభకు బడా పారిశ్రామిక వేత్తలు, డబ్బులు ఉన్న వారినే పంపేవారని, కానీ సీఎం జగన్ తనతో పాటు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్, పిల్లిసుభాష్ చంద్రబోస్‌లను పంపి సామాజిక న్యాయానికి అర్థం చెప్పారన్నారు.

మీ స్వార్థానికి జర్నలిస్టులను బలి చేస్తారా?

- రాప్తాడులో ఫొటోగ్రాఫర్‌పై దాడి వెనుక కుట్రకోణం
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి



అనంతపురం ఎడ్యుకేషన్: చంద్రబాబు, లోకేశ్, ఈనాడు రామోజీరావు, ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ-5 సాంబ స్వార్థాలకు జర్నలిస్టులను బలి చేస్తున్నారని రాప్తాడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తోందని, విలేకరులపై దాడులకు తెగబడుతోందంటూ ఈనాడులో వచ్చిన కథనాన్ని ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఖండించారు. అనంతపురంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనాడు, ఏబీఎన్, టీవీ-5 మీడియాను వైఎస్సార్‌సీపీ బ్యాన్‌చేసి ప్రెస్‌మీట్‌లు, మీటింగ్‌లకు రావద్దని స్పష్టంచేసినప్పటికీ ఏకంగా 10 లక్షల మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు వచ్చిన రాప్తాడు 'సిద్ధం' సభకు ఏబీఎన్ లోగో పట్టుకుని శ్రీకృష్ణ అనే ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ ఎందుకొచ్చారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆయనను ఎవరు పంపించారు? దాడి జరుగుతుంటే మరో ఏబీఎన్ ఉద్యోగి అక్కడి నుంచి జారుకోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అలాగే, ఓవైపు దాడి జరుగుతుంటే రక్షించే ప్రయత్నం చేయకుండా వీడియోలు తీయడం వెనుక ఉద్దేశమేమిటో కూడా పోలీసులు వెలికితీయాలన్నారు. నిజానికి.. ప్రభుత్వంపై ఎంత దుర్మార్గంగా, వాస్తవాలను వక్రీకరించి కథనాలు రాస్తున్నా రాష్ట్రంలో ఎక్కడా దాడులు జరగలేదని.. ఈ సభకు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ లోగో పట్టుకుని వెళ్లడం చూస్తుంటే అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

దాడులకు వారే బాధ్యత వహించాలి..

ఇక రాప్తాడులో ఏబీఎన్ ఫొటోగ్రాఫర్‌పై, కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడి జరిగినా అందుకు పూర్తిబాధ్యత వహించాల్సింది చంద్రబాబు, లోకేశ్, ఏబీఎన్ రాధాకృష్ణ, ఈనాడు రామోజీరావు, టీవీ-5 సాంబ మాత్రమేనని తోపుదుర్తి స్పష్టం చేశారు. గతంలో పవన్‌కళ్యాణ్, మోదీని కూడా చాలా దుర్మార్గంగా మాట్లాడారని ప్రకాష్‌రెడ్డి గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్యవాదులని, చాలా సహనం, ఓర్పు కల్గిన వాళ్లని ఆయనన్నారు. తప్పుడు కథనాలు రాస్తూ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని భావిస్తే అది వారి అమాయకత్వమే అవుతుందన్నారు.

జగన్‌కు నీకు పోలికెక్కడ పవన్

- రెండు చోట్ల ఓడిపోయిన నువ్వెక్కడ..151 స్థానాలు సాధించిన జగన్ ఎక్కడ?
- పవన్‌కళ్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ ఇంటలెక్చువల్స్, సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు విజయబాబు ఫైర్



సాక్షి, అమరావతి: 'పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయి నీలా బీరాలు పలుకుతున్న పిరికివాడు కాదు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.151 అసెంబ్లీ, 22 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న ధీరుడు.' అంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ ఇంటలెక్చువల్స్, సిటిజన్స్ ఫోరం (ఏపీఐసీ) అధ్యక్షుడు పి.విజయబాబు విరుచుకుపడ్డారు. సిద్ధం అంటే యుద్ధం అంటామంటున్న పవన్ అసలు తాను ఈ సారి ఎన్నికల్లో ఏ స్థానం నుంచి పోటీ చేయాలనుకుంటున్నాడో ముందు తేల్చుకుని దానికి సిద్ధమవ్వాలని విజయబాబు హితవు పలికారు. విజయవాడలోని ఏపీఐసీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడైనా పవన్‌కళ్యాణ్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, కానీ అతని వ్యాఖ్యలు రాజకీయాలపై అతని అవగాహనా రాహిత్యాన్ని, డొల్లతనాన్ని బయటపెడుతున్నాయని ఎద్దేవా చేశారు. పవన్‌కి అసలు అభివృద్ధి అంటే తెలుసునా అని ఆయన ప్రశ్నించారు. దోచుకుని సింగపూర్‌లో దాచుకోవడమేనా అభివృద్ధి అంటే అని నిలదీశారు. కోవిడ్‌లో రెండేళ్లు మినహాయిస్తే..జగన్ చేసిన అప్పుల శాతం ఎంత, గత ప్రభుత్వంలో టీడీపీ చేసిన అప్పుల శాతం ఎంత అనేది బేరీజు వేసుకుంటే టీడీపీ చేసిన అప్పులే ఎక్కువని సాక్షాత్తూ కాగ్, ఫైనాన్స్‌కమిషన్ రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఆ రిపోర్టులను పవన్‌కళ్యాణ్ చదువుకుంటే మంచిదని, కాపీలు ఆయన వద్ద లేకపోతే తాను పంపుతానని విజయబాబు చెప్పారు. రాష్ట్ర విభజన నాటికి మిగులు రెవెన్యూలో ఉన్న ఏపీ బాబు అధికారంలోకి వచ్చాక పతనమైందన్నారు. జగన్ ప్రమాణ స్వీకారం చేసే నాటికి రాష్ట్ర ఖజానాలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే చంద్రబాబు మిగిల్చారని వివరించారు. బాబు సీఎం కాక ముందు మొత్తం అప్పు రూ.1.53 లక్షల కోట్లు కాగా, ఆయన దిగిపోయే నాటికి దానిని రూ.4.12 లక్షల కోట్లు చేశారని విజయబాబు వెల్లడించారు.

ఎన్ని శక్తులు ఏకమైనా గెలుపు వైఎస్సార్‌సీపీదే

- మళ్లీ సీఎంగా వైఎస్ జగనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు
- కుప్పం నుంచి పారిపోయేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు
- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



సాక్షి, అమరావతి: ఎన్ని శక్తులు ఏకమైనా 2024 ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలోని అన్ని వర్గాలూ వైఎస్ జగన్ వెంటే ఉన్నారు. 'సిద్ధం' సభలకు పోటెత్తుతున్న జనాన్ని చూస్తే.. సీఎం జగన్‌పై ప్రజలకు ఏస్థాయిలో అభిమానముందో అర్థం చేసుకోవచ్చు. అందుకే వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఓటమి ఖాయమని చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి పరోక్షంగా చెప్పేశారు. చంద్రబాబు కుప్పంలో ఘోరంగా ఓడిపోవడం ఖాయమని తెలిసే.. బాబుకు ఇక విశ్రాంతి అవసరమంటూ భువనేశ్వరి అన్నారు. నారా కుటుంబం ఓటమిని ముందే అంగీకరించింది. కుప్పంలో సైతం ఓడిపోతానని తెలిసే.. అక్కడి నుంచి పారిపోయేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఒంటరిగా సీఎం జగన్‌ను ఎదుర్కోలేక టీడీపీ, బీజేపీతో కలిసి వస్తున్నామని పవన్‌కళ్యాణ్ అంటున్నారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేనప్పుడు.. రాజకీయాలు ఎందుకు? అసలు ఏం చూసి ప్రజలు చంద్రబాబుకు, బీజేపీకి, పవన్‌కు ఓటు వేయాలి? 2014లో 650 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేయకుండా చంద్రబాబు కూటమి ప్రజల్ని మోసం చేస్తే.. సీఎం జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. వైఎస్ జగన్ పాలనలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సీఎం జగన్ మంచి చేశారు. అందుకే వచ్చే ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ స్థానాలు.. 25కు 25 లోక్‌సభ స్థానాలు గెలవడమే వైఎస్సార్‌సీపీ టార్గెట్. దేవుడి దయ, ప్రజలందరి దీవెనలతో మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడుతుంది' అని కొరముట్ల శ్రీనివాసులు అన్నారు.

అయినా రామోజీ మారలేదు...

గురివింద
రామోజీ-2

అక్రమ డిపాజిట్లు ఆగలేదు

మార్గదర్శి ఫైనాన్సియర్స్ మూసివేసినా ఆగని ఆర్థిక అక్రమాలు • మార్గదర్శి చిట్‌ఫండ్స్ ముసుగులో అక్రమ డిపాజిట్ల దందా

సాక్షి, అమరావతి : ఈనాడు పత్రికాధిపతిగా శ్రీరంగ నీతులు వల్లించే చెరుకూరి రామోజీరావు.. 'మార్గదర్శి' అధినేతగా యథేచ్ఛగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతుంటారు. చట్టాలను ఎడాపెడా ఉల్లంఘిస్తూ ఆయన సాగించే ఆర్థిక దోపిడీకి ఈనాడు పత్రికను రక్షా కవచంగానే వాడుకుంటున్నారన్నది నగ్న సత్యం. మరోవైపు చంద్రబాబుకు రాజగురువు కాబట్టి తాను చట్టాలకు అతీతమని భావిస్తూ ఉంటారు. పత్రికాధిపతి కాబట్టి ఆయన అక్రమాలను ఎవరూ ప్రశ్నించకూడదని వాదిస్తూ ఉంటారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం చేపట్టిన కఠిన కార్యాచరణతో 'మార్గదర్శి ఫైనాన్సియర్స్'ను మూసివేసుకోవాల్సి వచ్చినా, అక్రమ డిపాజిట్ల దందాను మాత్రం విడిచిపెట్టలేదు. 'మార్గదర్శి చిట్‌ఫండ్స్' పేరిట డిపాజిట్లు యథేచ్ఛగా వసూలు చేస్తూ భారీగా ఆర్థిక అక్రమాలను కొనసాగించారు. కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టం, రాష్ట్ర డిపాజిట్‌దారుల హక్కుల పరిరక్షణ చట్టాలను దర్జాగా ఉల్లంఘిస్తూ అక్రమ డిపాజిట్లు వసూలు చేసి ఆ నిధులను సొంత ప్రయోజనాల కోసం దారి మళ్లించారు. గత ఏడాది స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ, సీఐడీ అధికారులు రాష్ట్రంలోని 38 మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల్లో చేసిన సోదాలతో ఈ ఆర్థిక దోపిడీ ఆధారాలతో సహా బట్టబయలైంది. దాంతో మార్గదర్శి చిట్‌ఫండ్స్ చైర్మన్ చెరుకూరి రామోజీరావు ఏ-1గా, ఆయన పెద్ద కోడలు, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీ చెరుకూరి శైలజ ఏ-2గా, మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచి మేనేజర్లను ఏ-3గా సీఐడీ కేసు నమోదు చేసింది. వారిపై సెక్షన్లు 120 (బి), 409, 420, 477 (ఎ) రెడ్‌విత్ 34 సీఆర్‌సీపీ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజర్లను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. రామోజీరావు, శైలజ కిరణ్‌ను విచారించి కీలక సమాచారాన్ని రాబట్టారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ ముసుగులో రామోజీరావు సాగించిన ఆర్థిక దోపిడీ తీరు ఇదిగో ఇలా ఉంది...



భారీగా అక్రమ డిపాజిట్ల సేకరణ

కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టం-1982, బ్యానింగ్ ఆఫ్ నాన్ రెగ్యులేటెడ్ డిపాజిట్ స్కీమ్స్(బీఎన్‌డీఎస్)-1999 చట్టాలను ఉల్లంఘిస్తూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ ముసుగులో రామోజీరావు యథేచ్ఛగా అక్రమంగా డిపాజిట్లను సేకరించారు. ఆ రెండు చట్టాల ప్రకారం చిట్‌ఫండ్ కంపెనీలు వాటి ఖాతాదారులు, ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించకూడదు. కానీ ఈ చట్టాన్ని రామోజీరావు ఏమాత్రం పట్టించుకోకుండా యథేచ్ఛగా అక్రమ డిపాజిట్లు సేకరించారు. రశీదు రూపంలో డిపాజిట్లు సేకరించారు. యాజమాన్య కోటా టికెట్ల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. చందాదారుల సొమ్మును నిబంధనలకు విరుద్ధంగా రామోజీ సొంత కంపెనీలు, మ్యూచువల్ ఫండ్స్‌లో అక్రమ పెట్టుబడులుగా పెట్టి భారీగా సొంత ఆస్తులు పెంచుకున్నారు.

రశీదుల ముసుగులో అక్రమ డిపాజిట్లే

రశీదులు, భవిష్యత్ చిట్టీలకు ష్యూరిటీల పేరుతో రామోజీరావు అక్రమ డిపాజిట్ల దందా కొనసాగిస్తున్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ సంస్థలో చిట్టీ పాడిన చందాదారులకు వారికి రావాల్సిన సొమ్ములో మొత్తం చెల్లించడంలేదు. అందులో కొంత సొమ్మును సంస్థ వద్ద డిపాజిట్‌గా ఉంచుకుంటోంది. ఆమేరకు ఓ రశీదు ఇస్తోంది. అలా రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు చందాదారుల నుంచి రశీదు రూపంలో డిపాజిట్లు సేకరిస్తోంది. ఆ డిపాజిట్లపై 4 శాతం, 5 శాతం వడ్డీ చెల్లిస్తామని చెబుతోంది. ఏదైనా ఆర్థిక సంస్థ ఖాతాదారుల నగదును దాని వద్ద అట్టిపెట్టుకుని దానిపై వడ్డీ చెల్లిస్తామని లిఖితపూర్వకంగా తెలిపితే దానిని డిపాజిట్‌గానే పరిగణిస్తారు. అలా డిపాజిట్లు సేకరించాలంటే ఆర్‌బీఐ నిబంధనలను అనుసరించాలి. ఆర్‌బీఐ నిబంధన ప్రకారం చిట్‌ఫండ్స్ సంస్థలు డిపాజిట్లు వసూలు చేయకూడదు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ రశీదు ముసుగులో డిపాజిట్లు సేకరిస్తోంది. ఇక చందాదారుల నుంచి ష్యూరిటీ తీసుకోవడానికి కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టం నిర్దేశించిన విధానాలకు విరుద్ధంగా మార్గదర్శి చిట్‌ఫండ్స్ వ్యవహరిస్తోంది. జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల పత్రాలు, బంగారు ఆభరణాలు, లైఫ్ ఇన్స్యూరెన్స్ పత్రాలు, స్థిరాస్తి పత్రాలు గానీ ముగ్గురు వ్యక్తుల హామీ గానీ ష్యూరిటీగా తీసుకోవాలని చట్టం నిర్దేశించింది. అంతే కానీ, చిట్టీ పాట కింద చెల్లించాల్సిన మొత్తంలోనే కొంత ష్యూరిటీగా అట్టిపెట్టుకోడానికి అవకాశం లేదు. కానీ రామోజీరావు తమ చందాదారుల చిట్టీ పాట మొత్తం నుంచి కొంత భాగాన్ని ష్యూరిటీ పేరుతో అట్టిపెట్టుకుంటున్నారు. ఆ పేరుతో అక్రమంగా డిపాజిట్లు వసూలు చేస్తున్నారు.

యాజమాన్య టికెట్ల పేరుతో దందా

యాజమాన్య కోటా పేరుతో చిట్టీ గ్రూపుల్లోని టికెట్ల ముసుగులో రామోజీరావు ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. చిట్‌ఫండ్ కంపెనీలు వేసే చిట్టీలలో నిర్ణీత చందాదారుల సంఖ్య (వీటిని టికెట్స్ అని వ్యవహరిస్తారు)లో కొన్ని ఖాళీగా ఉండిపోతాయి. అలా ఖాళీగా ఉండిపోయే టికెట్స్‌ను ఆ కంపెనీ తీసుకోవాలి. ఆ టికెట్స్‌పై చందాను కంపెనీయే చెల్లించాలి. తరువాత కొత్త చందాదారులు వస్తే వాటితో ఆ టికెట్స్‌ను భర్తీ చేయవచ్చు. చిట్‌ఫండ్ చట్టంలోని సెక్షన్లు 27, 32లలో స్పష్టంగా నిర్దేశించిన ఈ నిబంధనలను రామోజీరావు ఏనాడూ పట్టించుకోలేదు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఏర్పాటు చేసినప్పుడు ప్రతి చిట్టీలోనూ కనీసం ఒకటి నుంచి 50శాతం టికెట్లను సొంతంగా కలిగి ఉంటామని పేర్కొంది. కానీ, తమ పేరుతో ఉన్న టికెట్లపై చందాను ఏనాడూ చెల్లించలేదు. కేవలం ఒక చిట్టీలోని తమ పేరుతో ఉన్న టికెట్లకు చెల్లించాల్సిన మొత్తాన్ని మరో చిట్టీలోని టికెట్లపై డిస్కౌంట్ మొత్తం నుంచి.., మళ్లీ ఆ చిట్టీలోని తమ టికెట్లను మరో చిట్టీలోని డిస్కౌంట్ మొత్తం నుంచి మళ్లించినట్టు రికార్డుల్లో కనికట్టు చేసింది. అంటే సంస్థ పేరిట ఉన్న టికెట్లపై మార్గదర్శి చిట్‌ఫండ్స్ చందా ఏనాడూ చెల్లించలేదు. కేవలం రికార్డుల్లో జంబ్లింగ్ అంటే బుక్ అడ్జస్ట్‌మెంట్స్ ద్వారా చూపించి చందాదారులను మోసం చేసింది. మళ్లీ తమ టికెట్లపై చందా పాట మొత్తాన్ని మాత్రం వసూలు చేసుకుంటోంది. ఆ విధంగా మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఒక్క రూపాయి కూడా చందాగా పెట్టకుండానే భారీగా చందాదారుల సొమ్మును దాని ఖాతాల్లోకి మళ్లించుకుంటోంది.

ఆ ఒక్క బ్యాంకు ఖాతా... రామోజీ దోపిడీకి కేంద్ర బిందువు

బ్యాంకు ఖాతాల నిర్వహణలోనూ రామోజీరావు నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. చిట్‌ఫండ్ సంస్థలు ప్రతి చిట్టీకి ఓ ప్రత్యేక బ్యాంకు ఖాతా నిర్వహించాలి. ఆ చిట్టీకి సంబంధించిన చందాల వసూళ్లు, చెల్లింపులు దాని ద్వారానే జరగాలి. ఇలా ఏ ఏ బ్యాంకు ఖాతాల ద్వారా చిట్టీలు నిర్వహిస్తారో వెల్లడించాలి. ఈ నిబంధనలను మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఉల్లంఘిస్తోంది. అన్ని చిట్టీల చందా మొత్తాలను ఒకే బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. చిట్టీల ఒప్పందాల్లో కేవలం బ్యాంకు పేరునే పేర్కొంటోంది గానీ, బ్యాంకు ఖాతాల నంబర్లు, ఇతర వివరాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తోంది. తద్వారా ఒక బ్యాంకు ఖాతాలో భారీ మొత్తాన్ని పోగేస్తోంది. రామోజీరావు ఇలా చేయడం వెనుక అతి పెద్ద ఆర్థిక కుతంత్రం దాగుంది. నిబంధనల ప్రకారం చిట్టీల బ్యాంకు ఖాతాలపై చిట్‌ఫండ్ సంస్థ బ్రాంచి మేనేజర్ (ఫోర్‌మేన్)కు చెక్ పవర్ ఉండాలి. ఆ మేనేజరే చందాదారులకు చిట్టీ మొత్తాన్ని చెల్లించడంతోపాటు ఆన్‌లైన్ వ్యవహారాలు నిర్వహించాలి. కానీ మార్గదర్శి చిట్‌ఫండ్స్ సంస్థలో ఏ బ్రాంచి మేనేజర్‌కూ చెక్ పవర్ ఇవ్వలేదు. చెక్ పవర్ అంతా ప్రధాన కార్యాలయం వద్దే అట్టిపెట్టారు. రామోజీరావు, శైలజ కిరణ్‌తోపాటు ప్రధాన కార్యాలయంలో ఉన్న కొద్దిమందికే చెక్ పవర్ కల్పించారు.

సొమ్ము చందాదారులది.. సోకు రామోజీది

కేంద్ర చట్టం ప్రకారం చిట్‌ఫండ్ కంపెనీలు చందాదారుల సొమ్మును ఇతర కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టకూడదు. కానీ రామోజీరావు మాత్రం చందాదారుల సొమ్మును సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం అక్రమ పెట్టుబడులుగా మళ్లిస్తున్నారు. తమ కుటుంబ సభ్యులే డైరెక్టర్లుగా ఉన్న ఉషా కిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఉషోదయ ఎంటర్‌ప్రైజస్, మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్-చెన్నై, మార్గదర్శి చిట్స్ (కర్ణాటక) ప్రైవేట్ లిమిటెడ్-బెంగళూరులో అక్రమ పెట్టుబడులుగా తరలించారు. ఆ కంపెనీల్లో ఏకంగా 88.5% వాటా పెట్టుబడిగా పెట్టడం గమనార్హం. దాంతోపాటు ముంబయిలోని పలు మ్యూచువల్ ఫండ్స్‌లో అక్రమ పెట్టుబడులు పెట్టారు. రామోజీరావు సొంతంగా ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా చందాదారుల సొమ్మును అక్రమంగా పెట్టుబడులుగా మళ్లిస్తూ భారీగా అక్రమ ఆదాయాన్ని పొందుతున్నారు.

క్లుప్తంగా...

మా ఫ్లెక్సీల పక్కన ఫ్లెక్సీలు పెట్టడం యుద్ధమా?

- ముందు ఎవరు ఎక్కడ పోటీ చేస్తారో తేల్చుకోండి
- పవన్, చంద్రబాబుపై ఎమ్మెల్యే కొడాలి నాని ఫైర్



గుడివాడ టౌన్: 'మేం ఎన్నికలకు సిద్ధం అని ఫ్లెక్సీలు పెడితే వాటి పక్కన ఫ్లెక్సీలు పెట్టడం యుద్ధమా..? అసలు ముందు ఎవరెవరు కలిసి పోటీ చేస్తారు... ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేస్తుంది... అభ్యర్థులు ఎవరు అనే విషయం తెల్చుకోండి.' అని పవన్‌కళ్యాణ్, చంద్రబాబుపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆగ్రహం వ్యక్తంచేశారు. 'వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు సిద్ధం అంటే... మనం యుద్ధం అందాం...' అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అనడంపై కొడాలి నాని స్పందించారు. కృష్ణా జిల్లా గుడివాడలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ పవన్, చంద్రబాబు, బీజేపీలకు ఎవరు ఎవరితో యుద్ధం చేస్తారో వారికే తెలియదన్నారు. 'పవన్ కళ్యాణ్ ఎక్కడ యుద్ధం చేస్తాడు? ఎన్నిచోట్ల యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు... చంద్రబాబు ఎక్కడ యుద్ధం చేస్తాడు? బీజేపీ ఎక్కడ యుద్ధం చేస్తుంది? అందరూ కలిసి చేస్తారా?' అని ప్రశ్నించారు. 'ముందు ఎవరెక్కడ పోటీ చేస్తున్నారు. జనసేనలో టికెట్‌లు ఎవరికి ఇస్తున్నారు? టీడీపీలో టికెట్‌లు ఎవరికి ఇస్తున్నారు? మధ్యలో బీజేపీ చేరితే వారి పరిస్థితి ఏమిటీ? వీటన్నింటిపై ముందు క్లారిటీ ఇస్తే కనీసం ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు ఒక అవగాహనకు వస్తారు. అంతేగాని మా ఫ్లెక్సీ పక్కన ఫ్లెక్సీ పెడితే అది యుద్ధమవదు..' అని కొడాలి నాని ఎద్దేవా చేశారు.

చంద్రబాబును ఢీకొనేందుకే పెనమలూరు వచ్చా

- పెనమలూరులో అభ్యర్థిని ప్రకటించలేని స్థితిలో టీడీపీ
- రోజుకో పేరు చెబుతున్నారు... ఇప్పుడు చంద్రబాబు వస్తాడంటున్నారు
- మంత్రి జోగి రమేష్



ఉయ్యూరు: టీడీపీ అధినేత చంద్రబాబుపై పోటీ ఉంటుందని తెలిసే తాను పెనమలూరు వచ్చానని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులో గురువారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. పెనమలూరులో అభ్యర్థిని ప్రకటించుకోలేని దీనస్థితిలో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. పూటకో పేరు తెరపైకి తెచ్చుకునే స్థితి దాపురించిందన్నారు. బోడె ప్రసాద్, వసంత కృష్ణప్రసాద్ అంటూ నిన్నటి వరకు చెప్పుకున్న ఆ పార్టీ.. ఇప్పుడు కొత్తగా చంద్రబాబు వస్తున్నాడంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని చెప్పారు. సీఎం జగనన్న పెనమలూరులో చంద్రబాబు పోటీ చేస్తాడని చెప్పి తనను ఇక్కడికి పంపారన్నారు. కుప్పం వదిలి పెనమలూరు పారిపోయి వచ్చినా ప్రజాక్షేత్రంలో బాబుకు ఓటమి ఖాయమని హెచ్చరించారు.

చంద్రబాబు తీరును తప్పుబట్టిన తెలంగాణ హైకోర్టు

ప్రభుత్వంలోనే దోషులు

'ఐఎంజీ భారత్'కు బాబు భూ కేటాయింపుల్ని తప్పుబట్టిన ధర్మాసనం

- 2004లో ఆపద్ధర్మ ప్రభుత్వంలోనే జీవోలు విడుదల చేసేసిన చంద్రబాబు
- దీనికి బాధ్యులపై చర్యలెందుకు తీసుకోలేదని ప్రభుత్వాన్ని అడిగిన న్యాయస్థానం
- కంపెనీ ఏర్పాటైన 5 రోజులకే రూ.వేల కోట్ల విలువైన 850 ఎకరాల్ని కట్టబెట్టిన బాబు
- హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన భూకేటాయింపులో అడుగడుగునా అక్రమాలు
- ఏ అంతర్జాతీయ కంపెనీతోనూ సంబంధాల్లేని ఐఎంజీ భారత్ సంస్థ
- 2004లో బాబు ఓటమి... 2006లో కేటాయింపుల రద్దు
- దాన్ని సవాలు చేసిన ఐఎంజీ... నాటి ప్రభుత్వంలోనే దోషులున్నారన్న కోర్టు
- తదుపరి విచారణ ఈ నెల 28కి వాయిదా




సాక్షి, హైదరాబాద్: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 850 ఎకరాలు.. కారుచౌక ధరకు.. అదీ హైదరాబాద్‌లో అత్యంత విలువైన ప్రాంతం గచ్చిబౌలిలో.. ఒక్క రోజులో చకచకా అనుమతులిచ్చేశారు. కంపెనీ ఏర్పాటైన 5 రోజులకే రూ.వేల కోట్ల విలువైన భూమిని అప్పగించేశారు. ఆపద్ధర్మ ప్రభుత్వంగా ఉంటూ 'ఐఎంజీ అకాడెమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంజీబీపీఎల్)'కు 850 ఎకరాలు కేటాయించేలా చంద్రబాబు సర్కారు అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకుంది. వెంటనే 400 ఎకరాలను సేల్‌డీడ్ ద్వారా ధారాదత్తం చేసేసింది. క్రీడా మౌలిక వసతుల కల్పన కోసం అంటూ 2004లో నాటి చంద్రబాబు నాయుడి ఆపద్ధర్మ సర్కారు చేసిన నిర్వాకంలో... ప్రభుత్వ పెద్దల తీరును తెలంగాణ హైకోర్టు తప్పుబట్టింది. ఏకపక్షంగా అంత భూమిని అప్పగించడంలో ప్రభుత్వంలోనూ దోషులున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 2006లో ఆ సేల్‌డీడ్‌ను రద్దు చేయటాన్ని కోర్టు ప్రస్తావిస్తూ... భూములను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం దీనికి కారకులైన అధికారులు, నాయకులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. నాడు ప్రభుత్వం భూముల కేటాయింపును రద్దు చేయటాన్ని సవాలు చేస్తూ 2006లో బిల్లీరావు వేసిన పిటిషన్, ఇతర పిటిషన్లపై గురువారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటితో కూడిన ధర్మాసనం విచారణ జరిపిన సందర్భంగా పై వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి సుదీర్ఘ వాదనలు వినిపించారు.

5 రోజులకే 850 ఎకరాలు...

ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'ఐఎంజీ అకాడెమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రాష్ట్ర(చంద్రబాబు) ప్రభుత్వం 2003 ఆగస్టు 9న 850 ఎకరాలు కేటాయించేలా ఎంవోయూ కుదుర్చుకుంది. విచిత్రమేంటంటే.. అంతకు కేవలం 5 రోజుల ముందే 2003, ఆగస్టు 5వ తేదీనే ఆ కంపెనీ ఏర్పాటైంది. అలాంటి కంపెనీకి ఎలాంటి టెండర్లు, బిడ్డింగ్ లేకుండా బంజారాహిల్స్ నుంచి శిల్పారామం మార్గంలోని మాదాపూర్ పరిధిలోకి వచ్చే రూ.వేల కోట్ల విలువైన ప్రజల భూమిని చంద్రబాబు ప్రభుత్వం స్వల్ప ధరకు అప్పగించింది. యువజన, సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శితోపాటు నాటి ముఖ్యమంత్రి(చంద్రబాబు)తో కలిపి 6 దశల ఐఎంజీబీ ఒప్పందానికి ఆగమేఘాల మీద ఒక్కరోజులోనే అన్ని అనుమతులు జారీ చేశారు. 2003, నవంబర్ 14న అప్పటి ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు అసెంబ్లీని గవర్నర్ రద్దు చేయడం గమనార్హం (అంటే.. అసెంబ్లీ రద్దుకు 3 నెలల ముందు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు). 2004, ఫిబ్రవరి 10న 400 ఎకరాల భూమిని ఐఎంజీబీకి అప్పగిస్తూ సేల్ డీడ్ చేశారు. అయితే ఏ అంతర్జాతీయ సంస్థతో సంబంధం లేని ఐఎంజీ భారత్‌కు రూ.వేల కోట్ల భూముల అప్పగింతపై రాష్ట్ర ప్రభుత్వం 2006లో కమిటీ నియమించింది. ఆ కమిటీ నివేదిక మేరకు ఐఎంజీ భారత్‌తో ఎంవోయూను, సేల్‌డీడ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది' అని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం... తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

యూజ్‌లెస్ ఫెలో.. గెటవుట్!

సీనియర్ నేత, మాజీ మంత్రి గంటాపై చంద్రబాబు అసహనం



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: ఉత్తరాంధ్ర రాజకీయాల్లో సీనియర్‌గా చెలామణి అవుతున్న టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి చేతిలో ఘోరమైన అవమానం జరిగినట్లు తెలియవచ్చింది. గంటాను ఈసారి విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలో మంత్రి బొత్స సత్యనారాయణపై పోటీ చేయించాలని చంద్రబాబు నాయుడు ఎత్తు వేయగా... తనకు ఓడిపోయే సీటిచ్చి పొమ్మన లేక పొగ పెడుతున్నారని గ్రహించిన గంటా దీన్ని బాహటంగానే వ్యతిరేకిస్తున్నారు. తనను విశాఖ జిల్లా నుంచి పంపేయాలని చూస్తున్నారని, అలాంటిదేమీ కుదరదని బయటక్కూడా చెప్పారు. ఇదే విషయంలో ఆయనకు, పార్టీ అధినేత చంద్రబాబుకు తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగి, మాటా మాటా పెరగడంతో 'యూజ్‌లెస్ ఫెలో.. గెటవుట్' అంటూ గంటాపై చంద్రబాబు తీవ్రంగా విరుచుకుపడ్డారని తెలిసింది. అవమానాన్ని భరించలేని గంటా... మారు మాట్లాడకుండా అక్కడి నుంచి వచ్చేశారని, ఇంతటి అవమానం జరిగాక ఇక ఆ పార్టీలో కొనసాగటమెలాగంటూ సన్నిహితుల వద్ద వాపోయారని తెలియవచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు... చీపురుపల్లి నియోజకవర్గంలో మంత్రి బొత్స సత్యనారాయణపై పోటీ చేయాలని చంద్రబాబు చేసిన ప్రతిపాదనను గంటా తిరస్కరించారు. అంతదూరం వెళ్లి పోటీ చేయలేనని కరాఖండిగా చెప్పేశారు. 'మనుషులు కాదు.. పార్టీ ముఖ్యం. పార్టీ అధినేతగా చెబుతున్నా... చీపురుపల్లి వెళ్లి పోటీ చేయాల్సిందే' అని బాబు కూడా అంతే స్పష్టంగా చెప్పటంతో... 'నన్ను ఓడించేందుకే కంకణం కట్టుకున్నట్టున్నారు' అని గంటా బిగ్గరగా బదులిచ్చినట్లు తెలిసింది. దీంతో బాబు సహనం కోల్పోయి కొన్ని మాటలనటం... గంటా కూడా ఎదురు తిరగటంతో 'యూజ్‌లెస్ ఫెలో.. గెటవుట్' అంటూ గంటాకు చంద్రబాబు గేటు చూపించారని సమాచారం. అవమానభారంతో బయటకు వచ్చిన గంటా... తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని, తానైతే భీమిలి నుంచే పోటీ చేస్తానని సన్నిహితుల వద్ద చెప్పినట్లు సమాచారం.

జిల్లా వెలుపల ఎప్పుడూ పోటీ చెయ్యలేదు: గంటా

చీపురుపల్లి అసెంబ్లీ స్థానంలో పోటీ చేయాలని టీడీపీ అధిష్టానం తనకు సూచించడం నిజమేనని గంటా శ్రీనివాసరావు అంగీకరించారు. ఆయన గురువారం తన ఇంట్లో విలేకరులతో మాట్లాడారు. 'చీపురుపల్లిలో పోటీపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాక నిర్ణయాన్ని ప్రకటిస్తా. నేను గతంలో చాలా నియోజకవర్గాలు మారినా ఎప్పుడూ జిల్లా దాటలేదు. కాబట్టే చీపురుపల్లిలో పరిస్థితులను సమీక్షించి... నా నిర్ణయాన్ని అధిష్టానానికి చెబుతా' అని గంటా అన్నారు.

ఉద్దేశపూర్వకంగానే లీకులు..!

విశ్వసనీయ సమాచారం మేరకు... వచ్చే ఎన్నికల్లో విశాఖ జిల్లాలో ఎక్కడా సీటు లేదని, విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని గంటాకు టీడీపీ సలహాదారు రాబిన్ శర్మ మొదట చెప్పారు. అయితే, అంతదూరం వెళ్లి తాను పోటీ చేయలేనని గంటా బదులిచ్చారు. దీంతో కొద్దిరోజుల క్రితం అనుకూల మీడియాలో టీడీపీ పెద్దలు చీపురుపల్లి నుంచి గంటా పోటీ చేయనున్నట్టు లీకులిచ్చారు. దీనిపై గంటా తన అనుచరుల వద్ద తీవ్రంగా మండిపడ్డారు. తనను ఓడించేందుకే ఈ కొత్త నాటకానికి తెరతీశారని వాపోయారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల చంద్రబాబుతో గంటా భేటీ అయ్యారు. 'ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కొత్త నియోజకవర్గం నుంచి పోటీ చేసే మీరు.. ఈసారి చీపురుపల్లికి వెళ్లండి' అని బాబు ఆదేశించారు. తాను అక్కడకు వెళ్లి పోటీ చేయలేనని, భీమిలి సీటు కావాలని గంటా కోరారు. దీంతోనే ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది.

ప్రజలు ఛీ కొడతారనే కుప్పానికి బాబు గుడ్‌బై

- కుప్పంలో పోటీచేయలేని వాడు రాష్ట్రంలో ఎలా గెలుస్తాడు?
- ఓడిపోవడం కంటే విశ్రాంతి మంచిదనుకుంటున్న చంద్రబాబు
- చేగువేరా అభిమానినంటూ... ఓట్లు కొని గెలవాలంటున్న పవన్
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం



సత్తెనపల్లి: పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రి పదవిని వెలగబెట్టిన చంద్రబాబు తన సొంత నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయనందున.. రానున్న ఎన్నికల్లో అక్కడి ప్రజలు ఛీ కొడతారనే భయంతోనే పోటీకి దూరంగా ఉంటున్నాడని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కుప్పంలో పోటీ చేయలేని చంద్రబాబు రాష్ట్రంలో తన పార్టీని ఎలా గెలిపిస్తాడని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాటినుంచే తెలుగుదేశం పార్టీ విశ్వాస ఘాతకుల పార్టీగా మారిపోయిందని విమర్శించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు దొంగ ఓట్లతో గెలిచిన చంద్రబాబు.. ఈసారి పారదర్శకంగా జరగబోయే ఎన్నికలను చూసి భయంతోనే విశ్రాంతి తీసుకుంటున్నాడని విమర్శించారు. ఈ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల నాటినుంచే చంద్రబాబు ఓటమికి బీజం పడిందన్నారు. వీటన్నింటిని సమీక్షించుకునే చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కుప్పంలో చంద్రబాబు పోటీ చేయడం లేదని, ఆయన విశ్రాంతి తీసుకుంటాడని, నేను పోటీ చేస్తున్నానని ప్రకటించారన్నారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రబాబు కుప్పం ప్రజలకు కనీసం మంచినీరు కూడా ఇప్పించలేక పోయారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ కుప్పం ప్రజలకు మంచినీరు, బ్రాంచి కెనాల్ ద్వారా సాగునీరు అందించబోతున్నారని వివరించారు. ఇక బాబు పార్టనర్ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ తాను చేగువేరా వారసుడినని, నీతి నిజాయితీగా ఎన్నికల్లో పాల్గొనే వాడినని, జీరో బడ్జెట్‌తో ఎన్నికలు చేయాలని చెప్పి.. నేడు ఓట్లు కొన్నా పరవాలేదనే స్థాయికి ఎందుకు దిగజారిపోయాడో చెప్పాలన్నారు. బీజేపీతో పొత్తులో ఉండి వారికి చెప్పకుండా.. జైలులో ఉన్న చంద్రబాబును కలిసి బయటకు వచ్చి పొత్తు ప్రకటిస్తే ఏ పార్టీ నాయకులైనా చీవాట్లు పెట్టక ఎలా ఉంటారని విమర్శించారు. సత్తెనపల్లిలో తనపై, నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌పై పోటీ చేస్తున్న వ్యక్తులు పార్టీలు మారిన విశ్వాస ఘాతకులన్నారు.

కులోన్మాదుల ఆట కట్టిస్తాం

1,243వ రోజు రిలే దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నేతల హెచ్చరిక



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నాయకులు

తాడికొండ: ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలనుకునే బాబు అండ్‌ కో కులోన్మాదుల ఆటలు కట్టిస్తామని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 1,243వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 54 వేల మంది పేదలకు ఇళ్లు అందకుండా బాబు అండ్ కో కోటరీ అడుగడుగునా అడ్డు తగులుతోందన్నారు. చంద్రబాబు బహుజనులను అణగదొక్కినందునే.. వారి తిరస్కారానికి గురై గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడని చెప్పారు. రాష్ట్రంలో 85 శాతం ఓటు బ్యాంకు ఉన్న బహుజనులకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క రూపాయి అవినీతి లేకుండా అర్హతే ప్రామాణికంగా తమ ఖాతాల్లోకి సంక్షేమ పథకాల నగదు వచ్చి పడిందని, మళ్లీ ఆయనను గెలిపించి తమ సత్తా చూపిస్తామని స్పష్టంచేశారు. నాయకులు మాదిగాని గురునాథం, బూదాల సలోమి, కొమరవల్లి కిషోర్‌బాబు, బూదాల సౌమ్య, పులి దాసు, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజు, బట్టు రవి, బొలిమేర సామ్యేలు, పల్లె బాబు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టండి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



సాక్షి, అమరావతి/ఏలూరు(టూటౌన్): రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి పట్టం కట్టాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ 'పల్లెకి పోదాం' కార్యక్రమంలో భాగంగా మా పార్టీ నాయకులు గ్రామాలకు వెళ్లి.. ప్రజలతో మమేకమై రాష్ట్రానికి ప్రధాని మోదీ చేసిన సేవలను వివరించారని చెప్పారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం అనేది గొప్ప కార్యక్రమమన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏవీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో పొత్తులపై అగ్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. పొత్తులు లేకపోయినా రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 27 నుంచి 'ప్రజాపోరు' పేరుతో యాత్ర చేపట్టనున్నట్లు పురందేశ్వరి తెలిపారు. కాగా, 'ప్రజాపోరు' యాత్రలో పాల్గొనేందుకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏలూరు రానున్న సందర్భంగా సంబంధిత ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు.

ప్యాచ్‌వర్క్ ఆర్ట్



యంగ్ లుక్ రావాలంటే డ్రెస్సింగ్‌లో ఏమైనా మార్పులు చేయాలనుకునేవారు సింపుల్‌గా ప్యాచ్‌వర్క్ డిజైన్‌ని ఎంచుకుంటే చాలు. క్యాజువల్ నుంచి పార్టీవేర్ వరకు ప్రత్యేకంగా అనిపించే ఈ డ్రెస్ డిజైన్స్ ఫ్యాషన్ వేదికలపైనా కొత్తగా తళుక్కుముంటున్నాయి. రాబోయే వేసవి సీజన్‌కి కంఫర్ట్‌గా కలర్‌ఫుల్‌గా అనిపించేలా ప్యాచ్‌వర్క్‌ని అన్ని రకాల మెటీరియల్‌తోనూ డిజైన్‌వేర్‌గా మార్చేయడం డిజైనర్ల క్రియేటివిటీకి అద్దం పడుతుంది. మోడర్న్ ఆర్ట్‌లో తనదైన కొత్తదనం చూపుతుంది.











హ్యాండ్ ఎంబ్రాయిడరీ

మన దేశంలో ముఖ్యంగా గుజరాతీ, రాజస్థానీ హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసి డ్రెస్సులకు, దుపట్టాలకు ప్యాచ్‌వర్క్‌గా ఉపయోగించడం చూస్తుంటాం. అవి ఖరీదు కూడా ఉంటాయి. సింపుల్‌గా ఉంటూనే స్టైలిష్ లుక్‌తో మెరిపించడానికి ఈ డిజైన్ సాధారణ డ్రెస్సులకూ విస్తరిస్తుంది. మల్టీకలర్ కాంబినేషన్‌లో ఎంచుకున్న మెటీరియల్‌తో కుర్తాలు, టాప్స్, ఇండో-వెస్ట్రన్ డ్రెస్సులకు కొత్తదనం తీసుకువస్తున్నారు డిజైనర్లు.

అతుక్కుపోవాల్సిందే!

వివిధ రంగుల్లో ఉన్న మెటీరియల్‌ను కావల్సిన పద్ధతుల్లో కట్ చేసి, అతుకులతో కొత్త డిజైన్‌ని సృష్టించడమే దీనిలోని టెక్నిక్. అతుకుల డిజైన్‌కి ఎవరి చూపులైనా అతుక్కుపోవాల్సిందే అన్నట్టుగా యువతరాన్ని ఆకట్టుకుంటున్నాయి ప్యాచ్‌వర్క్ డ్రెస్సులు.

లైట్ షేడ్స్

లేత రంగుల కాటన్ మెటీరియల్‌తో ఎంచుకున్న మల్టీకలర్ ప్యాచ్ వర్క్ ఫ్రాక్‌లు, టాప్స్, కుర్తీలు మధ్యవయసువారిని కూడా యంగ్‌లుక్‌తో అట్రాక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

డెనిమ్ స్టైల్

ఏ సీజన్‌కైనా డెనిమ్ వాడకం ఇటీవల బాగా పెరిగిపోయింది. పలచటి డెనిమ్ కూడా మార్కెట్లో అందుబాటులోకి వచ్చింది. కాలానుగుణంగా ఈ మెటీరియల్‌తోనూ వివిధ షేపుల్లో ప్యాచ్ వర్క్ డిజైన్‌తో ఆకట్టుకుంటున్నాయి.

వంటిల్లు

వేసవికి స్వాగతం

ఆరోగ్యం కోసం... ఒక పూట చపాతీ తినడం అలవాటు చేసుకున్నాం. కాలం మారింది... చలిపోయి వేడి పెరుగుతోంది. ఇప్పుడు చపాతీ తింటే మరీ వేడి చేస్తుందో ఏమో! మరి... రెండుసార్లు అన్నం తింటే షుగర్ పెరిగిపోతుంది. ఏం చేద్దాం మరి... ప్రకృతి ఎండలతోపాటు వేడి తగ్గించే కూరగాయలనూ ఇచ్చింది. సొరకాయతో చపాతీ చేద్దాం... పాలు పోసి కూర చేద్దాం. ఖీర్‌ని ఆస్వాదిద్దాం... వెయిట్‌లాస్ జ్యూస్ కూడ. సొరకాయలు కోసినట్లు కోతలు కోయట్లేదు. ఇవి నిజంగా హెల్దీ రెసిపీలే... ట్రై చేయండి.

సొరకాయ చపాతీ



కావలసినవి: సొరకాయ తురుము – రెండు కప్పులు; పచ్చిమిర్చి తరుగు – టీ స్పూన్ ; గోధుమపిండి – రెండున్నర కప్పులు ; గరం మసాలా – అర టీ స్పూన్ ; ఉప్పు – చిటికెడు ; ఇంగువ– చిటికెడు ; నూనె – రెండు టేబుల్ స్పూన్‌లు. **తయారీ:** ● వెడల్పుగా ఉన్న పాత్రలో గోధుమపిండి, సొరకాయ తురుము, తరిగిన పచ్చిమిర్చి, గరం మసాలా పొడి, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. మొదట తేమ సరిపోదనిపించినప్పటికీ సొరకాయలో నీరు వదిలేకొద్దీ సరిపోతుంది. పది నిమిషాల సేపు పక్కన ఉంచితే నీరు బయటకు వస్తుంది. నీరు వదిలిన తర్వాత పిండిని కలిపి చూసుకుని అప్పటికీ పొడిగా అనిపిస్తే కొద్దిగా నీటిని చిలకరించుకుని మిశ్రమం మొత్తాన్ని చపాతీ పిండిలా చేసుకుని వస్త్రాన్ని కప్పి పావు గంట సేపు పక్కన ఉంచాలి ● పిండిని పెద్ద నిమ్మకాయంత గోళీలు చేసుకుని చపాతీల్లా వత్తుకుని పెనం వేడి చేసి నూనె వేస్తూ చపాతీని రెండు వైపులా కాల్చాలి. **గమనిక:** చపాతీ వత్తేటప్పుడు పిండి జారుడుగా ఉన్నట్లనిపిస్తే పొడి పిండి చల్లుకుని బాగా కలిసే వరకు మర్దనా చేసి అప్పుడు చపాతీ చేసుకోవాలి. సొరకాయ చపాతీ సాధారణ గోధుమ పిండి చపాతీలా సమంగా ఒకే మందంలో రావడం కష్టం. మరీ పలుచగా కూడా వత్తకూడదు. కొంచెం మందంగానే ఉండాలి. వేడిగా తింటే మృదువుగా, రుచిగా ఉంటాయి. వేసవిలో చపాతీలు తింటే వేడి చేస్తుందని భయపడేవాళ్లు సొరకాయ చపాతీ ప్రయత్నించవచ్చు.

★★★

సొరకాయ పాలు కూర



కావలసినవి: సొరకాయ ముక్కలు – 3 కప్పులు ; ఉల్లిపాయ – 1 (తరగాలి) ; పచ్చిమిర్చి – 3 (చీరాలి) ; ఉప్పు – అర టీ స్పూన్ లేదా రుచిని బట్టి ; పాలు – కప్పు (కాచినవి) ; కరివేపాకు – 2 రెమ్మలు ; పసుపు – అర టీ స్పూన్ ; కొత్తిమీర తరుగు – ఒక టేబుల్ స్పూన్ ; ఎండు మిర్చి – 2 ; పచ్చి శనగపప్పు – 2 టీ స్పూన్‌లు ; మినప్పప్పు – టీ స్పూన్ ; ఆవాలు – అర టీ స్పూన్ ; వెల్లుల్లి – 2 రేకలు (తరగాలి) ; నూనె – టేబుల్ స్పూన్. **తయారీ:** ● స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేసి ఆవాలు వేయాలి. అవి వేగాక ఒకదాని తర్వాత ఒకటిగా ఎండుమిర్చి, మినప్పప్పు, శనగపప్పు, పచ్చిమిర్చి, కరివేపాకు వేయాలి. ఇప్పుడు ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేగిన తర్వాత సొరకాయ ముక్కలు వేయాలి. ఇవి వేడెక్కేటప్పుడు అందులో పసుపు, ఉప్పు వేసి కలిపి అందులో పావు కప్పు నీటిని పోసి పదిహేను నిమిషాల సేపు ఉడికించాలి. సొరకాయ ముక్కను నొక్కి చూసి ఉడికిన తర్వాత అందులో పాలు పోసి కలిపి, కొత్తిమీర, వెల్లుల్లి తరుగు చల్లి దించేయాలి. పాలు పోసిన తర్వాత ఎక్కువ సేపు మంట మీద ఉంచితే పాలు విరిగిపోతాయి. వెంటనే దించేస్తే గ్రేవీ రుచిగా ఉంటుంది. వెల్లుల్లిని ఇష్టపడని వాళ్లు మినహాయించుకోవచ్చు. ఈ కర్రీ అన్నం, చపాతీ, పూరీల్లోకి బాగుంటుంది.

★★★

లౌకీ కీ ఖీర్



కావలసినవి: సొరకాయ తురుము – 200 గ్రాములు ; నెయ్యి – టేబుల్ స్పూన్ ; వెన్న తీయని పాలు– రెండున్నర కప్పులు ; కుంకుమ పువ్వు – చిటికెడు ; చక్కెర – 5 టేబుల్ స్పూన్‌లు (రుచిని బట్టి మార్చుకోవచ్చు) ; యాలకుల పొడి– అర టీ స్పూన్ ; జీడిపప్పు – 20 పలుకులు, బాదం, పిస్తా – 20 పలుకులు. **తయారీ:** ● అరకప్పు పాలలో కుంకుమ పువ్వు వేసి పక్కన ఉంచాలి ● స్టవ్ మీద మందపాటి పాత్రను పెట్టి నెయ్యి వేడి చేసి అందులో జీడిపప్పు వేయించి తీసి పక్కన పెట్టాలి ● సొరకాయను కడిగి చెక్కు తీసి తురమాలి. స్టవ్ మీద జీడిపప్పు వేయించగా మిగిలిన నెయ్యిలో సొరకాయ తురుము వేసి చిన్న మంట మీద దోరగా వేయించాలి. తురుము కొంచెం మగ్గిన తర్వాత మంట మీడియంలో పెట్టి గరిటతో కలుపుతూ నాలుగైదు నిమిషాల సేపు వేయించాలి. సొరకాయ తురుము రంగు మారిన తర్వాత అందులో పాలు పోసి కలిపి ఉడికించాలి. పాలు చిక్కబడేటప్పుడు మంట తగ్గించి అడుగుకు అంటుకోకుండా గరిటెతో కలుపుతూ ఉడికించాలి. ఇలా నాలుగు నిమిషాల సేపు ఉడికిన తర్వాత కుంకుమ పువ్వు కలిపిన పాలను పోసి కలిపి పది నిమిషాల సేపు ఉడికించాలి. పాలు చిక్కబడి పరిమాణం తగ్గిన తర్వాత అందులో చక్కెర వేసి కలపాలి. చక్కెర కరిగిన తర్వాత మిశ్రమం కొంత జారుడుగా మారుతుంది. ఇప్పుడు యాలకుల పొడి, జీడిపప్పు వేసి కలిపి దించేయాలి. లౌకీ కీ ఖీర్ రెడీ. అంటే తెలుగులో సొరకాయ పాయసం. ఈ ఖీర్‌ని వేడివేడిగా సర్వ్ చేయవచ్చు. ఒక మోస్తరు వేడితోనూ తినవచ్చు. చల్లగా ఇష్టపడేవాళ్లు ఐదారు గంటల సేపు ఫ్రిజ్‌లో పెట్టుకుని తినవచ్చు.

గమనిక : ● పాయసం వేడి తగ్గేకొద్దీ చిక్కబడుతూ ఉంటుంది. కాబట్టి స్టవ్ మీద నుంచి దించేటప్పుడు పలుచగా ఉందనే ఆందోళన అక్కర లేదు. దగ్గరయ్యే వరకు ఉడికించే ప్రయత్నం చేయకూడదు ఇష్టమైన వాళ్లు ఇందులో గులాబీ రేకులు కూడా వేసుకోవచ్చు.

బాటిల్ గార్డ్ జ్యూస్




కావలసినవి: సొరకాయ ముక్కలు – కప్పు ; దాల్చిన చెక్క – అర టీ స్పూన్ ; నిమ్మరసం– టీ స్పూన్ ; బ్లాక్ సాల్ట్ – చిటికెడు పుదీనా – నాలుగు ఆకులు

తయారీ: ● సొరకాయను చెక్కు తీసి తరగాలి. ఆ ముక్కలను జ్యూస్ బ్లెండర్‌లో వేసి రసాన్ని గ్లాసులో పోసి అందులో దాల్చినచెక్క పొడి, నిమ్మరసం, బ్లాక్‌సాల్ట్, పుదీనా కలిపి తాగాలి. ఈ జ్యూస్‌ని నాలుగు వారాలపాటు రోజూ ఒక గ్లాసు తాగితే బరువు తగ్గడంతోపాటు కొలెస్ట్రాల్, షుగర్ లెవెల్స్ కూడా తగ్గుతాయి.

పేరెంటింగ్

తిట్టడం సులభం ఫలితం అనూహ్యం

ఇంటికి రెండు గంటలు ఆలస్యంగా వచ్చిన టీనేజ్ కుమారుణ్ణి తల్లిదండ్రులు మందలిస్తే ఆ కుర్రవాడు ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో జరిగిన తాజా ఘటన ఇది. తల్లిదండ్రులు పిల్లల నడవడికను సరి చేయాలని ఆందోళన చెందడం మంచిదే కాని పిల్లల వయసును దృష్టిలో పెట్టుకుని వారి పొరపాట్లకు కారణాలను తెలుసుకోకుండా వారు చెప్పేది అర్థం చేసుకోకుండా తిడితే అసలుకే ప్రమాదం వస్తుంది. టీనేజ్ పిల్లలతో తల్లిదండ్రులు ఎలా వ్యవహరించాలి?



ఇంటర్ చదివే కుర్రాడు కాలేజ్ అయిపోయాక రెండు గంటల ఆలస్యంగా ఇంటికొచ్చాడు.

తల్లిదండ్రుల ఆలోచన: వీడు టైమ్ వేస్ట్ చేస్తున్నాడు. ఏ పనికిమాలిన బ్యాచ్‌తోనో తిరుగుతున్నాడు. ఏదో సినిమాకు వెళ్లి ఉంటాడు. ఇలా అయితే వీడు ర్యాంక్ తెచ్చుకున్నట్టే. వీడు ఎన్నిసార్లు చెప్పినా మారడం లేదు. ఇవాళ వీడికి బాగా పడాలి.

కుర్రాడి ఆలోచనలు: ఉదయం నుంచి సాయంత్రం వరకూ క్లాసులు చాలా స్ట్రెస్‌గా ఉంటున్నాయి. కొంచెం కూడా రిలాక్స్ అవడానికి లేదు. మా బ్యాచ్ అంతా కాసేపు బేకరీకి వెళ్దామంటున్నారు. నేను వెళ్లకపోతే వాళ్లు నన్ను ఐసొలేట్ చేస్తారు. అలుగుతారు. బ్యాచ్ నుంచి కట్ చేస్తారు. అందరూ వెళుతుంటే నేనెందుకు వెళ్లకూడదు. వెళ్లి ఇంటికి వెళతా.

రెండు వెర్షన్‌లు సరైనవే. కాని ఒక వెర్షన్ వారికి ఆధిపత్యం ఉంటుంది. మరో పక్షం వారికి ఆందోళన ఉంటుంది. తల్లిదండ్రులు ఇంటి యజమానులు. కుర్రాడికి కూడా యజమానులు. వారు యజమానులు కాకుండా తల్లిదండ్రులు ఎప్పుడవుతారంటే ఆ కుర్రాడు ఏదీ దాచకుండా తల్లిదండ్రులకు చెప్పినప్పుడు. చెప్పుకునే వాతావరణం ఉన్నప్పుడు. దానిని అర్థం చేసుకుని ఎంతవరకు అలా చేయాలో అంత వరకూ అలా చేయగలిగినప్పుడు.

పై సందర్భంలో ఆ కుర్రాడు 'మా బ్యాచ్ అంతా బేకరీకి వెళ్దామంటున్నారు' అని కాల్ చేస్తే తల్లిదండ్రులు 'సరే.. వెళ్లు. కాని దాని వల్ల నీ టైమ్ వేస్ట్ అవుతుంది. అలాగని వెళ్లకపోతే బాగుండదు. ఒక గంట సేపు ఉండి వచ్చెయ్' అనగలిగితే ఆ కుర్రాడు 45 నిమిషాలే ఉండి వచ్చే అవకాశం ఉంది.

కాని తిడతారనే భయంతో చెప్పకుండా, లేట్‌గా ఇంటికొచ్చినప్పుడు... తల్లిదండ్రులు ముందు వెనుకా చూడకుండా చెడామడా తిడితే ఆ చిన్న హృదయం ఎంత ఇబ్బంది పడుతుంది? సెన్సిటివ్ పిల్లలు అయితే అఘాయిత్యానికి పాల్పడితే?

అంగీకరించాలి: టీనేజ్‌లోకి వచ్చిన పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రస్తుత స్థితిని అంగీకరించాలి మొదట. తమ టీనేజ్ కాలానికి ఇప్పటి టీనేజ్ కాలానికి కాలం చాలా మారిపోయి ఉంటుందని గ్రహించాలి. తమలాగే తమ పిల్లలు ఉండాలనుకుంటే అది కాలానికి విరుద్ధం. ఈ కాలంలో పిల్లలు ఎలా ఉండాలనుకుంటారో అలా ఉంటారు. అందులో ఏ మేరకు చెడు ఉందో చూసి దానిని పరిహరించడానికి మాత్రమే తల్లిదండ్రులు ప్రయత్నించాలి.

పిల్లలకు సవాళ్లు: మీ పిల్లలు మీకు సమస్య సృష్టిస్తున్నారా? లేదా మీరు మీ పిల్లలకు సమస్య సృష్టించారా? మీ పిల్లలు వారికి ఇష్టమైన కోర్సు చదివేలా చూశారా? వారు యావరేజ్ స్టూడెంట్ అయినా ఫస్ట్ ర్యాంక్ రావాలని వెంట పడుతున్నారా? వారి జ్ఞాపకశక్తి పరీక్షలకు వీలుగా ఉందా? వారికి అన్ని సబ్జెక్టులు అర్థం అవుతున్నాయా? వారికి పరీక్షల వొత్తిడి ఎలా ఉంది? వారికి ఏ మాత్రమైన ఆహ్లాదం అందుతోంది? ఇవన్నీ గమనించకుండా పిల్లలు మరబొమ్మల్లా ఎప్పుడూ చెప్పినట్టల్లా వింటూ కేవలం పుస్తకాలు మాత్రమే పట్టుకుని కూచోవాలని ఆశిస్తే ఆ పిల్లలకు ఉక్కిరిబిక్కిరి ఎదురవుతుంది. దాని నుంచి బయటపడాలని తల్లిదండ్రులకు తెలియకుండా దొంగపద్ధతులకు దిగుతారు. అది తల్లిదండ్రులకు ఇంకా తప్పుగా కనిపిస్తుంది. వారు తప్పు చేసేలా చేసింది తల్లిదండ్రులే మరి.

పనిష్మెంట్ వద్దు ఇన్‌స్పిరేషన్ ముఖ్యం: పిల్లలు టీనేజ్‌లోకి వచ్చాక మానసికంగా, శారీరకంగా ఒక ట్రాన్స్‌ఫర్‌మేషన్‌లో ఉంటారు. ఆ సమయంలో వారు ఫోకస్ పెట్టి చదవాలని అనుకున్నా కొన్ని డిస్ట్రాక్షన్‌లు ఉంటాయి. అంతేగాక ఈ సమయంలో వారు ఎన్నో సందేహాలతో ప్రవర్తనకు సంబంధించి సంశయాలతో ఉంటారు. తల్లిదండ్రులు ఎంతో సన్నిహితంగా ఉంటూ వారితో సంభాషిస్తూ 'ఏదైనా మాతో చెప్పి చేయండి' అనే విధంగా మాట్లాడితే చాలా సమస్యలు తీరుతాయి. చదువు పట్ల, ప్రవర్తన పట్ల వారిని తల్లిదండ్రులు ఇన్‌స్పయిర్ చేసేలా ఉండాలి తప్ప పనిష్మెంట్ చేసేలా ఉండకూడదు. తిట్టడం, కొట్టడం అనేవి కాదు చేయాల్సింది. బుజ్జగించడం, బతిమాలడం కూడా కాదు. కేవలం స్నేహంగా గైడ్ చేయడం. వారి వల్ల జరిగే తప్పులను, పొరపాట్లను జడ్జ్ చేయకుండా వారి వైపు నుంచి ఆలోచించి వారికి అర్థమయ్యేలా సరి చేయడం.

టీనేజ్‌లో ఉన్న పిల్లలకు పెద్దవాళ్లు చెప్పేది అర్థమవ్వాలంటే వారు పెద్దవాళ్లంత వయసుకు చేరాలి. కాబట్టి తల్లిదండ్రులే పిల్లల వయసుకు దిగి పిల్లలతో వ్యవహరించడం ఇరుపక్షాలకు శ్రేయస్కరం.

యువర్స్

రామలక్ష్మణ విజయం



రామన్, లక్ష్మణన్
'బ్యాక్ యార్డ్ క్రియేటర్స్' ఫౌండర్స్

పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న వారి కోసం తక్కువ ధరలో, సౌకర్యవంతమైన ఇయర్ ఇంప్లాంట్‌ను డెవలప్ చేశారు మదురైకి చెందిన ట్విన్స్ రామన్, లక్ష్మణన్. బోయింగ్ ఇండియా (బెంగళూరు) బోయింగ్ యూనివర్శిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ అండ్ డెవలప్‌మెంట్(బిల్డ్) గ్రాంట్ పొందిన వారిలో రామన్, లక్షణన్ ఒకరు...

పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న అమ్మాయికి తల్లిదండ్రులు వైద్యం చేయించాలనుకున్నారు. తమ ఆస్తిని అమ్మగా వచ్చిన డబ్బుతో కూతురికి నెల రోజులు మాత్రమే వైద్యం చేయించగలిగారు. ఈ విషయం రామ్, లక్షణ్ సోదరులకు తెలిసింది. ఈ ట్విన్స్ మదురైలోని ఒక కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ చదువుతున్నారు. స్క్రాప్ మెటీరియల్‌తో వెంటిలేటర్‌ను తయారుచేయాలని ప్రయత్నిస్తున్న సోదరులు అమ్మాయి విషయం తెలిసిన తరువాత ఇయర్ ఇంప్లాంట్‌ను డెవలప్ చేయాలని నిర్ణయించుకున్నారు.

పుట్టుకతో వచ్చే వినికిడి లోపానికి చికిత్స చేయడానికి నాన్-ఇన్వేసివ్ హియరింగ్ ఇంప్లాంట్ డెవలప్ చేయడంలో విజయం సాధించారు.

సంప్రదాయ ఇంప్లాంట్‌లతో పోల్చితే దీని ధర తక్కువ. ఫస్ట్ ప్రోటోటైప్‌ను తమ పెరట్లో(బ్యాక్ యార్డ్)లో క్రియేట్ చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తమ వేంచర్‌కు 'బ్యాక్‌యార్డ్ క్రియేటర్స్' అని పేరు పెట్టుకున్నారు.

ఖర్చును తగ్గించడంతో పాటు సౌకర్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇంప్లాంట్ ఇది.

బోయింగ్ యూనివర్శిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ అండ్ డెవలప్‌మెంట్ (బిల్డ్-బెంగళూరు) గ్రాంట్ పొందిన విజేతల్లో రామ్,లక్ష్మణన్‌లు ఉన్నారు. చెవి వెనుక భాగంలో ఉంచే ఈ పరికరం విద్యుత్ తరంగాలను విడుదల చేసి నరాలను తాకి ఉత్తేజపరుస్తుంది. ఎలాంటి అసౌకర్యం లేకుండా వినడానికి సహాయపడుతుంది.

'మాగ్నటిక్ ఇంప్లాంట్‌కు ఉండే పరిమితులు మా డివైజ్‌లో ఉండవు' అంటున్నాడు రామన్.

మన దేశంలో ప్రారంభ దశ స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి 2019లో 'బిల్డ్'ను ప్రారంభించారు. కస్టమర్ సెగ్మెంటేషన్ గురించి ఎంత బాగా ఆలోచించారు....మొదలైన విషయాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ఈ ఏడాది 1200 ఐడియాలు వచ్చాయి. 'గ్రాంట్' మొదలైనప్పటి నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఐడియాలు రావడం ఇదే మొదటి సారి. ఒక్కో స్టార్టప్‌కు పది లక్షల రూపాయలు ఇస్తారు.

రామన్, లక్ష్మణన్‌లతో పాటు ప్రతీష్ కుందు (గ్రీన్ ఎనర్జీ ఫర్ ఏవియేషన్ సెక్టార్), ఐశ్వర్య కర్నాటకి, పరీక్షిత్ మిలింద్ సోహోని-ముంబై (గ్లోవట్రిక్స్-సైన్‌లాంగ్వేజ్‌ను స్పీచ్ అండ్ టెక్స్ట్‌లోకి ట్రాన్స్‌లేట్ చేసే పరికరం),

సత్యవ్రత శతపథి-ఒడిషా (బన్యీ ఏరో), దేవేంద్ర ప్రధాన్, బిశ్వజిత్ (సిటీపీఎల్-భువనేశ్వర్)లు 'బిల్డ్' గ్రాంట్‌కు ఎంపికైన వారిలో ఉన్నారు.

అండర్ వాటర్ రోబోటిక్స్




దేవేంద్ర ప్రధాన్, బిస్వజిత్

మన దేశంలో డ్యామ్‌లు, బ్రిడ్జీలు... మొదలైన వాటికి సంబంధించిన అండర్‌వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ఇన్‌స్పెక్షన్, ఆపరేషన్ అనేది సవాలుగా మారింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలాలో చదువుకున్న దేవేంద్ర ప్రధాన్, బిశ్వజిత్ ఈ సమస్యకు పరిష్కారం కనుకొన్నారు.

అండర్ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పర్యవేక్షణను వేగవంతం, సురక్షితం చేయాలనే లక్ష్యంతో 'సిటీపీఎల్' కంపెనీ స్థాపించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, ఏఐ-బేస్డ్ టెక్నాలజీతో అటానమస్ అండర్‌వాటర్ వెహికిల్(ఏయూవీ), రిమోట్లీ ఆపరేట్ వెహికిల్ (ఆర్‌వోవీ)ని డెవలప్ చేశారు. 'అండర్‌వాటర్ రోబోటిక్స్‌కు సంబంధించిన రంగంలో మన దేశంలో నాలుగు స్టార్టప్‌లు మాత్రమే ఉన్నాయి. అందులో సిటీపీఎల్ ఒకటి' అంటున్న దేవేంద్ర మెర్సిడెస్ బెంజ్ 'ఆర్ అండ్ డీ' విభాగంలో చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకొని జర్మనీ నుంచి ఇండియాకు వచ్చి బిస్వజిత్‌తో కలిసి సిటీపీఎల్‌ను స్టార్ట్ చేశాడు. మెకట్రోనిక్స్, ఆటోమేషన్ ఇంజనీరింగ్ చేసిన బిశ్వజిత్ స్టార్టప్ కోసం చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకున్నాడు.

● వర్డ్ పవర్



ప్రఫన్‌డిటీ
ఒక సబ్జెక్ట్, అంశానికి సంబంధించిన ఇంటలెక్చువల్ డెప్త్.
ఉదా: హర్ బుక్స్ ఆర్ ఏ మిక్చర్ ఆఫ్ ప్లేఫుల్‌నెస్ అండ్ ప్రఫన్‌డిటీ

పాండర్
ఒక విషయం గురించి నిశితంగా ఆలోచించడం
ఉదా: హీ సీమ్డ్ టు పాండర్ ఫర్ ఏ మూమెంట్

ప్లాకేట్
మాటల ద్వారా లేదా ఇతరత్రా చర్యల ద్వారా ఒకరి కోపాన్ని తగ్గించే ప్రయత్నం.
ఉదా: దే అటెమ్ప్టెడ్ టు ప్లాకేట్ ది స్టూడెంట్స్ విత్ ప్రామిసెస్

● గేమింగ్

వేయి కళ్లతో వేట మొదలైంది...



యాక్షన్ రోల్-ప్లేయింగ్ గేమ్ 'ఫైనల్ ఫాంటసీ 7 రీబర్త్' వచ్చే వారం విడుదల అవుతుంది. ఫైనల్ ఫాంటసీ రీమేక్ (2020)కు సీక్వెల్‌గా వస్తున్న గేమ్ ఇది. 'రియల్-టైమ్ యాక్షన్'తో కూడిన 'స్ట్రాటజిక్ 'రోల్-ప్లేయింగ్' ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి. ప్లేయర్స్ 'క్లౌడ్ స్ట్రైఫ్'ను కంట్రోల్ చేయాల్సి ఉంటుంది.

ఫైనల్ ఫాంటసీ గేమ్‌లలో 'క్లౌడ్' కథానాయకుడు. ఈ ప్రపంచాన్ని జయించాలని లక్ష్యంగా పెట్టుకున్న షిన్రాతో పోరాడడానికి ఎకో-టెర్రరిస్ట్ గ్రూప్‌లో చేరుతాడు.

సిరీస్: ఫైనల్ ఫాంటసీ ఇంజిన్: అన్‌రియల్ ఇంజిన్ 4
ప్లాట్‌ఫామ్: ప్లేస్టేషన్ 5 జానర్: యాక్షన్-రోల్ ప్లేయింగ్ మోడ్: సింగిల్ ప్లేయర్

● మ్యూజిక్ వరల్డ్

స్వరరాగ ఉత్సవం



ఉత్సవి ఝా

స్కూల్ రోజుల నుంచి ఉత్సవి ఝా పాటలు రాయడమే కాదు అడపాదడపా రాసేది కూడా. వెస్టర్న్ వోకల్స్, సెమీ -క్లాసికల్ వోకల్‌లో శిక్షణ పొందింది. 'తొలి పాట విడుదల అయినప్పుడు చాలా భయంగా ఉంటుంది. శ్రోతలు ప్రశంసిస్తారా? తిరస్కరిస్తారా? అనేది ఆ భయం' అంటుంది ఉత్సవి. అయితే ఆమె డెబ్యూ సాంగ్ సూపర్ హిట్ కావడంతో సింగర్‌గా స్పీడ్ పెరిగింది. ఇండిపెంటెంట్ ఆర్టిస్ట్‌గా రాణించడానికి ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి ఎన్నో సవాళ్లను అధిగమించి మ్యూజిక్ వరల్డ్‌లో తనదైన సిగ్నేచర్‌ను క్రియేట్ చేసింది ఉత్సవి. నాన్-కమర్షియల్ మ్యూజిక్‌తో శ్రోతలను మెప్పించడం మరో సవాలు. దీన్ని కూడా అవలీలగా అధిగమించింది.'సాంజ్' సాంగ్ గురించి ప్రస్తావన వచ్చినప్పుడు 'ప్రపంచం పట్ల నాకు ఉన్న ప్రేమను వ్యక్తపరచాలనే కోరిక నుంచి పుట్టిందే సాంజ్. ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో పాడినప్పుడు మంచి స్పందన వచ్చింది. 'సరైన మ్యూజిక్ ప్రొడ్యూసర్‌ని వెతకడంలో ఆలస్యం అయినా సాంజ్‌కు లభించిన స్పందన నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటుంది ఉత్సవి ఝా. ముంబైకి చెందిన ఝా సింగర్-సాంగ్ రైటర్‌గానే కాదు నటనలోనూ మంచి మార్కులు తెచ్చుకుంది.

● టెక్... టాక్



శాంసంగ్ గెలాక్సీ ఏ15 5జీ

సైజ్: 6.50 అంగుళాలు బరువు: 200 గ్రా.
రిజల్యూషన్: 1080× 2340 పిక్సెల్ రిజల్యూషన్
వోఎస్: ఆండ్రాయిడ్ 14
మెమొరీ: 128జీబి 4జీబి ర్యామ్/ 128జీబి 6జీబి ర్యామ్/ 128జీబి 8జీబి ర్యామ్/ 256జీబి 8జీబి ర్యామ్
బ్యాటరీ: 5000 ఎంఏహెచ్
కనెక్టివిటీ: 5జీ హైబ్రిడ్ డ్యూయల్ సిమ్

హువావే మేట్‌బుక్ డీ16 2024



సైజ్: 16 అంగుళాలు
బరువు: 1.72 కేజీలు
రిజల్యూషన్: 1920× 1200 పిక్సెల్స్
వోఎస్: విండోస్ 11
కలర్స్: బ్రైట్‌మూన్ సిల్వర్, స్పేస్ గ్రే
మెమొరీ: 16జీబి ర్యామ్

మీమ్స్ మేకింగ్ కోసం..

మీమ్స్ అంటే యూనివర్సల్ లాంగ్వేజ్. ఐవోఎస్ అండ్ ఆండ్రాయిడ్‌కు పనికి వచ్చే నాలుగు మీమ్ క్రియేటర్ యాప్స్...

జంబోడ్రోయిడ్ మీమ్ జెనరేటర్: ఈ ఫ్రీ యాప్‌లో రెండు వేలకి పైగా హై-క్వాలిటీ మీమ్‌లు ఉన్నాయి. దీనిలో మీమ్స్‌ను కస్టమైజ్ చేయడం సహజంగా జరుగుతుంది. **మెమాటిక్:** హ్యాండీ టెంప్లెట్స్‌తో కూడిన స్ట్రీమ్‌లైన్‌డ్ మీమ్ జెనరేటర్ ఇది. క్లాసిక్ మీమ్ ఫార్మట్‌లకు ప్రీసెట్ లేబొట్లు ఉంటాయి.'జంబోడ్రోయిడ్'లాగా విస్తృతమైన మీమ్ డేటాబేస్ లేదు. మీమ్స్‌తో పాటు ఫోటో కొలాజ్‌ను జెనరేట్ చేస్తుంది మెమాటిక్. **మీమ్స్.కామ్ అండ్ మీమ్స్ మేకర్:** నెక్ట్స్ లెవెల్ హ్యూమర్ కోసం ఇమేజ్, వీడియో మీమ్స్ రెండిటినీ క్రియేట్ చేయడానికి అనుమతిస్తుంది. సౌండ్, ఎఫెక్ట్‌లను యాడ్ చేయవచ్చు. పర్సనల్ ఫోటోలను అప్‌లోడ్ చేయవచ్చు. అప్‌డేటెడ్ మీమ్ టెంప్లెట్లను ఉపయోగించవచ్చు. **మీమ్‌హౌజ్:** తమ మీమ్ డేటాబేస్‌ను ప్రతిరోజూ అప్‌డెట్ చేస్తామని చెబుతుంది మీమ్ హౌజ్. రీమిక్స్‌కు తాజా మెటీరియల్‌ను అందిస్తుంది. ఇతర యాప్‌లలాగే స్వంత చిత్రాలు, టెంప్లెట్లను ఉపయోగించి మీమ్‌లను రూపొందించవచ్చు. ఎక్స్‌పీరియన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ జత చేసే డిఫరెంట్ మోడల్ ఇది.



సినిమా

కళ్లప్పగించి అలా చూస్తూ ఉండిపోయా



● సమంత

సమంత.. పరిచయం అక్కర్లేని పేరు. దక్షిణాదిలోని స్టార్ హీరోయిన్లలో ఒకరిగా తనకంటూ ఎంతో క్రేజ్, ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ బ్యూటీ బాలీవుడ్‌లోనూ రాణిస్తున్నారు. అయితే మయోసైటిస్ వ్యాధి వల్ల ఏడాదిపాటు సినిమాల నుంచి సమంత బ్రేక్ తీసుకున్న సంగతి తెలిసిందే. కానీ, ఆమె సినిమాలకు బ్రేక్ ఇచ్చినా ఎప్పటికప్పుడు తన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ తన క్రేజ్ ఏమాత్రం తగ్గకుండా చూసుకున్నారు సమంత. మయోసైటిస్ వ్యాధి నుంచి కోలుకుంటున్న ఆమె మళ్లీ నటించడానికి సిద్ధం అంటూ ఇటీవల తెలిపిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఇదిలా ఉంటే.. హీరోయిన్ సాయిపల్లవిపై సమంత చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. సాయి పల్లవి హీరోయిన్ కాకముందు పలు డ్యాన్స్ షోలలో పాల్గొన్న సంగతి తెలిసిందే. వాటిలో ఓ షోలో సాయి పల్లవి డ్యాన్స్ చేసిన ఓ ఎపిసోడ్‌కు సమంత జడ్జిగా వ్యవహరించారు. ''సాయిపల్లవి మంచి డ్యాన్సర్ అనే విషయం నాకు తెలుసు. గతంలో తను పాల్గొన్న ఓ డ్యాన్స్ షోకి నేను జడ్జిగా కూడా వెళ్లాను. తను డ్యాన్స్ చేస్తుంటే దృష్టి మరల్చలేక కళ్లప్పగించి అలా చూస్తూ ఉండిపోయాను. తన డ్యాన్స్ అద్భుతం'' అన్నారు. ఇలా తోటి హీరోయిన్‌పై ప్రశంసలు కురిపించిన సమంతపై ఆమె అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభినందిస్తున్నారు. ప్రస్తుతం 'సిటాడెల్' అనే హిందీ వెబ్‌సిరీస్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు సమంత.

జోడీ రిపీట్



● వరుణ్ ధావన్

బాలీవుడ్ మూవీ 'బవాల్' లో(2023) జోడీగా కనపించి ఆడియన్స్‌ను మెప్పించారు హీరో వరుణ్ ధావన్, హీరోయిన్ జాన్వీ కపూర్. తాజాగా ఈ జోడీ రిపీట్ అవుతోంది. బాలీవుడ్‌లో 'ధడక్', 'బద్రీనాథ్ హీ దుల్హనియా' సినిమాలను తెరకెక్కించిన శశాంక్ కేతన్ తాజాగా 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి' అనే కొత్త సినిమాని ప్రకటించారు. ఈ సినిమాలో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా నటించనున్నట్లు గురువారం అధికారిక ప్రకటన వెల్లడైంది. ఈ చిత్రంలో సన్నీగా వరుణ్ ధావన్, కుమారిగా జాన్వీ కపూర్ నటిస్తారు. కరణ్ జోహార్, యశ్ జోహార్, అపూర్వ మెహతా, శశాంక్ కేతన్ ఈ మూవీ నిర్మించనున్నారు. వేసవిలో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందని బాలీవుడ్ సమాచారం. 2025 ఏప్రిల్ 18న ఈ చిత్రం విడుదల కానుంది. మరోవైపు తెలుగులో ఎన్టీఆర్ 'దేవర' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు జాన్వీ కపూర్.



● జాన్వీ కపూర్

గోవా టు హైదరాబాద్!



● ధనుష్



● నాగార్జున

ధనుష్, నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'డీఎన్ఎస్' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ముంబై మాఫియా నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నారు. కాగా ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే తిరుపతి పరిసర ప్రాంతాల్లో తొలి షెడ్యూల్ చిత్రీకరణను, గోవాలో మరో షెడ్యూల్‌ను పూర్తి చేశారు మేకర్స్. ధనుష్, నాగార్జున పాల్గొనగా కీలక సన్నివేశాలను తీశారు. కాగా ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్ చిత్రీకరణ ఈ వారంలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని తెలిసింది. ధనుష్, నాగార్జున పాల్గొనే ఈ షెడ్యూల్‌లోనే హీరోయిన్ రష్మికా మందన్నా కూడా జాయిన్ అవుతారట. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



● రాహుల్ రామకృష్ణ, శ్రీవిష్ణు, ప్రియదర్శి

ఓం భీమ్ బుష్!

'సామజవరగమన'(2023) వంటి హిట్ మూవీ తర్వాత శ్రీ విష్ణు హీరోగా నటించిన చిత్రం 'ఓం భీమ్ బుష్'. 'నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్' అన్నది ఉపశీర్షిక. 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ కథానాయికలుగా నటించారు. ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కీలక పాత్రలు చేశారు. యువీ క్రియేషన్స్ సమర్పణలో వి సెల్యులాయిడ్స్‌పై సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమాకి 'ఓం భీమ్ బుష్' అనే టైటిల్ ఖరారు చేసి, ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ వ్యోమగామి దుస్తులు ధరించి, తమ చేతుల్లో కరపత్రాలతో నడుచుకుంటూ వస్తున్న ఫస్ట్ లుక్ ఆసక్తిగా ఉంది. ''పూర్తి వినోదాత్మకంగా రూపొందిన చిత్రం 'ఓం భీమ్ బుష్'. మార్చి 22న సినిమాని రిలీజ్ చేస్తాం'' అని చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: సన్నీ ఎం.ఆర్.

మార్చిలో వ్యూహం



● రామ్‌గోపాల్ వర్మ

అజ్మల్, మానస ప్రధాన పాత్రల్లో రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'వ్యూహం'. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'శపథం' ఉంటుంది. రామధూత క్రియేషన్స్‌పై దాసరి కిరణ్ కుమార్ నిర్మించిన ఈ సినిమాల విడుదల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. 'వ్యూహం' సినిమా నేడు (ఫిబ్రవరి 23), 'శపథం' చిత్రాన్ని మార్చి 1న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే 'వ్యూహం' ను మార్చి 1న, 'శపథం' ను మార్చి 8న రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు రామ్‌గోపాల్ వర్మ. ''వ్యూహం'ను మార్చి 1కి, 'శపథం'ను మార్చి 8కి వాయిదా వేశాం. ఈ సారి కారణం లోకేష్ కాదు. కొన్ని సాంకేతిక పరమైన కారణాలు, మేం కోరుకున్న థియేటర్స్ లేనందున వాయిదా వేశాం'' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు రామ్‌గోపాల్ వర్మ. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి మరణం నుంచి ఆయన తనయుడు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే వరకు 'వ్యూహం' ఉంటుందన్నారు రామ్‌గోపాల్ వర్మ.

ఇద్దరికీ కొత్తే



● సురేశ్‌బాబు, హేమచంద్రా రెడ్డి

కె. హేమచంద్రా రెడ్డి హీరోగా 'ఇద్దరికీ కొత్తేగా' సినిమా ప్రారంభమైంది. కృష్ణ క్రియేషన్స్‌పై కుల్లపరెడ్డి సురేశ్‌బాబు స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. తొలి సీన్‌కి నిర్మాతలు సి.కల్యాణ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ కొట్టారు. నిర్మాత కె.ఎల్. దామోదర ప్రసాద్ దర్శకత్వం వహించారు. హైకోర్టు న్యాయమూర్తి శ్వేత, ప్రసన్న కుమార్, దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మాజీ జడ్జి మాల్యాద్రి, మేక మేనక స్క్రిప్ట్‌ను సురేశ్‌బాబుకు అందించారు. ''గతంలో నేను 'వకాలత్ నామా' సినిమాలో హీరోగా చేశాను. ఇప్పుడు 'ఇద్దరికీ కొత్తేగా' కి తీస్తున్నాను. నిర్మాత కేయస్ రామారావుగారు మాకు అండగా నిలిచారు''అన్నారు కుల్లపరెడ్డి సురేశ్‌బాబు. ఈ చిత్రానికి కెమెరా: కోట తిరుపతిరెడ్డి, సంగీతం: ఎం.ఎం.ఎస్.



'స్కిల్' కేసులో అప్రూవర్ పిటిషన్ విచారణ 27కు వాయిదా

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణం కేసులో అప్రూవర్ పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఈ నెల 27కు వాయిదా వేసింది. ఈ కేసులో నిందితుడు (ఏ13)గా ఉన్న ఏసీఐ కంపెనీ ఎండీ చంద్రకాంత్ షా తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసే అంశంపై విచారణను ఈ నెల 27కు వాయిదా వేసినట్టు న్యాయస్థానం గురువారం ప్రకటించింది.

పొత్తులో సీట్లు పోతాయి.. త్యాగం చేయాలి

నాదెండ్ల మనోహర్ వెల్లడి



సాక్షి, అమరావతి: పొత్తు ధర్మంలో భాగంగా కొందరు నాయకులు త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని జనసేన ముఖ్య నాయకుడు నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడలోని ఒక హోటల్‌లో గురువారం జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ రెండు పార్టీలు ఇప్పటికే పలుమార్లు సమన్వయ సమావేశాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించాయని, త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. 28న తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడు వద్ద ఉమ్మడి బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు భద్రత, రైతులకు భరోసా వంటివాటికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 28న సభ నిర్వహణకు ఒక్కో పార్టీ నుంచి ఆరుగురితో పర్యవేక్షణ కమిటీని నియమిస్తామన్నారు. జనసేన నుంచి బి.మహేందర్‌రెడ్డి, దుర్గేష్, నాయకర్, గోవిందరావు, యశస్వి, టీడీపీ నుంచి యనమల రామకృష్ణుడు, రామానాయుడు, పితాని సత్యనారాయణ, సౌమ్య పాల్గొన్నారు.

పరిమితికి లోబడ్డా పైశాచిక రాతలే!

ఎప్పటిలాగే రామోజీ మరోమారు అప్పులపై అసత్యాల డప్పు

- పరిమితికి మించి అప్పు చేయడాన్ని మాత్రమే విపక్ష నేతగా జగన్ తప్పుబట్టారు..
- మీ బాబు అప్పులు చేసి ఒక్క శాశ్వత కట్టడం కట్టకపోవడాన్ని తప్పుబట్టారు
- హామీలను అమలుచేయకుండా కన్సల్టెన్సీలు, గ్రాఫిక్స్, పోలవరం భజనలకు వృథా చేయడాన్ని తప్పుబట్టారు
- ఐదేళ్లూ ఆర్థిక సంఘం నిబంధనలకు మించి అప్పు చేసిన బాబు
- వచ్చే ప్రభుత్వాలు చేయాల్సిన అప్పులు కూడా చేసేశారు..
- అలా ఆయన రూ.37,354 కోట్ల మేర ఎక్కువ అప్పులు చేశారు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అప్పు కూడా పుట్టకుండా మేమే అప్పులు చేశామని యనమల మాటలు గుర్తులేవా?
- కోవిడ్ రెండేళ్లు తప్ప మిగతా సంవత్సరాలు పరిమితికి లోబడే అప్పులు
- అప్పుల్లో సగటు వార్షిక వృద్ధి బాబు హయాంలో 21.87 శాతం ఉంటే ఇప్పుడు 12.13 శాతమే ఉంది
- 2018–19 నాటివి.. వైఎస్సార్‌సీపీ హయాం నాటివి కాగ్ అకౌంట్స్ చూడు

సాక్షి, అమరావతి : ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రామోజీలో ఆవేశం శృతిమించుతోంది. సీఎం వైఎస్ జగన్ 'సిద్ధం' సభలు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమవుతుండడంతో ఆయనలో కడుపుమంట తారాస్థాయికి చేరుతోంది. ఫలితంగా తన క్షుద్ర పత్రిక ఈనాడులో రాతలు అదుపు తప్పడమే కాదు పట్టాలూ తప్పుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం అదే పనిగా అశుద్ధ కథనాలు వండివారుస్తున్న రామోజీ అప్పులపై అదే పనిగా కొట్టిన డప్పే మళ్లీ మళ్లీ కొడుతూ తన కడుపు ఉబ్బరాన్ని తీర్చుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. నిజానికి.. అప్పులపై నానా చెత్త పోగేసి విషం కక్కుతున్న ఆయన ఒకసారి కాగ్ వెబ్‌సైట్‌కు వెళ్లి చూస్తే బాబు హయాంలో ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు మించి ఎంత అప్పుచేశారో తెలుస్తుంది. అలాగే, వైఎస్సార్‌సీపీ హయాంలో కూడా ఆర్థిక సంఘం సిఫార్సులు ఏమిటి? ఎంత అప్పు చేశారనేది అర్థమైపోతుంది. కానీ, రామోజీ అలా చేయరు. ఎందుకంటే.. తన ఆత్మబంధువు చంద్రబాబు బండారం బయటపడిపోతుంది కాబట్టి. రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై రామోజీ ప్రచారం చేస్తున్న అబద్ధాల కుప్పలోని 'ఫ్యాక్ట్‌చెక్' ఏమిటంటే..

బాబుకు, జగన్‌కు తేడా ఇదీ..

వైఎస్ జగన్ సర్కారు అప్పులపై నిత్యం అక్కసును రంగరించి తప్పుడు గణాంకాలతో డప్పు వాయించడం

యనమల మాటలు మర్చిపోతే ఎలా?

ఇక ఆర్థిక సంఘం సిఫార్సులకు మించి మీ బాబు ఐదేళ్లతో పాటు ఎన్నికల ముందు ఏప్రిల్, మే నెలలో కలిసి మొత్తం రూ.37,354 కోట్లు ఎక్కువగా అప్పుచేశారు. బాబు హయాంలో చేసిన ఎక్కువ అప్పుల కారణంగా ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేయాల్సిన అప్పుల్లో కేంద్రం కోత విధించింది. అయితే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పరిమితి ఉన్నప్పటికీ ఇప్పటివరకు రూ.366.06 కోట్లు తక్కువ అప్పుచేసింది. వచ్చే ప్రభుత్వానికి అప్పు కూడా పుట్టకుండా మేమే అప్పులు చేశామని అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్న మాటలు మర్చిపోతే ఎలా రామోజీ? గుర్తున్నాసరే జగన్ సర్కారును తప్పుపట్టడమే పని కాబట్టి నిత్యం అప్పులపై తప్పుడు గణాంకాలతో డప్పు వాయిస్తున్నావా రామోజీ? అలాగే, చంద్రబాబు హయాంలో అప్పుల్లో సగటు వార్షిక వృద్ధి 21.87 శాతం ఉండగా.. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ హయాంలో అది 12.13 శాతమే ఉంది. అప్పులు, ఆదాయ, వ్యయాల గణాంకాలన్నీ ప్రతీనెలా కాగ్ తన వెబ్‌సైట్‌లో ఉంచుతోంది. ఇది ఒక్క ఏపీవే కాకుండా అన్ని రాష్ట్రాల గణాంకాలు ఉంచుతోంది. ఇందులో దాపరికం ఎక్కడిది? నీవన్నీ తప్పుడు రాతలు తప్ప అందులో ఒక్కటీ వాస్తవంలేదు రామోజీ..



వల్ల నీ పత్రిక, నీ పరువు దిగజార్చుకోవడం తప్ప మరొకటి ఉండదు రామోజీ. వాస్తవానికి.. అప్పు చేయడం తప్పని ప్రతిపక్ష నేతగా జగన్ ఏనాడూ అనలేదు. పరిమితికి మించి అప్పు చేయడాన్నే ఆయన తప్పుబట్టారు. అయినా, చేసిన అప్పులతో ఒక శాశ్వత కట్టడం కూడా కట్టకుండా కేవలం హంగులు, ఆర్భాటాలు, విలాసాలకు వృథా వ్యయం చేయడాన్నే ఆయన తప్పుబట్టారు. పరిమితికి మించి అప్పులు చేసినా మేనిఫెస్టోలో రైతులకు.. మహిళా సంఘాలకు, యువత తదితర రంగాలకు ఇచ్చిన హామీలను అమలుచేయకపోవడాన్ని జగన్ తప్పుబట్టారు. అసలు చంద్రబాబు తన ఐదేళ్ల ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు మించి అప్పులు చేశారని కాగ్ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోవిడ్ రెండేళ్లు తప్ప మిగతా సంవత్సరాలు ఆర్థిక సంఘం సిఫార్సుల కన్నా తక్కువగానే అప్పులుచేసింది. కోవిడ్ సంక్షోభం కారణంగా రాష్ట్ర ఆదాయంతో పాటు కేంద్రం నుంచి పన్నుల వాటా రూపంలో రావాల్సిన రాబడి తగ్గిపోవడంతో వ్యయం పెరిగినా పరిమితికి లోబడే అప్పులు చేస్తూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేసింది. మీ చంద్రబాబు మాదిరిగా రైతులకు, పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన హామీలను జగన్ సర్కారు గాలికొదిలేయకుండా నవరత్నాలతో నేరుగా నగదు బదిలీ ద్వారా హామీలను నెరవేర్చింది.

నిబంధనలకు లోబడి అప్పులు చేస్తున్నా ఏడుపేనా?

మరోవైపు.. 2021–22 ఆర్థిక సంవత్సరంలో పరిమితి ఉన్నప్పటికీ ఏకంగా రూ.26,668.46 కోట్లు తక్కువగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అప్పుచేసింది. రాష్ట్ర విభజనానంతరం 2021–22 ఆర్థిక సంవత్సరంలో జగన్ సర్కారు అతి తక్కువగా 2.18 శాతం ద్రవ్యలోటు రికార్డు చేసింది. కోవిడ్ లాంటి సంక్షోభం లేకపోయినా చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో ఏ ఏడాది కూడా ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడి అప్పులు చేయలేదు. ఇలా చంద్రబాబు ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసినా ఈనాడు రామోజీకి అది కనిపించలేదు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇప్పుడు నిబంధనలకు లోబడి అప్పులు చేస్తున్నా నిత్యం అప్పులపై తప్పుడు గణాంకాలతో ఈనాడు రామోజీ విషం కక్కుతున్నారు. నిజానికి.. అప్పులుచేసి రాజధానిలో ఒక్క శాశ్వత భవనం కట్టకుండా, ఎన్నికల హామీలు అమలు చేయకుండా కన్సల్టెన్సీల పేరుతో, గ్రాఫిక్స్ పేరుతో, పోలవరం, తాత్కాలిక రాజధానికి బస్సుల్లో జనాన్ని పంపించి భజనలు చేయించుకోవడానికి చేసిన వృథా వ్యయాన్నే విపక్ష నేతగా జగన్ అప్పట్లో తప్పుబట్టారు ఇప్పుడు రెండేళ్ల పాటు కోవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ మరోపక్క పరిమితికి లోబడే అప్పులు చేస్తూ ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలుచేస్తూ లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ ద్వారా రూ.2.55 లక్షల కోట్లను వారి ఖాతాల్లో జమచేశారు. అప్పుల గణాంకాలన్నీ కాగ్, ఆర్‌బీఐ నివేదికల్లో ఉన్నాయి. కళ్లు కనిపిస్తుంటే ఒకసారి చూడు రామోజీ.ద

బాబు హయాంలో ఆర్థిక సంఘం సిఫార్సులు, ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల మేరకు జీఎస్‌డీపీలో ఉండాల్సిన ద్రవ్యలోటు, వాస్తవంగా ఉన్న ద్రవ్యలోటు ఇలా.. (శాతంలో)

ఆర్థిక ఏడాది	ఆర్థిక సంఘం సిఫార్సులు	జీఎస్‌డీపీలో వాస్తవ ద్రవ్యలోటు
2014-15	3.00	3.95
2015-16	3.00	3.65
2016-17	3.00	4.52
2017-18	3.00	4.12
2018-19	3.00	4.06
వైఎస్సార్‌సీపీ హయాంలో..		
2019-20	3.25	4.29
2020-21	5.00	5.64
2021-22	4.50	2.18
2022-23	4.00	3.95

ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో కాగ్ సమర్పించిన 2022-23 అకౌంట్స్ ప్రకారం ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల మేరకు మొత్తం అప్పులు.. జీఎస్‌డీపీలో అప్పుల పరిమితి, వాస్తవ అప్పులు ఇలా..

మొత్తం అప్పు	జీఎస్‌డీపీలో అప్పుల లక్ష్యం
రూ.4,29,526 కోట్లు	36.3 శాతం

జీఎస్‌డీపీలో వాస్తవ అప్పు 32.60 శాతం

బాబుకు, జగన్‌కు తేడా ఇదీ..

వైఎస్ జగన్ సర్కారు అప్పులపై నిత్యం అక్కసును రంగరించి తప్పుడు గణాంకాలతో డప్పు వాయించంవల్ల నీ పత్రిక, నీ పరువు దిగజార్చుకోవడం తప్ప మరొకటి ఉండదు రామోజీ. వాస్తవానికి.. అప్పు చేయడం తప్పని ప్రతిపక్ష నేతగా జగన్ ఏనాడూ అనలేదు. పరిమితికి మించి అప్పు చేయడాన్నే ఆయన తప్పుబట్టారు. అయినా, చేసిన అప్పులతో ఒక శాశ్వత కట్టడం కూడా కట్టకుండా కేవలం హంగులు, ఆర్భాటాలు, విలాసాలకు వృథా వ్యయం చేయడాన్నే ఆయన తప్పుబట్టారు. పరిమితికి మించి అప్పులు చేసినా మేనిఫెస్టోలో రైతులకు.. మహిళా సంఘాలకు, యువత తదితర రంగాలకు ఇచ్చిన హామీలను అమలుచేయకపోవడాన్ని జగన్ తప్పుబట్టారు. అసలు చంద్రబాబు తన ఐదేళ్ల ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు మించి అప్పులు చేశారని కాగ్ గణాంకాలే స్పష్టంచేస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోవిడ్ రెండేళ్లు తప్ప మిగతా సంవత్సరాలు ఆర్థిక సంఘం సిఫార్సుల కన్నా తక్కువగానే అప్పులుచేసింది. కోవిడ్ సంక్షోభం కారణంగా రాష్ట్ర ఆదాయంతో పాటు కేంద్రం నుంచి పన్నుల వాటా రూపంలో రావాల్సిన రాబడి తగ్గిపోవడంతో వ్యయం పెరిగినా పరిమితికి లోబడే అప్పులు చేస్తూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేసింది. మీ చంద్రబాబు మాదిరిగా రైతులకు, పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన హామీలను జగన్ సర్కారు గాలికొదిలేయకుండా నవరత్నాలతో నేరుగా నగదు బదిలీ ద్వారా హామీలను నెరవేర్చింది. ఇదీ మీ బాబుకు వైఎస్ జగన్‌కు ఉన్న తేడా రామోజీ.

ఇళ్ల పట్టాల్లో చారిత్రక ఘట్టం

పేదలకు సర్వ హక్కులతో కన్వేయన్స్ డీడ్లు ● నేడు ఒంగోలులో ప్రారంభించనున్న సీఎం జగన్

సాక్షి, అమరావతి: పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ 31.19 లక్షల ఇళ్ల పట్టాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుడుతోంది. దేశంలోనే తొలిసారిగా పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తోంది. ఇందుకోసం ఆ పట్టాలను వారి పేరు మీద ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడంతోపాటు కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) అందించనుంది. రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల జీవితాల్లో సంతోషాలు నింపుతూ ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం ఎన్ అగ్రహారంలో కన్వేయన్స్ డీడ్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సీఎం జగన్ ప్రారంభించనున్నారు. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన కన్వేయన్స్ డీడ్లు, ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు. మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కల పాలెం గ్రామాల్లో 536.11 ఎకరాల భూసేకరణ ద్వారా రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్లను లబ్ధిదారులకు అందించనున్నారు.

సచివాలయాల్లో సర్టిఫైడ్ కాపీ

ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం సాధారణమే అయినా ఒకేసారి 30 లక్షల మందికి అందించడం, వాటిని సర్వ హక్కులతో రిజిస్ట్రేషన్ చేస్తుండడం దేశంలోనే ప్రథమం. గతంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినా వాటిపై పేదలకు హక్కులు ఉండేవి కాదు. ×డి× పట్టాలు కావడంతో అనుభవించడం మినహా హక్కులు లేనందున అవసరానికి వినియోగించుకునే అవకాశం ఉండేది కాదు. ఈ సమస్యను పరిష్కరిస్తూ ఇళ్ల పట్టాలు పొందిన పదేళ్ల తర్వాత వాటిపై లబ్ధిదారులు సర్వ హక్కులు పొందేలా ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించింది. ఇప్పుడు దాని ప్రకారమే ఇళ్ల స్థలాలకు సంబంధించిన యజమానులకు కన్వేయన్స్ డీడ్‌లు అందిస్తోంది. వారి పేరు మీద ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేస్తోంది. ఈ డీడ్‌లు పదేళ్ల గడువు ముగిసిన తర్వాత ఆటోమేటిక్‌గా సేల్ డీడ్‌లుగా మారతాయి. అప్పుడు ప్రభుత్వం జోక్యం లేకుండానే నేరుగా ఆ స్థలాలను అమ్ముకోవడానికి, ఇతర ప్రయోజనాల కోసం వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. గతంలో ఇచ్చిన 'డి' పట్టాలను క్రమబద్ధీకరించుకోవడం ఎంత కష్టమో తెలిసిన విషయమే. రెవెన్యూ శాఖ ఎన్‌ఓసీ ఇవ్వడం, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ దాన్ని మార్చడం ఓ ప్రహసనమే. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడు ప్రభుత్వం రిజిస్టర్ చేసి కన్వేయన్స్ డీడ్‌లు ఇస్తోంది. రాష్ట్రంలోని 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టారు. ఈ రిజిస్ట్రేషన్ల డేటా మొత్తం గ్రామ, వార్డు సచివాలయాల్లోని డేటాబేస్‌లో పదిలంగా ఉంది. లబ్ధిదారులు ఎప్పుడైనా అక్కడి నుంచి తమ ఇళ్ల పట్టాకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీని పొందే అవకాశం ఉంటుంది. దాన్ని ఫోర్జరీ గానీ, ట్యాంపర్ చేయడానికిగానీ ఆస్కారం ఉండదు.



ఇళ్ల పట్టాలకు సంబంధించి సీఎం ఆవిష్కరించనున్న పైలాన్

విలువైన స్థిరాస్తి..

ఇంటి స్థలాన్ని ఉచితంగా ఇవ్వడమే కాకుండా గృహ నిర్మాణానికి రూ.1.80 లక్షల చొప్పున ప్రభుత్వం ఇస్తోంది. మరోవైపు పావలా వడ్డీకి రూ.35 వేలు చొప్పున బ్యాంకు రుణం ఇప్పిస్తోంది. ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ. 40 వేల మేర లబ్ధి చేకూరుస్తోంది. మొత్తంగా ఒక్కో లబ్ధిదారుడికి రూ. 2.70 లక్షల మేర ప్రయోజనం దక్కుతోంది. మౌలిక వసతుల కల్పనతో ప్రతి ఇంటికి సగటున మరో రూ.లక్ష వరకు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి ఇంటి విలువ రూపేణా కనీసం రూ. 6 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు విలువ చేసే విలువైన స్థిరాస్తిని సమకూర్చుతోంది. ఇలా సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో కనీసం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల సంపదను పెడుతున్నారు.

కుటుంబ సమేతంగా లబ్ధిదారులు..

ఒంగోలులోని ఎన్ అగ్రహారం వద్ద నేడు సీఎం జగన్ పాల్గొంటున్న బహిరంగ సభకు ఇళ్ల లబ్ధిదారులు కుటుంబ సమేతంగా తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు ఎన్.అగ్రహారంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్‌లు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఒంగోలు వాసుల మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.339 కోట్లు మంజూరు కాగా రోజూ తాగునీరు అందించేలా నగరంలోని పైపులైన్ వ్యవస్థను సమూలంగా మార్పు చేయనున్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఈ పథకానికి సంబంధించి కార్పొరేషన్‌పై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ పథకానికి సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు.

17,005 లేఅవుట్లు.. 71,811 ఎకరాలు

'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమం కోసం దేశంలో ఏ రాష్ట్రం ఖర్చు చేయని రీతిలో సీఎం జగన్ ప్రభుత్వం నిధులు వెచ్చించింది. 71,811 ఎకరాలను సేకరించి 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇచ్చింది. ఇందుకోసం 17,005 లేఅవుట్లు నిర్మించింది. 71,811 ఎకరాల్లో ప్రైవేట్‌గా 25,374 ఎకరాలు సేకరించారు. ఇందుకు భూసేకరణకు రూ.11,343 కోట్లు ఖర్చు చేసింది. పేదలకిచ్చిన ఇళ్ల స్థలాల కోసం ఇంత భారీగా భూసేకరణ చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతోంది. కనీస విలువ రూ.2.5 లక్షల చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ రూ.76,000 కోట్లకుపైనే ఉంటుంది. అలాగే సుమారు రూ.60,000 కోట్ల వ్యయంతో 22 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఇందులో ఇప్పటికే 8.9 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 17,005 జగనన్న లేఅవుట్లలో రూ.32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ, సీవరేజ్, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నారు.

షర్మిలా.. నిజాలు మాట్లాడడం నేర్చుకో

- అత్యంత పారదర్శకంగా సచివాలయ ఉద్యోగ నియామక ప్రక్రియ జరిగింది
- సచివాలయ ఉద్యోగులకు, వలంటీర్ ఉద్యోగాలకు తేడా తెలీదా?
- కాంగ్రెస్, టీడీపీలతో జతకట్టి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలా?
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి




అల్లిపురం (విశాఖ దక్షిణ) : వెంటిలేటర్ మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చిన మహానేత వైఎస్సార్ పేరును ఆయన మరణం తరువాత ఎఫ్ఐఆర్‌లో చేర్చి అవమానించిన కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా తప్పుడు మాటలు మాట్లాడుతున్నావని పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను అడ్డగోలుగా విభజించడమే కాకుండా ఇప్పటికీ రాజధాని లేని రాష్ట్రంగా తయారుచేసిన కాంగ్రెస్, టీడీపీలతో జతకట్టి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. వాస్తవాలు మాట్లాడడం షర్మిల నేర్చుకోకపోతే రానున్న కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు. విశాఖలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. పొరుగు రాష్ట్రం నుంచి ఇక్కడకు వచ్చి ప్రభుత్వంపై అవాస్తవాలు మాట్లాడడం సబబు కాదని హితవు పలికారు. ఏపీలో గ్రామ సచివాలయ వ్యవస్థను యావత్తు దేశమే పొగుడుతుంటే షర్మిల సచివాలయ వ్యవస్థపై బురద జల్లేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగ నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని.. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల మధ్య తేడా కూడా తెలియకుండా మాట్లాడడం ఆమె అవగాహనారాహిత్యమని వరుదు కళ్యాణి విమర్శించారు.

ఎక్కువ ఉద్యోగాలిచ్చింది వైఎస్సార్‌సీపీ సర్కారే..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో 2 లక్షల 14 వేల శాశ్వత ఉద్యోగాలు, 6 లక్షల 30 వేలకు పైగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా.. 2008లో డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఆగిన ఉద్యోగాలను కూడా తమ ప్రభుత్వంలో భర్తీ చేశామన్నారు. యువతకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. కనీస అవగాహన లేకుండా ఎవరో రాసిన స్క్రిప్ట్ చదువుతున్న షర్మిల తన సొంత కుటుంబాన్ని వేధించిన వారితోనే జతకట్టడానికి సిగ్గులేదా అని ఆమె ప్రశ్నించారు.

రెండేళ్లుగా 3.60 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

- 1.81 లక్షల మందికి ఉపాధి కల్పన
- సీఎస్ జవహర్‌రెడ్డి వెల్లడి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థ ద్వారా 2022–23, 2023–24 సంవత్సరాల్లో 3.60 లక్షల మంది యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇచ్చి 1.81 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డా.కేఎస్.జవహర్ రెడ్డి చెప్పారు. నైపుణ్య శిక్షణ సంస్థ కార్యక్రమాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్ష జరిపారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏపీ నైపుణ్య శిక్షణ సంస్థ, జీయూవీఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే https://MyApssdcMyWebsite ను ప్రారంభించారు. రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

'భోగాపురం' పనులను వేగిరపరచండి..

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సీఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు పలు ఓడరేవుల నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ ఏడాదిలో విమాన రాకపోకలు సాగే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. రామాయపట్నం ఓడరేవుకు సంబంధించి ఇప్పటి వరకు 45% పనులు పూర్తయ్యాయని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ వివరించారు.

ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వ చర్చలు నేడు

సాక్షి, అమరావతి: ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం శుక్రవారం మరోసారి సమావేశం కానుంది. వెలగపూడి సచివాలయంలో ఉదయం 10.30 గంటలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఉన్న సంఘాల నేతలతో మంత్రివర్గ ఉప సంఘం భేటీ కానుంది. ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

12వ పీఆర్సీకి సిబ్బంది

12వ వేతన సవరణ సంఘం(పీఆర్సీ)నికి సహాయంగా అవసరమైన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీ తదితర కేడర్లలో కొత్తగా 9 మంది అధికారులను తాత్కాలిక పద్ధతిలో నియమించుకోవడానికి అనుమతించింది. వీరితోపాటు ఆర్థిక శాఖ నుంచి ఏడుగురిని కమిషన్ సహాయానికి రప్పించుకోవచ్చని పేర్కొంది. ఇంకా అవసరమనుకుంటే ఆప్కాస్ నుంచి ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకోవచ్చని తెలిపింది.

ఉప లోకాయుక్తగా పగిడి రజని

రేపు ప్రమాణ స్వీకారం

కర్నూలు(సెంట్రల్): లోకాయుక్తలో నాలుగేళ్ల నుంచి ఖాళీగా ఉన్న ఉప లోకాయుక్త పోస్టు భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. హైకోర్టులో అడ్వొకేట్‌గా పనిచేస్తున్న పగిడి రజని ఉప లోకాయుక్తగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీఓ విడుదల చేసింది. ఈమె లోకాయుక్త చరిత్రలోనే తొలి ఉప లోకాయుక్తగా రికార్డు సృష్టించారు. ఫిబ్రవరి 24న ఆమె లోకాయుక్త కార్యాలయంలో బాధ్యతలు చేపట్టనున్నట్లు రిజిస్ట్రార్ టి.వెంకటేశ్వర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. లోకాయుక్తలో రోజురోజుకు ఫిర్యాదుల సంఖ్య పెరిగిపోతోంది. లోకాయుక్త చైర్మన్ ఆధ్వర్యంలో నడిచే కోర్టులో కేసుల పరిష్కారానికి సమయం పడుతోంది. ఈ క్రమంలో కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ఖాళీగా ఉన్న ఉప లోకాయుక్త పోస్టు భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉప లోకాయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసుల విచారణ చేపట్టనున్నారు.

ఓట్ల కొనుగోలుకు పవన్ సిద్ధపడటం సిగ్గుచేటు

- రంగాను హత్య చేయించి.. కాపులను అణగదొక్కిన బాబుకు మద్దతు పలుకుతావా?
- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు



సాక్షి, అమరావతి: పవన్ ఒక పార్టీకి అధినేత అనే విషయాన్ని మరిచిపోయి ఓట్ల కొనుగోలుకు సిద్ధపడటం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి(శేషు) మండిపడ్డారు. పవన్ అవకాశవాద రాజకీయాలకు ఇదొక నిదర్శనమని విమర్శించారు. గురువారం తాడేపల్లిలో అడపా శేషు మీడియాతో మాట్లాడారు. 'పవన్ తన ముసుగు తొలగించుకొని ఓట్ల కొనుగోలు కోసం నాయకులను ప్రోత్సహిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. జనసేన అధ్యక్షుడిగా భీమవరం వెళ్లిన పవన్.. తన పార్టీ నాయకులను కలవడానికంటే టీడీపీ నేతల చుట్టూ తిరగడానికే ప్రాధాన్యత ఇచ్చారు. టీడీపీ నేతల ఇంటింటికీ వెళ్లి మాట్లాడి వచ్చారు. అతని అవకాశవాద రాజకీయాల పట్ల కాపులు అప్రమత్తంగా ఉండాలి. వంగవీటి మోహనరంగాను హత్య చేయించిన చంద్రబాబు.. 2014లో పవన్‌ను చూపించి అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత కాపులను చంద్రబాబు దారుణంగా అణగదొక్కారు. అలాంటి వ్యక్తి కోసం ఢిల్లీ వెళ్లి చివాట్లు తిన్నానని చెబుతున్న పవన్.. ఎవరితో చీవాట్లు తిన్నారు? ఏం చివాట్లు తిన్నారో? ఆయన్ని నమ్ముకున్న వారికైనా నిజం చెప్పాలి. ఢిల్లీకి ఎవరి మెప్పు కోసం వెళ్లావ్? నీ వెనుక కాపు కులం ఉన్నందున.. నువ్వు యాచించవద్దని చేగొండి హరిరామజోగయ్య వంటి పెద్దలు చెప్పినా పవన్ చెవికెక్కలేదు. చంద్రబాబు కోసం జగన్‌తో యుద్ధం చేస్తానని పవన్ అనడం సిగ్గుచేటు. ప్యాకేజీకి అమ్ముడుపోయి చంద్రబాబుకు పాలేరుగా వ్యవహరిస్తున్న పవన్ తీరును చూసి కాపు సోదరులు ఆవేదన చెందుతున్నారు. రంగాను హత్య చేయించిన చంద్రబాబును భుజానికెత్తుకున్న పవన్ పట్ల కాపు సోదరులు అప్రమత్తంగా ఉండాలి' అన్నారు.

గంజాయితో దొరికిన బిగ్‌బాస్ ఫేం షణ్ముఖ్

- ఓ కేసు విషయంలో అతని సోదరుడిని విచారించేందుకు వెళ్లిన పోలీసులు
- అదే సమయంలో ఇంట్లో గంజాయితో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన షణ్ముఖ్

మణికొండ(హైదరాబాద్): బిగ్‌బాస్ ఫేం షణ్ముఖ్ జస్వంత్ గంజాయి తీసుకుంటూ పోలీసులకు అడ్డంగా దొరికాడు. తన అన్నపై ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంట్లో తనిఖీలు చేసేందుకు పోలీసులు రాగా అదే సమయంలో షణ్ముఖ్ గంజాయి తాగుతూ చిక్కాడు. నార్సింగి ఏసీపీ జీవీ రమణగౌడ్ చెప్పిన వివరాల మేరకు.. యూట్యూబ్ వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో అవకాశం కల్పిస్తానని ఓ యువతితో 2015 సంవత్సరంలో ఫ్రెండ్‌షిప్ మొదలు పెట్టిన షణ్ముఖ్ ఆ తర్వాత ఆమెను తన అన్న సంపత్ వినయ్‌కు పరిచయం చేశాడు. ఈ క్రమంలో ప్రేమించాననీ పెళ్లి చేసుకుంటానని సంపత్‌ను ఆమెను లోబరుచుకున్నాడు. గర్భందాల్చడంతో గర్భస్రావం చేయించాడు. వారం రోజుల్లో పెళ్లి చేసుకుంటానని ఎప్పటికప్పుడు చెబుతూ వచ్చిన వినయ్‌కు అప్పటికే పెళ్లి అయిందని అతని తల్లిదండ్రుల ద్వారా ఆమెకు తెలిసింది. దీంతో తనను మోసం చేశారంటూ ఆమె వినయ్‌తో పాటు కుటుంబ సభ్యులపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు విచారణలో భాగంగా బుధవారం రాత్రి వారి ఇంట్లో పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో సంపత్ సోదరుడు షణ్ముఖ్ గంజాయి తాగుతూ కనిపించటంతో పాటు అతని వద్ద 18 గ్రాముల గంజాయి లభించింది. ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) యాక్ట్ కింద షణ్ముఖ్‌పై కేసు నమోదు చేశామనీ, యువతిని మోసగించిన ఆరోపణలపై వినయ్‌పై కేసు పెట్టి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించామని ఏసీపీ చెప్పారు.

25న 'మంగళగిరి ఎయిమ్స్' జాతికి అంకితం

వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 25వ తేదీన జాతికి అంకితం చేయనున్నారు. ఎయిమ్స్‌తోపాటు ఐదు ఫుడ్ సేఫ్టీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యూనిట్లను కూడా అదే రోజు రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా ప్రధాని ప్రారంభిస్తారు. రాష్ట్రంలో తొమ్మిది పీఎం–ఏబీహెచ్ఐఎం ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఇప్పటికే సేవలు అందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ ప్రాజెక్టు విలువ రూ.1,618.23 కోట్లు కాగా, 183.11ఎకరాల్లో 960 పడకలతో నిర్మించారు. ఎయిమ్స్‌లో 125 సీట్లతో కూడిన వైద్య కళాశాల కూడా ఉంది. విశాఖపట్నంలో రూ.4.76 కోట్ల విలువైన మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ, రూ.2.07 కోట్ల విలువైన నాలుగు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీలను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం–ఏబీహెచ్ఐఎం)లో భాగంగా రాష్ట్రంలో రూ.233 కోట్ల విలువైన తొమ్మిది క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ)లకు శంకుస్థాపన చేయనున్నారు.

ఐదేళ్ల తర్వాత విశాఖలో ఐపీఎల్ మ్యాచ్‌లు

సహకారం అందించిన సీఎం జగన్‌కు ఏసీఏ కృతజ్ఞతలు

సాక్షి, అమరావతి: ఐదేళ్ల తర్వాత విశాఖలో మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మెరుపులు మెరవనున్నాయి. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)ఆధ్వర్యంలో మార్చి 31, ఏప్రిల్ 3న విశాఖలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ – వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇటీవల వైజాగ్‌లో టీ 20, టెస్టు మ్యాచ్, ఇతర అంతర్జాతీయ మ్యాచ్‌లను ఏసీఏ విజయవంతంగా నిర్వహించింది. దీంతో విశాఖలో ఏసీఏ ఆధ్వర్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు బీసీసీఐ అంగీకరించింది. ఇందుకు పూర్తి సహకారం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు పి. శరత్‌చంద్రా రెడ్డి, ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మ్యాచ్‌లను కేటాయించినందుకు బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులు రోజర్ బిన్నీ, జైషా, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు మ్యాచ్‌లు వైజాగ్‌లో నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓనర్ కిరణ్ కుమార్, కో ఓనర్ పార్థ్ జిందాల్, ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్‌కి ధన్యవాదాలు తెలిపారు.




నౌకాదళ విన్యాసాలు



విశాఖలో వివిధ దేశాల పతాకాలతో నేవీ సిబ్బంది కవాతు

వినువీధిలో మిలాన్ మెరుపులు

అబ్బురపరచిన యుద్ధ నౌకల ప్రదర్శనలు, ఎయిర్‌క్రాఫ్ట్‌ల విన్యాసాలు

- విశాఖలో విజయవంతంగా మిలాన్ ఇంటర్నేషనల్ సిటీ పరేడ్
- జనసంద్రంగా మారిన ఆర్కే బీచ్
- రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర మంత్రి, నేవీ చీఫ్
- ఆకట్టుకున్న నవరత్నాల శకట ప్రదర్శన



మిలాన్‌లో వీక్షకులను విశేషంగా ఆకర్షించిన నవరత్నాల శకటం

సాక్షి, విశాఖపట్నం: విశాఖ వేదికగా జరుగుతున్న మిలాన్–2024 విన్యాసాల్లో కీలకమైన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌ను గురువారం సాయంత్రం విజయవంతంగా నిర్వహించారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్‌భట్, ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌ను ఆర్కే బీచ్‌లో ప్రారంభించారు. యుద్ధ నౌకల ప్రదర్శనలు, మిగ్–29 ఎయిర్‌క్రాఫ్ట్‌ల గగుర్పాడిచే విన్యాసాలు, సీహాక్స్, చేతక్, ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల సమర ప్రదర్శనలకు విశాఖ ఆర్కే బీచ్ వేదికైంది. లక్షలాది మంది వీక్షకుల నడుమ మార్కోస్.. శత్రుమూకలతో చేసిన పోరాటాలు సాగర తీరాన్ని రణరంగంగా మార్చాయి. యుద్ధ విన్యాసాల అనంతరం.. మిలాన్‌లో పాల్గొన్న 51 దేశాల జాతీయ జెండాల ప్రదర్శన, నౌకాదళ సిబ్బంది పరేడ్ ఆకట్టుకుంది. అనంతరం ప్రదర్శించిన నేవీ బ్యాండ్ ఉర్రూతలూగించగా.. కూచిపూడి, థింసా, గరగ, తప్పెటగుళ్లు, కొమ్ము నృత్యం, కోలాటం, గార్బా, దాండియా.. ఇలా వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్య ప్రదర్శనలు విదేశీయుల్ని సైతం మంత్ర ముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ఏర్పాటు చేసిన శకట ప్రదర్శనకు విదేశీయులు సైతం ఫిదా అయ్యారు. నేవీ బ్యాండ్‌తో ముగింపు పలకగా.. చివర్లో దేశ పరాక్రమాన్ని, ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని ప్రస్ఫుటించేలా నిర్వహించిన లేజర్ షో అద్భుతంగా సాగింది. బాణసంచా పేలుళ్లతో కార్యక్రమాన్ని ముగించారు. సాగర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యతో పాటు వార్‌షిప్స్ జలాశ్వ, ముంబై, చెన్నై యుద్ధ నౌకలు విద్యుత్ వెలుగుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వివిధ దేశాల నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని కేంద్ర మంత్రి అజయ్‌భట్ స్వీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు

విశాఖలో నిర్వహించిన రెండు మిలాన్‌లు అతిపెద్ద విన్యాసాలుగా చరిత్రకెక్కాయి. తూర్పు నౌకాదళంతో కలిసి విశాఖ నగరం మేరీటైమ్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్‌లో నౌకాదళానికి విశాఖ నగరం కేంద్ర బిందువుగా మారనుంది. మిలాన్–2024 విన్యాసాల్లో భాగంగా నిర్వహించిన సిటీ పరేడ్ ద్వారా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ.. సముద్ర జలాల్లో స్వేచ్ఛాయుత వాతావరణాన్ని అందించాలన్నదే లక్ష్యం. 51 దేశాల ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారం, ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయి.

– అజయ్‌భట్, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి

విశాఖ నగరం అద్భుత ఆతిథ్యమిచ్చింది

మిలాన్–2024 విన్యాసాలకు విశాఖ నగరం అద్భుతంగా ఆతిథ్యమిచ్చింది. మిలాన్ ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సహకరించినందుకు కృతజ్ఞతలు. విశాఖకు, నౌకాదళానికి అవినాభావ సంబంధం ఉంది. ఈస్టర్న్ సీ బోర్డ్‌లో విశాఖ కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే మిస్సైల్ డిస్ట్రాయర్ వార్ షిప్‌నకు.. ఐఎన్ఎస్ విశాఖపట్నంగా నామకరణం చేసి నగరానికి అంకితం చేశాం. ఇక్కడ నిర్వహించే ప్రతి నౌకాదళ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వానికి, విశాఖ ప్రజలకు కృతజ్ఞతలు.

– అడ్మిరల్ ఆర్ హరికుమార్, భారత నౌకాదళాధిపతి





ఆకట్టుకున్న కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు

సముద్ర వాణిజ్యంలో భద్రతా సవాళ్లను అధిగమిద్దాం

- వివిధ దేశాల నౌకాదళాలకు ఉప రాష్ట్రపతి పిలుపు
- తూర్పు నౌకాదళంలో అంతర్జాతీయ మారిటైమ్ సెమినార్ ప్రారంభం



ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

సాక్షి, విశాఖపట్నం/గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): బ్లూ ఎకానమీలో మారీటైమ్ డొమైన్ కీలకంగా వ్యవహరిస్తోందనీ.. 2047 నాటికి భారత్ పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న మిలాన్–2024 విన్యాసాల్లో భాగంగా.. తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలోని సాముద్రిక ఆడిటోరియంలో గురువారం మధ్యాహ్నం అంతర్జాతీయ మారిటైమ్ సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథి ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ మహా సముద్రాలంతటా దేశాల మధ్య సహకారం, అభివృద్ధికి వేదికగా మిలాన్ మారిందన్నారు. దేశ చరిత్రలో కీలకంగా వ్యవహరిస్తూ సముద్ర భద్రతలో, భారతదేశ సముద్ర చరిత్రలో కీలకమైన పాత్రను పోషించిన ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లో మిలాన్‌తో పాటు ఇంటర్నేషనల్ సెమినార్ నిర్వహించడం గర్వంగా ఉందని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం, వివిధ దేశాలతో భాగస్వామ్యాలు, సహకారంతో సాగర జలాల్లో తలెత్తుతున్న సమస్యల్ని పరిష్కరించడంలో మన దేశం పెద్దన్న పాత్ర పోషిస్తోందన్నారు. సముద్ర వాణిజ్యంలో భద్రత సవాళ్లను కలిసికట్టుగా అధిగమించాలని పిలుపునిచ్చారు. ఇండో పసిఫిక్ జలాల్లో స్వేచ్ఛాయుత వాణిజ్యం ఎంతో అవసరమని, ఇందుకోసం భద్రత, సుస్థిరతను నిర్ధారించడానికి దేశాలు కలిసివచ్చి.. సహకార వ్యూహాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని ఉప రాష్ట్రపతి ధన్కర్ చెప్పారు. సదస్సులో నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్, ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, వివిధ దేశాల నౌకాదళ ప్రతినిధులు హాజరయ్యారు. అంతకు ముందు మిలాన్–2024 కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు ఐఎన్ఎస్ డేగాలో నాయకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మేయర్ హరివెంకటకుమారి, తూర్పు నావికాదళాధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, అడిషనల్ డీజీ(గ్రేహౌండ్స్) ఆర్కే మీనా తదితరులున్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

శుక్రవారం । 23 । ఫిబ్రవరి । 2024



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు.



ఉచితంగా గుండె ఆపరేషన్లు

పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ముందుకొచ్చింది. ▶IIలో



బీసీల అభ్యున్నతికి..

బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ నగరాల కార్పొరేషన్ నూతన చైర్మన్ పోతిన శ్రీనివాసరావు అన్నారు. ▶IIలో

న్యూస్‌రీల్

దుర్గమ్మకు కానుకగా వెండి ప్లేట్లు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ నిత్య పూజలకు అవసరమైన వెండి ప్లేట్లను భక్తులు గురువారం కానుకగా సమర్పించారు. విజయవాడ ఎనికేపాడుకు చెందిన పి.రంగారావు, ఉషారాణి దంపతులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా సుమారు రెండున్నర కేజీల వెండితో తయారు చేయించిన మూడు వెండి ప్లేట్లను ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఏఈవో ఎన్.రమేష్‌బాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

దుర్గమ్మకు బంగారు కాసుల పేరు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు గురువారం భక్తులు బంగారపు కాసుల పేరును కానుకగా సమర్పించారు. తాడేపల్లికి చెందిన బి.చంద్రశేఖర్ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. సుమారు 51.5 గ్రాముల బంగారంతో తయారు చేయించిన కాసుల పేరును ఆలయ అధికారులకు అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం ఇవ్వగా.. అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ (డిజిటల్ మార్కెటింగ్) కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయసారథి ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) తమ కళాశాల సంయుక్తంగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇంటర్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు ఈ శిక్షణలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన వారికి నూతన సాంకేతికత అంశాలపై అవగాహన కల్పిస్తామని వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఏపీఎస్ఎస్‌డీసీ నుంచి సర్టిఫికెట్‌తో పాటుగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి, అర్హతలు ఉన్న వారు ఈ నెల 25వ (ఆదివారం) తేదీలోగా విద్యార్హతా పత్రాలు, ఆధార్ కార్డు, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్‌తో విజయవాడ రమేష్ ఆసుపత్రి రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఇతర వివరాలకు 93477 79032, 80087 42842లో సంప్రదించాలన్నారు.

వెల్‌నెస్ సెంటర్లలో సేవలు భేష్



జూపూడి(ఇబ్రహీంపట్నం): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో ప్రజలకు అందుతున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ సంస్థ ప్రతినిధులు కొనియాడారు. మండలంలోని జూపూడి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్‌ను సంస్థ ప్రతినిధులు డాక్టర్ అనూప్, డాక్టర్ మినిమల్.ఏ గురువారం సందర్శించారు. వెల్‌నెస్ సెంటర్లలో పేదలకు అందుతున్న వైద్యసేవలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పనితీరు పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. సేవల్లో నైపుణ్యం బట్టి గ్రేడింగ్‌పై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. పీహెచ్‌సీ వైద్యురాలు పర్వీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

‘బై బై’ స్కిల్ బాబూ



- ఉమ్మడి కృష్ణాలో టీడీపీ ఖాళీ!
- పార్టీని వీడుతున్న సీనియర్ నేతలు
- ఇప్పటికే కేశినేని, స్వామిదాసు, ముద్దరబోయిన గుడ్‌బై
- చంద్రబాబు నమ్మక ద్రోహంపై భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: పార్టీ పెట్టిన నాటి నుంచి జెండా మోసిన వారు కొందరైతే.. రెండు దశాబ్దాలుగా పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచినవారు మరికొందరు. కానీ ఏం లాభం వాడుకుని వదిలేయడంలో చంద్రబాబు నైపుణ్యాన్ని(స్కిల్‌ను) చాలా ఆలస్యంగా గుర్తించారు. అందుకే ఇక ‘నీకు, నీ పార్టీకి ఓ నమస్కారం’ అని దండం పెట్టి తప్పుకుంటున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కష్టకాలంలోనూ తెలుగుదేశం పార్టీ పల్లకీ మోసిన వారే పసుపు జెండాను పీకేస్తున్నారు. టీడీపీకి సామాజికంగా, పార్టీ పరంగా బలమైన పట్టు ఉన్న జిల్లా ‘కృష్ణా’ అని ఆ పార్టీ నేతలు బాకా ఊదుతుంటారు. అలాంటి ఈప్రాంతంలోనే ఇప్పుడు పసుపు జెండా మోసేందుకు నాయకులు ససేమిరా అంటున్నారు. అందుకు కారణం చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయమేనని జోరుగా చర్చ నడుస్తోంది.

నల్లగట్లకూ టీడీపీ నమ్మకద్రోహం

తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసునూ టీడీపీ నమ్మించి మోసగించింది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన స్వామిదాస్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత ఓడినా పార్టీని వీడలేదు. కష్టకాలంలోనూ పార్టీని బతికించారు. కానీ చంద్రబాబు 2019 ఎన్నికల్లో స్వామిదాస్‌ను కాదని జవహర్‌ను తెచ్చి తిరువూరు అభ్యర్థిగా ప్రకటించారు. అయినా పార్టీ కోసం స్వామిదాస్ పనిచేశారు. జవహర్ ఓటమి తర్వాత నియోజకవర్గం నుంచి తట్టాబుట్టా సర్దుకుని చెక్కేశారు. దీంతో మళ్లీ పార్టీ బాధ్యతలను స్వామిదాస్ భుజానికెత్తుకున్నారు. అయినా ఆయనను కనీసం సంప్రదించకుండానే శావల దేవదత్‌ను తిరువూరుకు ఇన్‌చార్జిగా చంద్రబాబు ప్రకటించారు. దీంతో అవమానాలను భరించలేని స్వామిదాస్ సైకిల్ పార్టీకి గుడ్‌బై చెప్పి.. వైఎస్సార్ సీపీలో చేరారు.



జయమంగళ.. మంగళం

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని కైకలూరు నియోజకవర్గంలో టీడీపీ ఆవిర్భావం నుంచి జయమంగళ వెంకటరమణ పనిచేశారు. కై కలూరులో పార్టీని బతికించారు. ఆయనకు 2014లో చంద్రబాబు టికెట్ ఇవ్వలేదు. పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించారు. అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని చెప్పి మోసం చేశారు. 2019లో పార్టీ అధికారంలోకి రాకపోయినా వెంకటరమణ పార్టీ బాధ్యతను మోసారు. అయినా బాబు వెంకటరమణను పట్టించుకోలేదు. పైగా అవమానించారు. దీంతో జయమంగళ టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. తాజాగా నూజివీడులో టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు చంద్రబాబు షాక్ ఇచ్చారు. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథిని తెచ్చి టీడీపీ ఇన్‌చార్జిగా నియమించారు. దీనిని వ్యతిరేకిస్తూ ముద్దరబోయిన పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆయనతోపాటు మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు టీడీపీని వీడారు. దీంతో అన్ని నియోజకవర్గాల్లోనూ బాబు తీరుపై అసహనం వ్యక్తమవుతోంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తెలుగు తమ్ముళ్లు అధినేతపై భగ్గుమంటున్నారు.

అవమానాలు భరించలేక ఫ్యాన్ కిందకు బెజవాడ సే‘నాని’

కేశినేని నాని విజయవాడలో రెండు సార్లు ఎంపీగా గెలిచారు. 2019లో వైఎస్సార్ సీపీ ప్రభంజనంలోనూ తట్టుకుని నిలబడి గెలిచారు. ప్రతిపక్షంలో ఉన్నా నాని బెజవాడ అభివృద్ధికి తనవంతుగా కృషి చేశారు. అయితే నానిని చంద్రబాబు మోసం చేశారు. పార్టీ కోసం కేశినేని రూ.కోట్ల రూపాయల ఆస్తులు వదులుకున్నా గుర్తించలేదు. నానిని తీవ్రంగా అవమానించారు. స్కిల్ కేసులో చంద్రబాబు జైల్లో ఉంటే లోకేష్‌ను తీసుకుని నాని ఢిల్లీ చుట్టూ తిరిగినా కనీస మర్యాద ఇవ్వలేదు. పైగా చోటామోటా గల్లీ లీడర్లతో కేశినేనిని టీడీపీ అధిష్టానం తిట్టించింది. పార్టీ నుంచి పొమ్మనలేక పొగబెట్టింది. అవమానాలు భరించలేక, కనీస గౌరవం లేని చోట ఉండటం అనవసరమని భావించి పసుపు కండువా తీసేసి వైఎస్సార్ సీపీలో చేరారు. కేశినేనితోపాటు విజయవాడ పార్లమెంట్ పరిధిలో వివిధ పదవుల్లో ఉన్న టీడీపీ కార్యకర్తలూ ఆ పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చారు.

ఈ-మార్కెటింగ్‌తో సుస్థిర ఆదాయం



స్టాల్‌లోని ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అందుబాటులో ఉన్న డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయాన్ని పొందొచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం, స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం (ఎస్ఎఫ్ఏసీ), ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) భాగస్వామ్యంతో తరంగ్ పేరుతో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకం మేళాను కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ప్రదర్శనలో 44 స్టాల్స్ ఏర్పాటు చేయగా, నాబార్డు జీఎం కేవీఎస్ ప్రసాద్, డీజీఎం సీఆర్ అబువరాజన్‌తో కలిసి స్టాళ్లను సందర్శించి వాటిని ఏర్పాటు చేసిన రైతు గ్రూపుల సభ్యులతో మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులు చేసి ఒక ఎఫ్‌పీవో ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు.

వినూత్న కార్యక్రమాలు..

కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ నెల 24 వరకు జరిగే మేళాకు ప్రజలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున తరలివచ్చి చిన్న రైతులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. నాబార్డు జీఎం కేవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం లక్ష్యంగా నాబార్డు వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. అందులో భాగంగా ప్రత్యేకంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాబార్డు డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్ చంద్రమూర్తి, ఎన్టీఆర్ జిల్లా నాబార్డు అధికారి ఎం. చౌసాల్కర్, స్మాల్‌ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం ప్రతినిధి కుల్‌వీర్ సింగ్, బ్యాంక్ ఆఫ్ బరోడా డీజీఎం చందన్ సాహు, కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్ సందర్శన

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక నూజివీడు రోడ్డులోని బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌ను ఏపీ డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డి.దేవానందరెడ్డి గురువారం సందర్శించారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ఇంటర్మీడియెట్, పదో తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పరీక్షలకు ప్రిపేర్ కావటంతో విద్యార్థులు పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలను దేవానందరెడ్డి వివరించారు. అనంతరం ఆయన పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. హెచ్ఎం తోట వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు.



జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మొక్క నాటుతున్న దేవానందరెడ్డి

ఉత్సవానికి వేళాయె



విద్యుత్ దీపకాంతులతో తిరుపతమ్మ ఆలయం

నేటి నుంచి తిరుపతమ్మ పెద్ద తిరునాళ్లు

పెనుగంచిప్రోలు: రాష్ట్ర ప్రజలచే విశేష పూజలందుకుంటున్న తిరుపతమ్మ వారి పెద్ద తిరునాళ్లకు అంతా సిద్ధమైంది. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తిరునాళ్లకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈవో కె. రమేష్‌నాయుడు, ఈఈ వైకుంఠరావు, పాలకవర్గ సభ్యుల పర్యవేక్షణలో ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. శుక్రవారం రాత్రి జరిగే అమ్మవారి కల్యాణానికి 76 అడుగుల భారీ కల్యాణ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు దూరం నుంచి చూసేందుకు వీలుగా కల్యాణ మండపం వద్ద, గ్రామంలో భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయటంతో పాటు భక్తి ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా తిలకించే అవకాశం కల్పిస్తున్నారు. అలాగే ఎల్ఈడీ స్క్రీన్‌లు ఆలయం చుట్టూ 11 ఏర్పాటు చేస్తున్నారు. కల్యాణ మహోత్సవం పలు జిల్లాల ప్రజలకు తెలిసే విధంగా ఇబ్రహీంపట్నం, ఖమ్మం జిల్లా బోనకల్లు, చిల్లకల్లు, ముండ్లపాడు, మక్కపేట క్రాస్‌రోడ్స్ వద్ద, జాతీయ రహదారిపై స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 23న, మాఘ శుద్ధ పౌర్ణమి శుక్రవారం రాత్రి 9 గంటల 23 నిమిషాలకు గోపయ్య సమేత తిరుపతమ్మవారి కల్యాణం నిర్వహిస్తారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను దంపతులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. కల్యాణం రోజు ఉదయం నుంచి దీక్షా స్వాములు తిరుముడి సమర్పిస్తారని, ఫిబ్రవరి 24న మధ్యాహ్నం జలబిందెలు, 25న ఉదయం ఉదయ పొంగళ్లు, అంకసేవ, 26న దీవెన బండారు, బోనాలు, ఫిబ్రవరి 27న పూర్ణాహుతితో పెద్ద తిరునాళ్లు ముగుస్తాయని ఈవో తెలిపారు.



గోపయ్య సమేత తిరుపతమ్మవారు

మంచి రోజులొచ్చాయ్!

కిడ్నీ రోగులకు కొండంత అండగా ప్రభుత్వం

- వైద్యశాఖ ముందస్తు చర్యలతో సత్ఫలితాలు
- ఇంటింటా స్క్రీనింగ్‌తో ముందే రోగ నిర్ధారణ
- వ్యాధులున్న తండాలకే స్పెషలిస్టు వైద్యులు
- సమీపంలోనే డయాలసిస్ కేంద్రం
- దీర్ఘకాలిక వ్యాధులున్న వారి ఇంటికే మందులు



ఎ.కొండూరులో వ్యాధులను స్క్రీనింగ్ చేస్తున్న వైద్య సిబ్బంది(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): కిడ్నీ వ్యాధుల కట్టడికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కిడ్నీ రోగులకు పరిస్థితి మరింత విషమించకుండా చూడటంతో పాటు, కొత్త రోగులు నమోదు కాకుండా చూడగలుగుతున్నారు. ఒకప్పుడు జిల్లాలో కిడ్నీ వ్యాధులు ఆందోళనకరస్థాయిలో ఉండగా, వైద్యశాఖ చేపట్టిన చర్యలతో తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ఎ. కొండూరు తండాల్లో కొత్తగా కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా అరికట్టగలిగారు. అందుకు ఇటీవల నిర్వహించిన సర్వేల్లో వెల్లడైన ఫలితాలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మరోవైపు డయాలసిస్ సేవలను సైతం విస్తృతం చేశారు. ఎ. కొండూరు తండాల నుంచి డయాలసిస్‌కు వచ్చేందుకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే వాహనం ఏర్పాటు చేసింది. మొత్తంగా కిడ్నీ వ్యాధులను కట్టడి చేయగలిగారు.

ముందస్తు చర్యలు..

విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలకు చెందిన సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్(ఎస్‌పీఎం) విభాగం వైద్యుల బృందంతో క్రానిక్ కిడ్నీ డీసీజెస్‌పై ప్రాథమిక సర్వే నిర్వహించారు. ఎన్టీఆర్‌జిల్లాలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల వైద్యులతో పాటు, ప్రభుత్వాస్పత్రిలో కిడ్నీ వ్యాధుల వైద్యులతో తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి కిడ్నీ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయించారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య బృందం నిత్యం ఆ తండాల్లో పర్యటిస్తూ కిడ్నీ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడమే కాకుండా మందులు అందిస్తున్నారు.

ఇంటికే వెళ్లి మందులు..

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటికే వెళ్లి వైద్య సిబ్బంది మందులు అందిస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వాడే మందులను సైతం సెంట్రల్ డ్రగ్‌స్టోర్స్ వారు కొనుగోలు చేసి, పోస్టు ద్వారా వారికి సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌కు పంపుతున్నారు. అక్కడి నుంచి సీహెచ్‌ఓ, ఏఎన్ఎం, ఆశాలు వెళ్లి రోగికి అందజేస్తున్నారు.

విస్తృత అవగాహన..

కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జీవనశైలి వ్యాధుల నివారణపై మరింత అవగాహన కలిగిస్తున్నారు. రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నివారించడం ద్వారా కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని సూచిస్తున్నారు. అందులోభాగంగా కళాజాత బృందాలతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్నారు. అవగాహనతోనే గుండె, కిడ్నీ, మెదడు పోటు వంటి వాటిని నివారించవచ్చని సూచిస్తున్నారు.

చెంతనే డయాలసిస్ కేంద్రం..

ఒకప్పుడు కిడ్నీ రోగులు డయాలసిస్ చేయించుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఎ. కొండూరులోనే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం తండా వాసులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో సైతం రోజుకు 100 మందికిపైగా డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో కూడా డయాలసిస్ ఉచితంగా చేస్తున్నారు.

వ్యాధుల కట్టడికి చర్యలు..



జీవనశైలి వ్యాధులపై అవగాహన కలిగించడం ద్వారా గుండె, కిడ్నీ వంటి వ్యాధుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం. వైద్య శాఖ సిబ్బంది ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. వ్యాధులను కట్టడి చేయగలుగుతున్నాం. ముఖ్యంగా ఇంటింటి సర్వేతో వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వాళ్లు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూస్తున్నాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

జాతిని జాగృతం చేసేందుకు ఐక్యత చాటాలి

ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలోని మాలలను జాగృతం చేసేందుకు అందరూ ఏకతాటిపై నిలిచి ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జై మాలమహానాడు ఆధ్వర్యంలో గురువారం జరిగిన ‘మాలల ఐక్య సంగ్రామ భేరి’ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల పునాదులపై సమాజ నిర్మాణం జరగదని నాడు బాబా సాహెబ్ అంబేడ్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. షెడ్యూల్ కులాల జోలికి వస్తే ఎవరికైనా రాజకీయ సమాధి కడతామని హెచ్చరించారు. తొలుత ఆయన కళాక్షేత్రం ఎదురుగాగల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీవీ రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మాలలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా చంద్రబాబు లబ్ధి పొందాలని చూశారని గుర్తుచేశారు. గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసిన మోదీ వర్గీకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సభకు మాలల ఐక్య సంగ్రామ భేరి జేఏసీ అధ్యక్షుడు గోగులమూడి రాము అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షుడు డాక్టర్ శావనాగ జగన్ బాబూరావు, సెక్రటరీలు నూకపెయ్యి కార్తీక్, గోవాడ సునీల్, దేవతోటి నాగరాజు, సత్తెనపల్లి కిషోర్, గేరా నాగేశ్వరరావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు, నత్త నాగేశ్వరరావు, మాలల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విక్టర్ ప్రసాద్, జేఏసీ నాయకులు

వేంకటేశ్వరుని హుండీ ఆదాయం రూ.33.64లక్షలు



కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న వాల్మీకోద్భవ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీ ద్వారా రూ.33.64 లక్షల ఆదాయం వచ్చిందని ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదుతోపాటు 11 గ్రాముల బంగారం, 522 గ్రాముల వెండి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్రభరద్వాజ్, పాలకవర్గ సభ్యులు చింతల నరసింహారావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రూపాబాయమ్మ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుల నియామకం

సాక్షి, మచిలీపట్నం: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులను నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం గురువారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విడుదల చేసిన ఈ ప్రకటనలో కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పరిశీలకుడిగా రామ్‌సుధీర్, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమకు గుబ్బా చంద్రశేఖర్, విజయవాడ ఈస్ట్ నియోజకవర్గానికి అన్నే వేణుగోపాల కృష్ణమూర్తి (చిట్టిబాబు), నందిగామకు (ఎస్సీ రిజర్వుడు) సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డిలను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఎమ్మెల్యే సార్.. సెల్ఫీ ప్లీజ్!



కంచికచర్ల(నందిగామ): ఎమ్మెల్యే సార్.. ఒక సెల్ఫీ తీసుకోమా.. అంటూ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావును విద్యార్థులు అడిగారు. ఆయన సమ్మతితో సెల్ఫీ దిగారు. మండలంలోని మోగులూరులో గురువారం ఎంపీపీ స్కూల్‌ను సందర్శించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యేను రోడ్డుపైనే విద్యార్థులు కలిసి ఫొటో దిగారు. ఆ చిన్నారులు మాట్లాడుతూ.. 'జగన్ మామయ్య మాకు చదువుకునేందుకు అన్నీ ఇచ్చారు. అమ్మ ఒడి, స్కూల్ బ్యాగులు, బూట్లు, టై, పుస్తకాలు ఇచ్చారు. బడిలో నేలపై కూర్చోకుండా రంగు రంగుల బల్లలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించారు. పాఠశాలలో మంచి భోజనం పెడుతున్నారు' అని ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే జగన్ మోహనరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలు రేపటి తరాల అభివృద్ధికి పునాదులు వేస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ విడుదల చేయాలి
– పీసీసీ చీఫ్ షర్మిల

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో మెగా డీఎస్సీ విడుదల చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చింది. గురువారం పీసీసీ చీఫ్ షర్మిల ఆంధ్రరత్న భవన్ నుంచి నిర్వహించిన చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రోడ్డుకు చేరుకున్నారు. అక్కడ ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె అక్కడి నుంచి పాదయాత్రగా ఏలూరు రోడ్డులోని స్వర్ణప్యాలెస్ వద్దకు చేరుకుని అక్కడ కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. అక్కడ నుంచి నడుచుకుంటూ పోలీసు కంట్రోల్ రూం, ఫ్లై ఓవర్ మీదుగా ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. ఆమె వెంట పీసీసీ మాజీ అధ్యక్షుడు జిడుగు రుద్రరాజు, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి ఉన్నారు. షర్మిలకు వామపక్షాలు మద్దతు ప్రకటించాయి.

శ్రీరామలింగేశ్వరుడి ఆలయానికి హంగులు

- గిరి ప్రదక్షిణకు ప్రత్యేక మార్గం
- 116 అడుగుల ఎత్తున గాలిగోపురం
- యనమలకుదురు కొండపై అన్నదానం సత్రం
- కొండపైకి వెళ్లే రహదారి విస్తరణ



కృష్ణానది తీరాన ఉన్న యనమలకుదురు ఆలయం

పెనమలూరు: కృష్ణా నది తీరాన ఉన్న యనమలకుదురు గ్రామంలో మునిగిరి కొండపై కొలువైన శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం భక్తులకు కొంగు బంగా రంలా భాసిల్లుతోంది. ఈ ఆలయం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. రెండు దశల్లో అభివృద్ధి పనులను చేట్టారు. శ్రీరామలింగేశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని వసతులూ కల్పించే పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఆలయంలోని శివలింగాన్ని పరుశురాముడు ప్రతిష్ఠించారని భక్తుల నమ్మకం.

వేగంగా గిరి ప్రదక్షిణ పనులు

యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం కొండపై ఉంది. గతంలో ఆలయయానికి రహదారి మార్గం ఉండేది కాదు. భక్తులు మెట్ల మార్గంలోనే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకునేవారు. ఆ తరువాత రహదారి నిర్మాణం చేసినా భక్తుల రద్దీతో అనేక సమస్యలు ఎదురయ్యేవి. అయితే ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు, ఆలయ అభివృద్ధి దాత సంగా నరసింహారావు ఈ ఆలయ అభివృద్ధికి నడుంబిగించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆలయంలో రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టారు. అరుణాచల క్షేత్రం మాదిరిగా భక్తులు యనమలకుదురులో గిరి ప్రదక్షిణ చేసేందుకు కొండ చుట్టూ ప్రత్యేక మార్గం ఏర్పాటు చేస్తున్నారు. గిరి ప్రదక్షిణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గిరి ప్రదక్షిణతో భక్తులు స్వామివారి మొక్కలు తీర్చుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఆలయంలో పెద్ద ఎత్తున ప్రాకారంతో పాటు 116 అడుగుల ఎత్తైన గాలి గోపురం పనులను ఇంజినీరింగ్ నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. కొండ పైనే అత్యాధునిక టెక్నాలజీతో కాటేజీ భవనం, అన్నదాన సత్రం భవనాన్ని ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. ఏడు అంతస్తుల భవనంలో ఒకటి, రెండు ఫ్లోర్లను అన్నదానం సత్రానికి, మిగిలిన ఐదు ఫ్లోర్లలో కాటేజీలు నిర్మిస్తారు. ఫ్లోర్‌కు 9 చొప్పున 45 కాటేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.

రహదారి విస్తరణ పనులు పూర్తి

శ్రీరామలింగేశ్వర స్వామిని భక్తులు దర్శించుకోవటానికి కొండ పై ఉన్న రహదారిని విస్తరించారు. గతంలో రహదారి వెడల్పుగా లేకపోవటంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో రహదారిని విస్తరించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకోని రహదారికి రెండు వైపులా రాళ్లు పడకుండా రక్షణ గోడ నిర్మించారు. ఆలయానికి ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా చేయటానికి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి, కేబుళ్ల ద్వారా విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టారు. ఆలయంలో జరుగుతున్న మొదటి దశ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. రెండో దశ పనులు మహాశివరాత్రి ఉత్సవాల తరువాత చేపట్టనున్నారు.



నిర్మాణంలో ఉన్న కాటేజీ



నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్

అదృష్టంగా భావిస్తున్నా



మహాశక్తివంతుడైన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పనులను నేను చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నా. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఉండటానికి ఇంజినీరింగ్ నిపుణులతో పనులను నాణ్యతతో చేపట్టాం. రాష్ట్రంలోనే శ్రీరామలింగేశ్వర ఆలయానికి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తా.

– సంగా నరసింహారావు,
ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు, ఆలయ అభివృద్ధి దాత

నేటి నుంచి శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు



గంపలగూడెం(తిరువూరు): మండలంలోని పెనుగొలను శివారు శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డి ప్రత్యేక కార్యక్రమాల వివరాలు గురువారం వెల్లడించారు. తొలి రోజు ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవతో ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ అర్చకులు తూమాటి యోగనందాచార్యులు, తూమాటి శ్యామసుందరాచార్యులు ప్రారంభిస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు స్వామిని పెండ్లికుమారుడి చేస్తారు. అనంతరం విశేష అర్చనలు జరుగుతాయి. సాయంత్రం ఆరుగంటల నుంచి విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అజస్రదీపారాధన, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ, భేరిపూజ, భేరితాండనం నిర్వహిస్తారు. 24వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు స్వామి తిరుకల్యాణం జరుగుతుంది. 25వ తేదీన చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు ధ్వజపట అవరోహణ, ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహిస్తారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామి వారి పవళింపు సేవతో ప్రత్యేక కార్యక్రమాలు ముగిస్తాయి. ఉత్సవాలు జరిగే మూడు రోజులూ మధ్యాహ్నం అన్న సంతర్పణ చేస్తారు.

తల్లిదండ్రుల ఆశయ సాధకులుగా విద్యార్థులు ఎదగాలి



మైలవరం: విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాల సాధకులుగా ఎదగాలని ప్రవాసాంధ్రుడు, విద్యా దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి సూచించారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లహరి–2024 రాష్ట్ర స్థాయి సాంస్కృతిక, క్రీడా పోటీలు గురువారం జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హనిమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, బృందగానం, బృంద నృత్యం, చిత్రలేఖనం, వాలీబాల్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. కృష్ణా, గుంటూరు, ఏలూరు, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, అందజేశారు. ఓవరాల్ చాంపియన్స్ ట్రోఫీని విజయవాడ నలంద కళాశాల కైవశం చేసుకుంది.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన శానిటరీ ఇన్‌స్పెక్టర్



అవనిగడ్డ: స్థానిక పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏసీబీ ఏఎస్పీ స్నేహిత్ కథనం మేరకు.. స్థానిక రెండో వార్డుకు చెందిన ఆకుల సాయికృష్ణ స్థానిక పెట్రోల్ బంకు ఎదురుగా రహదారి పక్కన నాలుగు చక్రాల తోపుడు బండిపై హోటల్ నడుపుతున్నాడు. హోటల్ ఉండాలంటే రూ.8 వేల లంచం ఇవ్వాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ డిమాండ్ చేశారు. దీంతో సాయికృష్ణ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం రసాయనాలు కలిపిన నోట్లను సాయికృష్ణ గురువారం పంచాయతీ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఇచ్చాడు. ఆ వెంటనే ఏసీబీ అధికారులు వచ్చి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్‌చార్జి డీఎస్పీ ప్రతాప్, ఎస్ఐలు శ్రీనివాస్, నాగరాజు, సురేష్, రవికుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనర్ సౌరభ్ గౌర్ తదితరులతో కలిసి గురువారం అమరావతి నుంచి పదో తరగతి, ఇంటర్ పరీక్షలు తదితరాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పలువురు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఇంటర్, మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్‌కు సంబంధించి మొదటి సంవత్సరం 40,082 మంది, ద్వితీయ సంవత్సరం 35,494 మంది చొప్పున మొత్తం 75,576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షలకు 33,007 మంది హాజరుకానున్నారని వివరించారు. ప్రశ్నపత్రాల తరలింపు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుందని, హాల్ టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈఓ) సి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి, డీఎస్ఈఓ యు.వి. సుబ్బారావు, ఏడీ కె.ఎస్.వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఇతర అధికారులు

నిర్విరామ కృషితోనే విజయం సాధ్యం

ఏపీ డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ దేవానందరెడ్డి



ఓరియంటేషన్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న దేవానందరెడ్డి

హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): కార్యాచరణ ప్రణాళిక, సమయపాలన, నిర్విరామ కృషితో ఎలాంటి పరీక్షల్లోనైనా విజయం సొంతం చేసుకోవచ్చని ఏపీ డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డి.దేవానందరెడ్డి సూచించారు. స్థానిక ఏలూరురోడ్డులోని గణపతి కాంప్లెక్స్‌లో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవానందరెడ్డి మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎదుర్కోవడంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితం తొలి మెట్టు లాంటివన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోగలమని సూచించారు. చదువుతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని, సామాజిక బాధ్యతతో మెలగాలని హితవుపలికారు. ఎంఈఓ శ్రీరామ్ బాలాసింగ్, ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సుందరరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాబు జాన్, జిల్లా అధ్యక్షుడు గౌరీ ప్రసాద్, జిల్లా కోశాధికారి పూర్ణచంద్రాచార్యులు, గన్నవరం డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

ఏపీ నగరాల కార్పొరేషన్ నూతన చైర్మన్ పోతిన శ్రీనివాసరావు



పోతిన శ్రీనివాసరావు దంపతులను గజమాలతో సత్కరిస్తున్న నగరాల కులస్తులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): దేశంలో బీసీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా చేయని విధంగా బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ నగరాల కార్పొరేషన్ నూతన చైర్మన్ పోతిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ఆయన గురువారం చిట్టినగర్‌లోని నగరాల శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టినగర్ సెంటర్‌లోగల సర్దార్ మరుపిళ్ల చిట్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌కు చేరుకుని అందులోని చైర్మన్ చాంబర్‌లో బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. నగరాల సామాజికవర్గానికి చెందిన పలువురు పోతిన శ్రీనివాసరావు దంపతులను గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తనను గుర్తించి నగరాల కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన గురుతర బాధ్యతలను నిబద్ధత, చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని చెప్పారు. నగరాల సామాజికవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడంలో ఇతోధికంగా సేవ చేస్తానని తెలిపారు. నగరాల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు మజ్జి శ్రీదేవి, శీరంశెట్టి వెంకటరావు, నగరాల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, నగరాల కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పోతిన శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

మాత, శిశు మరణాలను నివారించాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, ఇతర అధికారులు

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో మాతా, శిశు మరణాలు జరగకుండా నియంత్రించాలని కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మాత, శిశు మరణాలపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు ప్రసవించే సమయంలో వారి పరిధిలోని ప్రభుత్వాస్పత్రుల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భవతుల ఇష్టపూర్వకంగా సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లినప్పుడు అక్కడ వైద్యులు ప్రసవానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పించారో, లేదో పరిశీలించాలన్నారు. ప్రసవానికి సంబంధించిన వసతులు లేవని గుర్తించిన ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను చేపట్టి పరీక్షలు చేయటంతో పాటు మందులు ఇచ్చి వారి ఆరోగ్య సంరక్షణ కోసం ఎంతో జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు నిర్లక్ష్యంగా ఉండటం సరైనది కాదని స్పష్టం చేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. టిఫా స్కానింగ్ కోసం జిల్లాలో 11 ఆరోగ్యశ్రీ ఆస్పత్రులను ఎంపిక చేశామని అక్కడ తప్పనిసరిగా స్కానింగ్ చేయించేలా చూడాలన్నారు. సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో జి. గీతాబాయి, డీసీహెచ్ఎస్ శ్రావణ్‌కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ సతీష్‌కుమార్, మచిలీపట్నం జీజీహెచ్ పర్యవేక్షకులు రమేష్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ ఎస్ సువర్ణ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు

- రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆర్థిక సాయం
- ఆంధ్రా హాస్పిటల్‌లో జరగనున్న ఆపరేషన్లు



డాక్టర్ రామారావుకు చెక్కు అందజేస్తున్న రోటరీ జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావు తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ముందుకొచ్చింది. విజయవాడ ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో ఈ గుండె శస్త్ర చికిత్సలు చేసేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆంధ్రా హాస్పిటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో 76 మంది చిన్నారుల గుండె శస్త్ర చికిత్సలకు అవసరమైన రూ.65.22 లక్షలను చెక్కు రూపంలో రోటరీ ప్రతినిధులు ఆస్పత్రి పీడియాట్రిక్ చీఫ్ డాక్టర్ పి.వి.రామారావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు మాట్లాడుతూ.. రోటరీ అనేక కార్యక్రమాల ద్వారా 80 ఏళ్లుగా సమాజానికి సేవ చేస్తోందన్నారు. వైద్య, విద్య, వృత్తి, ఆర్థిక రంగాల్లో పేద, బడుగు, బలహీనవర్గాలకు సముచిత సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆంధ్రా హాస్పిటల్స్‌తో కలిసి పిల్లలకు ఉచిత గుండె శస్త్ర చికిత్సల ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. వైద్య సేవలకు నిధులు సమకూర్చడంలో రోటరీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు చైర్మన్ డాక్టర్ జి.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. పేద వారికి వైద్యం అనేది రోటరీ ప్రమాణాల్లో ఒకటన్నారు. డాక్టర్ పి.వి.రామారావు మాట్లాడుతూ.. తమ ఆస్పత్రిలో ఎనిమిదేళ్లుగా నాలుగు వేల మంది చిన్నారులకు గుండె సర్జరీలు చేశామన్నారు. ఈ సమావేశంలో కార్డియాక్ సర్జన్ డాక్టర్ దిలీప్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విక్రమ్, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జె.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిస్నెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

■ One Sitting BA, BCOM, BSC, B.Tech, BPT, BPED, Agbsc pharmacy, ANM, GNM, BSC Nursing, LLB, Phd, Ph: 8919213858

REAL ESTATE
PLOT FOR SALE
■ ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లకు విచ్చేయుచున్న భక్తులకు శుభాకాంక్షలు. నెప్పల్లిలో శ్రీ కృష్ణసాయి ఎస్టేట్ వెంచర్స్ ఆఫర్ CRDA ప్లాట్స్ గజం 6900/-. సంప్రదించండి. ✆ 89048 05198

SERVICES
BUSINESS OFFER
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్స్ అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టోబేకర్ అగ్రికల్చర్ ఏజెంట్‌లకావలెను. DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 92814 06790, 96889 22273

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

WANTED
■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ + జీ: 15-18 వేలు, ఏజెంట్లకు 5 వేలు బోనస్ ✆ 92814 52843, 92814 52838

■ విజయవాడలో సెక్యూరిటీ గార్డులు కావలెను 12 గం. డ్యూటీ, జీతం: 15,000/-, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 12 గం॥కు జీతం: 18,000/- నైట్ డ్యూటీ మాత్రమే ఉన్నవి. ✆ 86393 88373

■ విజయవాడ అంబాపురం & గోశాల పరిసరాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th P/F, Only Male, వ: 32-55, జీ: 11 వేలు, డ్యూటీ 12 గం ✆ 7386012524, 9640141999

■ మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల F ఇన్‌చార్జ్ కావలెను. జీ: 20,000/-, F రిసెప్షనిస్ట్, జీ: 15,000/- కావలెను. Q: డిగ్రీ, అశోక్‌నగర్, VJA-7 ✆ 8790 599 799

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు విజయవాడలో పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి ✆ 63001 58903

■ మహిళలకు మాత్రమే. టీం లీడర్స్ కావలెను జీతం + ఇన్సెంటివ్ 35K. వయస్సు 25/45. డోర్ టూ డోర్ బిజినెస్ కార్డు పంచుటకు రోజుకి 700. అనుభవం ఉన్న టెలీకాలర్ ఇంటి నుండి చేయుటకు ✆ 90524 70111

■ ఫెడరల్ బ్యాంక్ ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌తో మీ భవిష్యత్తును పెంచుకోండి! మా సర్టిఫైడ్ టాలీ ప్రోగ్రామ్‌లో చేరండి - ఫీజు లేదు, విజయం మీదే! ✆ 87146 92748

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9030675274

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుటవారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520

■ సెక్యూరిటీ గార్డులు కావలెను : విజయవాడ MG రోడ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్ ఏరియాలో పని చేయుటకు. జీతము : 14,000/-. ✆ 80994 44758, 96401 48367

■ Wanted Agency Collection Managers, Team Leaders, Field Executives and Lady Telecaller's. Contact: 99660 32226, 81218 18547

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మెసేజ్‌లు పంపుటా వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463

■ ఫిమేల్ హాస్టల్ ఇన్‌చార్జీలు కావలెను. జీతము: 10,000/- నుండి 12,000/- వరకు ఇవ్వబడును. భోజనం మరియు వసతి ఇవ్వబడును. మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. సంప్రదించండి ఫోన్ : 91000 24059

■ విజయవాడలో గల మా ఆఫీసు నందు వర్క్ చేయుటకు ఫిమేల్ కస్టమర్ సపోర్టివ్ స్టాఫ్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన, శాలరీ: 12,000/- వ: 18-32 సం॥. ✆ 70956 56039, 70367 71916

■ మెడ్‌ప్లస్ ఫార్మసీ విజయవాడ లోని మెడికల్ షాపులో పని చేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. గోడౌన్లో పని చేయుటకు పురుషులు మరియు సెక్యూరిటీ గార్డులు (పు) కావలెను. PH: 9392900473, 9014114439

■ We Hiring Sales Executives for East, West and Krishna Districts Qua: Any Degree, Exp: 6 Months to 1 Year Salary: Rs. 20,000/- + Incentives. PH: 9246336624

■ పట్నవాసి కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసే వారికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్ 9014885406

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని విశ్వసించి పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్
సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
7995092112 | 9010131135 | 9505507329 | ఉయ్యూరు, కంకిపాడు 9010577706 | గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా • కృష్ణాజిల్లా రూ.600/- రూ.150/- + 5% GST

క్లుప్తంగా

భక్తులకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు



ఉయ్యూరు: భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. ఉయ్యూరు పట్టణంలో నిర్వహిస్తున్న వీరమ్మతల్లి తిరునాళ్లలో భక్తుల సౌకర్యార్థం తాగునీటి పంపిణీని గురువారం ప్రారంభించారు. గండిగుంట సర్పంచ్ గెత్తం అనుపమ, పార్టీ నాయకుడు గెత్తం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ పంపిణీ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా కేంద్రాలను మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. తిరునాళ్లలో కల్పించిన వసతులపై ఆరా తీశారు. సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు చేపడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, నాయకులు పినమాల నాగకుమార్, ఎంపీటీసీ సభ్యుడు బందెల శ్రీనివాసరావు, ఎంజే రవి, పల్లె అశోక్, దిరిశం ఇందిరాప్రియదర్శిని, పాలడుగు శివజ్యోతి పాల్గొన్నారు.

25న డాక్టర్ జీవీ పూర్ణచందు సాహితీ స్వర్ణోత్సవ సంబరం

విజయవాడకల్చరల్: కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు సాహితీ స్వర్ణోత్సవ సంబరం ఈ నెల 25వ తేదీన పూర్ణచందు సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో బందరురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త గుత్తికొండ సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో పూర్ణచందు రచించిన సాంపైన తెలుగు గ్రంథం ఆవిష్కరణ, అంకిత సభ జరుగుతుందన్నారు. జీవీ పూర్ణచందు 50 ఏళ్ల సాహితీ ప్రస్థానం గురించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు, కవులు, పరిశోధకులు ప్రసంగిస్తారని తెలిపారు.

ఐసీడబ్ల్యూఏలో మోడరన్ విద్యార్థులకు ర్యాంకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ (ఐసీడబ్ల్యూఏ) కోర్సు ఇంటర్, ఫైనల్ పరీక్షా ఫలితాల్లో తమ విద్యాసంస్థలోని విద్యార్థులు జతీయ స్థాయిలో ర్యాంకులు పొందారని మోడరన్ అకాడమీ చైర్మన్ సుంకర పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లేపలి సాయిలక్ష్మి స్నేహలత ఫైనల్‌లో 38వ ర్యాంకు, ఒంటెద్దు లోకనాథేశ్వరరెడ్డి ఫైనల్‌లో 48వ ర్యాంకు, గుళ్లతోటి అజయ్ ఇంటర్‌లో–42వ ర్యాంకు సాధించారన్నారు. గత 37 సంవత్సరాలుగా తమ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు సీఎంఏ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు అకాడమీ తరఫున అభినందనలు తెలిపారు.

విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కృషి

పాయకాపురం(విజయవాడరూరల్): భారతదేశంలో విద్యాభివృద్ధికి కేంద్ర మాజీ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కృషి చేశారని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా అన్నారు. 61వ డివిజన్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆజాద్ నీతికి, నిజాయతీకి నిలువెత్తు ప్రతిరూపమన్నారు. భారతరత్న అవార్డు గ్రహీత, స్వాతంత్ర్య సమర యోధుడైన ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకొని ఆజాద్ ముస్లిం కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. తొలుత ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 61వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండీ రఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ కాలేషా, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ మౌలాలి, 61వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఎండీ షబానా, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ :

99122 20539, 90101 31135

Office mail : sakshiads@gmail.com

వలంటీర్ల సేవలను ప్రపంచం గుర్తించింది

- ఉత్సాహంగా వలంటీర్లకు వందనం
- తూర్పులో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం
- ఎంపీ కేశినేని నాని

గుణదల(విజయవాడతూర్పు): కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు చాలా విలువైనవని, ఆ సేవల ద్వారా వలంటీర్ వ్యవస్థను ప్రపంచం గుర్తించిందని ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. 5వ డివిజన్ పరిధిలోని క్రీస్తురాజపురం క్రైస్ట్ ద కింగ్ స్కూల్ ప్రాంగణంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ నాని మాట్లాడుతూ.. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. సంక్షేమ వారధులుగా వలంటీర్లు పనిచేస్తున్నారని తెలిపారు. పేదల నాడి తెలిసిన నాయకుడిగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించే దిశగా ఆయన అనుసరిస్తున్న విధి విధానాలు జన రంజకంగా ఉన్నాయని చెప్పారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఆయన సఫలీకృతమయ్యారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తన పాలనా వైవిధ్యాన్ని చూపారని తెలిపారు. వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా చేర్చడం హర్షణీయమన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికి తలమానికం..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంస్కరణలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని ఎంపీ నాని అన్నారు. ముఖ్యంగా వలంటీర్లు ప్రజా క్షేత్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కరోనా వ్యాధి ప్రబలిన ఆ పరిస్థితులలో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు అండగా నిలిచి భరోసా కల్పించిన ఘనత వలంటీర్లకు దక్కిందని తెలిపారు. కరోనా తరువాత యావత్ భారతదేశం ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వలంటీర్ వ్యవస్థను గుర్తించిందన్నారు. ప్రజలకు చేరువైన వలంటీర్లు ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులుగా మారారని పేర్కొన్నారు. ఇంత ఘనత సాధించిన వలంటీర్లకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తారని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.



క్రీస్తురాజపురంలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీ కేశినేని నాని, దేవినేని అవినాష్ తదితరులు

చంద్రబాబువి గ్రాఫిక్స్ రాజకీయాలు..

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని ఎంపీ కేశినేని నాని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతిని సింగపూర్ నగరంగా తీర్చిదిద్దుతానని కేవలం గ్రాఫిక్స్‌తో ప్రజలను మోసం చేశారని దుయ్యబెట్టారు. రాజధాని కోసం శాశ్వత సచివాలయాన్ని నిర్మించలేని చంద్రబాబు రాష్ట్రంలో నేడు 25 వేల వార్డు సచివాలయాలను నిర్మించిన సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. వేల ఎకరాల్లో ఫిల్మ్ సిటీని నిర్మించుకుని సేద తీరుతున్న రామోజీరావు, ఏబీఎన్ చానల్ రాధాకృష్ణకు గానీ రాష్ట్రాభివృద్ధి కనబడటం లేదా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకులు, పచ్చ మీడియా కలిసి ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కోట్లాది రూపాయలతో అభివృద్ధి..

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు అభివృద్ధి పనుల నిమిత్తమై 660 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. కృష్ణలంక ప్రాంతంలో రిటైనింగ్ వాల్, అన్ని డివిజన్లలో మౌలిక వసతులు, కొండ ప్రాంతాలలో మెట్ల మార్గాలు ఇలా సకల సదుపాయాలతో తూర్పు నియోజకవర్గం అభివృద్ధి సాధించిందన్నారు. కానీ ఈ అభివృద్ధి అంతా తానే చేసినట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెబుతూ.. నీచ రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు నిజమైన నాయకులెవరో తెలిసిందని, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలు మద్దతుగా ఉన్నారని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వార్డు వలంటీర్లను సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు అంబడిపూడి నిర్మలాకుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, కలపాల అంబేడ్కర్, వియ్యపు అమర్‌నాథ్, అధికారులు, నాయకులు, 2, 3, 5, 6, 7, 8 డివిజన్ల వలంటీర్లు పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం



సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్(కేడీసీసీ) రైతులకు, స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందజేస్తూ, నిరంతరం వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సత్యనారాయణపురం, గిరివీధిలో గురువారం కేడీసీసీ బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవంలో ఆ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, విజయవాడ ఎంపీ కేశినేని నానితో కలిసి ఎమ్మెల్యే విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. రైతులు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంలో కేడీసీసీ బ్యాంక్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. జిల్లాలో రూ.11 వేల కోట్ల టర్నోవర్‌తో జాతీయ స్థాయి బ్యాంకులతో పోటీపడుతూ 57 శాఖల ద్వారా నిరంతరం తమ సేవలు అందిస్తోందని చెప్పారు. రైతులు, మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి, కెడిసిసి బ్యాంక్ సీఈఓ అమృతలూరి శ్యామ్ మనోహర్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ నిత్యాన్నదానానికి కూరగాయలు అందజేత

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టీటీడీ నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి నగరం నుంచి దాతలు కూరగాయలు పంపారు. నక్కలరోడ్డు వద్ద కూరగాయల వ్యాన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఇటీవల మృతి చెందిన ధార్మిక వేత్త మండవ కుటుంబరావు స్ఫూర్తితో మరడ నాగేంద్ర ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి కూరగాయలు సమకూర్చారు. ఈ సందర్భంగా కూరగాయల వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. దాతల ధార్మిక సేవ అభినందనీయమన్నారు. టీటీడీ నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి నిత్యం లక్షల మంది హాజరవుతారన్నారు. కూరగాయల పంపిణీ ద్వారా వారందరికీ సేవ చేసినట్లేనన్నారు. మానవ సేవే మాధవ సేవ అని పేర్కొన్నారు. ఇటువంటి సేవలు అందించేందుకు ఆర్థిక శక్తితో పాటు భగవంతుని అనుగ్రహం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఇటువంటి సేవలకు పునాది వేసిన దివంగత మండవ కుటుంబరావు బాటలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగేంద్ర బృందం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దాతలను కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ బుర్రా అనూప్, పూజిత, ధూళిపాళ సాయి ప్రశాంత్, సత్య ప్రణతి, ప్రణవ్, ఆకుల వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, చందన, తరుణ్, భాగన్‌లాల్, ముత్యాల రిషాన్, అక్షయ ఫార్మసీ అధినేత వివేక్, బాలాజీ ఫాస్ట్‌ఫుడ్ నిర్వాహకులు కొప్పుల వెంకటేశ్వరరావు, సీహెచ్ వెంకటరత్నం, శారద, డాక్టర్ కర్నాటి జనార్దన్ చౌదరి పాల్గొన్నారు.



జెండా ఊపి లారీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, శేషు తదితరులు

పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): తాము చదువుకున్న కళాశాలలోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి ప్రతి ఏటా నగదు బహుమతులను అందజేయడం అభినందనీయమని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయసారథి తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 1958 నుంచి 1976వ సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ట్రిపుల్ ఈ కోర్సు చదువుతున్న వారిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను కళాశాల ఆవరణలో సెమినార్‌లో గురువారం అందజేశారు. ప్రిన్సిపాల్ విజయసారథి హాజరై నగదును, ప్రశంసా పత్రాలను అందించారు. పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు భీమా నాయక్, మధు, గోపిచంద్, రాకేష్, భానుమూర్తి, ప్రకాశరావు, ఎంవీ బాబు, శ్రీనివాసరెడ్డి, భాగ్యమల్లేశ్వరరావు, మాజీ ప్రిన్సిపాల్ ఎస్‌వీ.రావు పాల్గొన్నారు.



విద్యార్థికి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న అధ్యాపకులు

బాలబాలికలు పోటీతత్వం అలవర్చుకోవాలి

విజయవాడకల్చరల్: బాల బాలికలు పోటీతత్వం అలవర్చుకోవాలని ప్రముఖ న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. ప్రసన్న భారతి సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని శిశు విద్యామందిర్‌లో గురువారం సంస్థ బాల బాలికలకు నిర్వహించిన వివిధ అంశాల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. బాల బాలికలలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభకు మెరుగులు దిద్దాల్సిన అవసరముందన్నారు. మాతృభాషలో విద్యాబోధన వల్ల ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలుగు భాషలోని మాధుర్యం అందరికీ అందించాలన్నారు. ప్రసన్న భారతి సంస్థ వ్యవస్థాపకుడు వలివేటి శివరామకృష్ణ మూర్తి మాట్లాడుతూ.. నగరంలోని 18 పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, తెలుగు తనం, పద్యగానం, తెలుగులో ఒక్క నిమిషం, చూసిరాత, దేశ భక్తి గీతాలాపన, పద్యధారణ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విజ్ఞాన విహార్ పాఠశాల అధ్యాపకులు జీవీ షణత్ కృష్ణ, పారిశ్రామిక వేత్త మండపాటి నాగరాజు, బోజడ్ల నాగరాజు, వివిధ పాఠశాలలకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. నిర్వాహకులు విజేతలకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.



విజేతలతో న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా, శివరామకృష్ణ, నాగరాజు తదితరులు

మధుర స్వరాల సంగీత దర్శకుడు కేవీ మహదేవన్

విజయవాడకల్చరల్: మధుర స్వరాల సంగీత దర్శకుడు కేవీ మహదేవన్ అని విశ్వమాతా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో గురువారం సినీ సంగీత దర్శకుడు కేవీ మహదేవన్ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. రమాసత్యనారాయణ మాట్లాడుతూ.. కేవీ మహదేవన్ 275 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారని తెలిపారు. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ.. కేవీ మహదేవన్ ఎన్నో విజయవంతమైన చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మళయళం చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారని చెప్పారు. కొప్పరపు ఉమాబలరామ్, సుధారాణి, విష్ణు ప్రియ, డాక్టర్ భాగ్యశ్రీ, గుడిపాటి హరికృష్ణ, డి.చంద్రశేఖర్ కేవీ మహదేవన్ సంగీత దర్శకత్వం వహించిన చిత్రాలను గానం చేశారు. సాంస్కృతిక సంస్థల ప్రతినిధి బీవీ వీరభద్రరావును నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ పోలీస్ అధికారి కె.డేవిడ్‌రాజు, వివిధ సంస్థల ప్రతినిధులు కొప్పుల ఆనంద్, చావా నరసింహారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమా సత్యనారాయణ, వేదికపై బలరామకృష్ణ మూర్తి, విజయలక్ష్మి తదితరులు

గురుకుల కళాశాలలో సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం



మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గురువారం జనశిక్షణ సంస్థాన్ సౌజన్యంతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ.. తాము జనశిక్షణ సంస్థాన్ సహకారంతో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న గృహావసర వస్తువులు, ఐస్‌క్రీమ్‌ల తయారీలో విద్యార్థినులకు శిక్షణ నిమిత్తం సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించామన్నారు. విద్యార్థినులు అందరూ డిగ్రీతో పాటుగా ఆర్థిక స్వావలంబనను కలిగించే నైపుణ్యాలను విధిగా పెంచుకోవాలని సూచించారు. అనంతరం శిక్షకులు రమేష్ ఐస్‌క్రీమ్ తయారీ, గృహావసర వస్తువుల తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, సుమిత్ర, సత్యవాణి, బాలకృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రమాదశాత్తు మేడపై నుంచి కింద పడి గాయాలపాలైన వ్యక్తి గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సౌమ్య థియేటర్ సమీపంలోని రాజీవ్‌శర్మనగర్‌కు చెందిన ఉయ్యూరు కృష్ణకుమారి, శివనాగేశ్వరరావు భార్యభర్తలు. శివనాగేశ్వరరావు(43) బీరువాల కంపెనీలో పని చేస్తుంటాడు. ఈ నెల 8వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో శివనాగేశ్వరరావు మేడ మొదటి అంతస్తుపై నుంచి కిందపడ్డాడు. దీంతో శివనాగేశ్వరరావుకు గాయాలు కాగా గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఈ నెల 19న అతడిని గుంటూరులోని ప్రభుత్వాస్పత్రికి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం శివనాగేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.


చీటింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన కేసులో కొత్తపేట పోలీసులు గురువారం ఒకరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన గద్దం రోజారాణితో పాటు మరో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని పెదపాడు మండలం వట్లూరుకు చెందిన మాపులేటి దుర్గా వరప్రసాద్ నాగేంద్ర పవన్‌కుమార్ అలియాస్ పవన్‌కుమార్ రూ.లక్షలు వసూలు చేశాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచాడు. నిందితుడిని విజయవాడ సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

26 నుంచి సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సు ప్రారంభం

గన్నవరం: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్‌లో ఈ నెల 26వ తేదీ నుంచి జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ ప్రారంభమవుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ శిక్షణకు అర్హులుగా పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు స్థానికంగా ఉండే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు శిక్షణ కోసం 94940 05725 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యాభివృద్ధికి జగనన్న కృషి



కంకిపాడు: విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని డీసీఎంఎస్, రక్ష ఫౌండేషన్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. మండలంలోని ప్రొద్దుటూరు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రక్ష ఫౌండేషన్ ద్వారా అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. స్నిగ్ధ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాభివృద్ధి, పాఠశాలల్లో వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర, సోదరి క్రాంతిలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీని గెలిపిస్తే చేసే అభివృద్ధి గురించి ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రజలకు మంచి జరగాలంటే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని వారు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు ఎన్ని రకాలుగా మేలు జరుగుతుందో తెలియచేస్తున్నారు. ఏదో ఎన్నికల కోసం పనులు చేయడం కాకుండా, అధికారంలోకి వచ్చిన తొలి రోజూ నుంచే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అంతేకాకుండా నాలుగున్నరేళ్లగా దేవినేని అవినాష్ ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని, మీరంతా ఆశీర్వదించాలని కోరుతున్నారు. కాగా గురువారం దేవినేని క్రాంతి 11వ డివిజన్‌లోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమం రోడ్డు, పీఎన్‌టీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించగా, దేవినేని సుధీర 4వ డివిజన్‌లో ట్రెజరీ ఎంప్లాయిస్ కాలనీలో పర్యటించారు. వీరి పర్యటనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. వీరు ఓపిగ్గా ప్రభుత్వం ఏమి మంచి చేస్తుంది, మళ్లీ ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరాన్ని తెలియచేస్తున్నారు. వారి వెంట కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ట్రెజరీ కాలనీ వాసులతో దేవినేని సుధీర, గల్లా పద్మావతి, ప్రవల్లిక

అభివృద్ధిలో విజయవాడ నగరం ముందంజ

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అన్ని రంగాల్లో అభివృద్ధిలో విజయవాడ నగరం ఎంతో ముందుందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్‌తో కలిసి మేయర్ భాగ్యలక్ష్మి 41, 42, 43వ డివిజన్లలో వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డు బీటీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 కోట్ల నిధులతో బీటీ రోడ్డు, పేవర్ బ్లాక్ వేసేందుకు శంకుస్థాపన చేశామన్నారు. కేవలం శంకుస్థాపనలే కాకుండా నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం కూడా చేస్తామన్నారు. ఈ రోడ్డుకు 900 మీటర్ల పొడవైన కాలుష్య రహితమైన డస్ట్ ఫ్రీ రోడ్ వేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొహమ్మద్ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్యరెడ్డి, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్

3న దివ్యాంగుల క్యాంప్

విజయవాడకల్చరల్: భారత వికాస్ పరిషత్ విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ ఆదివారం దివ్యాంగులకు క్యాంప్(కృత్రిమ అవయవ దానం) నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఎంవీఎస్ఎస్‌వీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాయకాపురం ఉడా కాలనీలోని భారత్ వికాస్ ఫౌండేషన్‌లో జరిగే కార్యక్రమంలో దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు, మూవింగ్ హ్యాండ్స్, పుట్ పోలియో వచ్చిన వారికి క్యాలీపర్స్, వీల్ చైర్స్ అందజేస్తామన్నారు. శిబిరంలో ముందుగా కొలతలు తీసుకుని, అనంతరం వ్యక్తిగతంగా పరికరాలు ఇస్తామని చెప్పారు. ఉచిత పేర్ల నమోదుకు 9440 532 895 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
మెయిన్ బ్రాంచి, నూజివీడు, కృష్ణా జిల్లా.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

శ్రీమతి షేక్ ముంతాజ్ బేగం, భర్త: మీరావలి
డోర్ నెం.33-40/1-8/1, [illegible], విజయవాడ-520004
అకౌంట్ నెం. హెచ్‌ఎల్: 41702052729, టాపప్: 41833217159
సార్/మేడమ్,

మీరు మెయిన్ బ్రాంచి, నూజివీడు, కృష్ణా జిల్లా నుంచి ఈ దిగువ [illegible] హోమ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు లోన్ ది. 01-02-2024వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.41,73,204/- (రూ.26,53,955/- + రూ.15,19,249/-) [illegible]

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

[illegible] విజయవాడ [illegible] డోర్ నెం.08-2-16/2, పాత డోర్ నెం.68-2-16/1, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073132372, కొత్త అసెస్‌మెంట్ నెం.261034, పాత అసెస్‌మెంట్ నెం.32537, [illegible] నెం.87/2లోని 67.6 చ.గజాల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్, [illegible] నెం.5301/2020, తేది:28-09-2020, [illegible]

శ్రీమతి షేక్ ముంతాజ్ బేగం, భర్త: మీరావలి [illegible] ది.12-02-2024వ తేదీన డిమాండ్ నోటీసును [illegible] ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. [illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible] SARFAESI చట్టం, 2002 [illegible]

[illegible]

తేది : 22-02-2024
ప్రదేశం : నూజివీడు

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	535	73,158
నిఫ్టీ ▲	162	22,217

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	15,960	▲ 379
డోజోన్స్	38,878	▲ 265
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,684	▲ 22
డాక్స్	17,370	▲ 252
షాంఘై	2,988	▲ 37
నికాయ్	39,099	▲ 836

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో) ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత)	62,155	▼ 103
బంగారం (99.5 స్వచ్ఛత)	61,906	▼ 103
వెండి (కిలో)	70,396	▼ 312

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.51	83.53
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	103.62	106.16
€	యూరో	ఒకటి	88.61	90.97
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	54.76	56.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	53.58	55.50
S$	సింగపూర్ డాలర్	ఒకటి	59.41	64.01
SAR	సౌదీ రియాల్	పదింటికి	21.22	22.79
UAE D	యూఏఈ దిర్హామ్	పదింటికి	21.96	23.49
¥	చైనా యువాన్	పదింటికి	10.42	12.49

మారుత్ డ్రోన్స్‌కు తొలి యుటిలిటీ పేటెంట్

డ్రోన్ల సాయంతో వరిసాగు



హైదరాబాద్: మారుత్ డ్రోన్స్ ప్రపంచంలోనే తొలి యుటిలిటీ పేటెంట్‌ను (మేథో సంపత్తి హక్కు) 20 ఏళ్ల కాలానికి సొంతం చేసుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వర్సిటీ (పీజేటీఎస్ఏయూ) సహకారంతో మారుత్ డ్రోన్స్ అభివృద్ధి చేసిన డైరెక్ట్ సీడింగ్ డ్రోన్‌కు ఈ పేటెంట్ దక్కింది. క్షేత్రస్థాయిలో వరిసాగు కోసం డైరెక్ట్ సీడింగ్ డ్రోన్లను విస్తృతంగా వినియోగించే దిశగా పనిచేయనున్నట్టు సంస్థ ప్రకటించింది. 2030 నాటికి మిలియన్ హెక్టార్లలో విత్తు నాటాలన్న లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకున్నట్లు మారుత్ డ్రోన్స్ వ్యవస్థాపకుడు, సీఈవో ప్రేమ్ కుమార్ విస్లావత్ తెలిపారు.

మూడేళ్లలో రూ. 10 వేల కోట్ల ఆదాయం

డెకరేటివ్ పెయింట్స్ వ్యాపారంలోకి ఆదిత్య బిర్లా గ్రూప్



న్యూఢిల్లీ: కొత్త వెంచర్ అయిన డెకరేటివ్ పెయింట్స్ వ్యాపార విభాగం నుంచి వచ్చే మూడేళ్లలో రూ. 10,000 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా తెలిపారు. అప్పటికల్లా లాభాల్లోకి మళ్లగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిర్లా ఓపస్ బ్రాండ్ కింద డెకరేటివ్ పెయింట్ల వ్యాపారంతో పాటు మూడు పెయింట్ ప్లాంట్లను గురువారం ఆయన ప్రారంభించారు. పానిపట్ (హరియాణ), లూధియానా (పంజాబ్), చెయ్యార్ (తమిళనాడు)లో ఈ ప్లాంట్లు ఉన్నాయి. బిర్లా ఓపస్ పెయింట్లు మార్చి నుంచి పంజాబ్, హరియాణ, తమిళనాడులో లభ్యమవుతాయి. జూలై నుంచి 1 లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాల్లో ఇవి లభిస్తాయని బిర్లా చెప్పారు. ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి 6,000 పట్టణాలకు కార్యకలాపాలు విస్తరించాలని నిర్దేశించుకున్నట్లు వివరించారు. గ్రూప్‌లో కీలకమైన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ గతేడాది డెకరేటివ్ పెయింట్ల వ్యాపారంలోకి అడుగు పెడుతున్నట్లు ప్రకటించింది. 2025 నాటికి రూ. 10,000 కోట్లతో దేశీయంగా ఆరు తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే రూ. 5,000 కోట్లు వెచ్చించినట్లు బిర్లా ఓపస్ బిజినెస్ హెడ్ హిమాంశు కపానియా తాజాగా చెప్పారు. దేశీయంగా డెకరేటివ్ పెయింట్స్ మార్కెట్ దాదాపు రూ. 80,000 కోట్ల స్థాయిలో ఉంది. ఏషియన్ పెయింట్స్, బర్జర్ పెయింట్స్, నెరోలాక్, అక్జో నోవెల్ (డ్యూలక్స్) ఈ విభాగంలో దిగ్గజాలుగా ఉన్నాయి.

వొడా ఐడియా నిధుల బాట

- ఈ నెల 27న బోర్డు సమావేశం
- కంపెనీ బలిమికి కట్టుబాటు
- కుమార మంగళం బిర్లా వెల్లడి

న్యూఢిల్లీ: మొబైల్ టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా నిధుల సమీకరణకు ప్రతిపాదించింది. ఈ అంశంపై చర్చించేందుకు కంపెనీ బోర్డు ఈ నెల 27న సమావేశం కానున్నట్లు కంపెనీ పేర్కొంది. నిధుల సమీకరణకున్న అన్ని అవకాశాలను బోర్డు పరిశీలించనున్నట్లు తెలియజేసింది. రైట్స్, పబ్లిక్ ఆఫర్, ప్రిఫరెన్షియల్ కేటాయింపులు, క్విప్ తదితర మార్గాలతోపాటు.. ఒకేసారి లేదా దశలవారీగా నిధుల సమీకరణకు తెరతీసే అంశంపై నిర్ణయించనున్నట్లు వివరించింది. వెరసి ఈక్విటీ లేదా రుణ మార్గాలలో నిధుల సమీకరణ చేపట్టనున్నట్లు బీఎస్ఈకి వొడాఫోన్ ఐడియా తాజాగా వెల్లడించింది.



విదేశీ ఇన్వెస్టర్లకు చోటు

నగదు సవాళ్లను ఎదుర్కొంటున్న వొడాఫోన్ ఐడియా కంపెనీ బలిమికి కట్టుబడి ఉన్నట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమారమంగళం బిర్లా తాజాగా స్పష్టం చేశారు. బిర్లా గ్రూప్ డెకరేటివ్ పెయింట్ల బిజినెస్‌లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా వొడాఫోన్‌లో విదేశీ ఇన్వెస్టర్లకు చోటు కల్పించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అయితే బోర్డులో విదేశీ ఇన్వెస్టర్లు ఎప్పుడు ప్రవేశిస్తారన్న అంశంపై ఇప్పుడే చెప్పలేమన్నారు. ఇందుకు వ్యూహాత్మకంగా తగిన ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. వొడాఫోన్ ఐడియాలో ఆదిత్య బిర్లా గ్రూప్ సహప్రమోటర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. కాగా.. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం(అక్టోబర్–డిసెంబర్)లో కంపెనీ రూ. 6,986 కోట్లకు నికర నష్టాన్ని తగ్గించుకుంది. గతేడాది(2022–23) ఇదే కాలంలో రూ. 7,990 కోట్ల నష్టం ప్రకటించింది. దాదాపు రూ. 756 కోట్ల అనూహ్య లాభాలు నష్టాలు తగ్గేందుకు సహకరించాయి. భారీ రుణ భారాన్ని మోస్తున్న వొడాఫోన్ ఐడియా మొబైల్ టెలికం రంగంలోని ప్రత్యర్థి సంస్థలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొంటోంది.

నిధుల సమీకరణ వార్తలతో వొడాఫోన్ ఐడియా షేరు బీఎస్ఈలో 6.3 శాతం జంప్‌చేసి రూ. 16.30 వద్ద ముగిసింది.

-542 నుంచి +535

కనిష్టాల నుంచి మార్కెట్ ర్యాలీ



- నాలుగో రోజు నిఫ్టీ సరికొత్త రికార్డు
- ట్రేడింగ్‌లో భారీ ఒడిదుడుకులు

ముంబై: మిడ్‌సెషన్ నుంచి ఆటో, ఐటీ, టెక్నాలజీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో స్టాక్ సూచీలు గురువారం కనిష్ట స్థాయిల నుంచి బౌన్స్ బ్యాక్ అయ్యాయి. యూరో జోన్ తయారీ, సేవా రంగ పీఎంఐ డేటా అంచనాలకు మించి నమోదవడంతో పాటు అమెరికా టెక్ కంపెనీల క్యూ3 ఆర్థిక ఫలితాలు మెప్పించడం దేశీయ ఈక్విటీ మార్కెట్ల రికవరీ ర్యాలీకి తోడ్పాటు అందించాయి. ఉదయం స్తబ్దుగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. ఇంట్రాడేలో 542 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ చివరికి 535 పాయింట్ల లాభంతో 73,158 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1176 పాయింట్ల రేంజ్‌లో 72,081 వద్ద కనిష్టాన్ని, 73,256 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 180 పాయింట్ల నష్టం తేరుకొని 162 పాయింట్లు బలపడి 22,217 వద్ద స్థిరపడింది. ఒక దశలో 197 పాయింట్లు పెరిగి వరుసగా నాలుగోరోజూ 22,252 వద్ద జీవితకాల గరిష్టాన్ని లిఖించింది. ఈ సూచీకి ముగింపు(22,217)కూడా కొత్త రికార్డు కావడం విశేషం. ఆటో, ఐటీతో పాటు క్యాపిటల్ గూడ్స్, పారిశ్రామిక, విద్యుత్ రంగాల షేర్లు రాణించాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్ఈలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.92%, 0.54% చొప్పున లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.1,410 కోట్ల షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,824 కోట్ల షేర్లు కొన్నారు. ఆసియాలో ఇండోనేసియా మినహా అన్ని దేశాల స్టాక్ సూచీలు 2% వరకు ర్యాలీ చేశాయి. యూరప్‌లో ఫ్రాన్స్, జర్మనీ ఎక్స్ఛేంజీలు 1.50% లాభపడ్డాయి. అమెరికా మార్కెట్లు 2% లాభాల్లో ట్రేడవుతున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం(2024–25) సీజన్‌లో చెరకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.25 మేర పెంచుతున్నట్లు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకోవడంతో చక్కెర ధరలు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్ఈలో రానా షుగర్స్, మవాన షుగర్స్, శ్రీ రేణుక షుగర్స్, దాల్మియా షుగర్స్, భరత్ షుగర్ అండ్ ఇండస్ట్రీస్, ఈఐడీ ప్యారీ షుగర్స్ షేర్లు 3% – 1% చొప్పున నష్టపోయాయి.

డాలర్ మారకంలో రూపాయి విలువ 11 పైసలు బలపడి 82.85 వద్ద స్థిరపడింది.

కొత్త చందాదారుల ఆకర్షణలో జియో టాప్

డిసెంబర్‌లో 40 లక్షల కస్టమర్లు • ఎయిర్‌టెల్‌లోకి 18.5 లక్షలు • 119 కోట్లకు టెలికం చందాదారులు



న్యూఢిల్లీ: కొత్త కస్టమర్లను ఆకర్షించడంలో మరోసారి రిలయన్స్ జియో ముందుంది. 2023 డిసెంబర్ నెలకు గాను 39.94 లక్షల మొబైల్ చందాదారులను జియో సొంతం చేసుకుంది. భారతీ ఎయిర్‌టెల్ కిందకు కొత్తగా 18.5 లక్షల మంది కస్టమర్లు వచ్చి చేరారు. అదే సమయంలో ఎప్పటి మాదిరే వొడాఫోన్ ఐడియా మరో 13.68 లక్షల కస్టమర్లను డిసెంబర్‌లో కోల్పోయింది. ప్రభుత్వరంగ బీఎస్ఎన్ఎల్ 1.5 లక్షల కస్టమర్లు, ఎంటీఎన్ఎల్ 4,420 మంది కస్టమర్ల చొప్పున నష్టపోయాయి. మొత్తం టెలికం చందాదారులు 2023 నవంబర్ నాటికి 1,185.73 మిలియన్లుగా ఉంటే, డిసెంబర్ చివరికి 1,190.33 మిలియన్లకు (119 కోట్లకు) చేరారు. నెలవారీగా ఇది 0.39 శాతం వృద్ధికి సమానం. బ్రాడ్‌బ్యాండ్ చందాదారులు సైతం 90.4 కోట్లకు పెరిగారు. వైర్‌లైన్ టెలిఫోన్ చందాదారుల సంఖ్య నవంబర్ చివరికి 3.15 కోట్లుగా ఉంటే, డిసెంబర్ చివరికి 3.18 కోట్లకు పెరిగింది. వైర్‌లైన్ విభాగంలో జియో 2.46 లక్షల కొత్త కస్టమర్లను సాధించింది. ఎయిర్‌టెల్ 82,317 మంది, వొడాఫోన్ ఐడియా 9,656, క్వాంట్రంట్ 6,926 కస్టమర్ల చొప్పున సొంతం చేసుకున్నాయి. బీఎస్ఎన్ఎల్ 34,250 మంది, టాటా టెలిసర్వీసెస్ 22,628 మంది చొప్పున కస్టమర్లను కోల్పోయాయి.

సి.ఎం.ఆర్. ప్రచారకర్తగా మృణాల్ ఠాకూర్

హైదరాబాద్: ప్రముఖ వస్త్ర స్వర్ణాభరణాల సంస్థ సి.ఎం.ఆర్.షాపింగ్ మాల్ నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటి మృణాల్ ఠాకూర్ నియమితులయ్యారు. తెలుగువారి ప్రతి వేడుకలో భాగమైన సి.ఎం.ఆర్.కు ప్రచారకర్తగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని మృణాల్ ఠాకూర్ ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుభ కార్యాలకు ప్రత్యేక పట్టువస్త్రాలు, యువత మెచ్చే సరికొత్త ఫ్యాషన్స్, అద్భుతమైన డిజైన్లతో కిడ్స్ వేర్ కలెక్షన్స్ ఇక్కడ లభిస్తాయన్నారు. ''మృణాల్ ఠాకూర్ మా సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం సంతోషంగా ఉంది. ప్రపంచ స్థాయి ఫ్యాషన్ ట్రెండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు సరికొత్త కలెక్షన్స్ మా వద్ద లభిస్తాయి'' అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ తెలిపారు



అశోక్ లేలాండ్ @ 30 లక్షలు



చెన్నై: హిందూజా గ్రూప్ కంపెనీ, వాణిజ్య వాహనాల తయారీలో ఉన్న అశోక్ లేలాండ్ సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఉత్తరాఖండ్‌లోని పంత్‌నగర్ వద్ద ఉన్న కంపెనీ ప్లాంటు మొత్తం 30 లక్షల యూనిట్లను తయారు చేసి కొత్త రికార్డు సృష్టించింది. అత్యంత విశ్వసనీయ ఉత్పత్తులను తయారు చేయడంలో, అగ్రశ్రేణి కస్టమర్ సేవలను అందించడంలో సుస్థిర ఖ్యాతికి ఈ మైలురాయి నిదర్శనం అని అశోక్ లేలాండ్ ఎండీ, సీఈవో శేను అగర్వాల్ గురువారం తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

23-2-2024	
విశాఖ	525–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515–00
విజయవాడ	515–00
రిటైల్ ధర (డజను)	72.00
22-2-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	534–00
వరంగల్	536–00
రిటైల్ ధర	5.95

ఐపీఎల్ నుంచి షమీ అవుట్



భారత పేస్ బౌలర్ షమీ ఎడమ కాలి మడమ గాయం కారణంగా ఐపీఎల్–2024 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. గత నెలలో లండన్‌లో ఈ గాయానికి చికిత్స తీసుకునే క్రమంలో మడమకు అతను ప్రత్యేక ఇంజక్షన్‌లు తీసుకున్నాడు. అయితే అవి ప్రభావం చూపించకపోవడంతో శస్త్ర చికిత్స చేయించుకోవడం తప్పనిసరిగా మారింది. త్వరలోనే అతను మళ్లీ లండన్‌కు వెళతాడు. వన్డే వరల్డ్ కప్‌లో 24 వికెట్లతో భారత్‌ను ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషించిన షమీ ఆ తర్వాత మరే మ్యాచ్‌లోనూ బరిలోకి దిగలేదు.

నేటి నుంచి రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్

రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ ఎలైట్ డివిజన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు శుక్రవారం మొదలుకానున్నాయి. ఇండోర్‌లో మధ్యప్రదేశ్‌తో ఆంధ్ర జట్టు... ముంబైలో బరోడాతో ముంబై జట్టు... నాగ్‌పూర్‌లో కర్ణాటకతో విదర్భ... కోయంబత్తూరులో తమిళనాడుతో డిఫెండింగ్ చాంపియన్ సౌరాష్ట్ర తలపడనున్నాయి.

చెన్నై X బెంగళూరు

మార్చి 22న ఐపీఎల్ మొదటి పోరు

- తొలి దశ షెడ్యూల్ విడుదల
- వైజాగ్‌లో రెండు ఢిల్లీ జట్టు మ్యాచ్‌లు



బెంగళూరు కెప్టెన్ డు ప్లెసిస్, చెన్నై కెప్టెన్ ధోని (ఫైల్)

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) –2024కు అధికారికంగా నగారా మోగింది. మార్చి 22న జరిగే టోర్నీ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తమ సొంతగడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడుతుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ రెండు దశల్లో ఐపీఎల్‌ను నిర్వహించాలని నిర్ణయించింది. అందుకే తొలి దశలో మార్చి 22 నుంచి ఏప్రిల్ 7 మధ్య జరిగే 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. లీగ్‌లో మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మిగిలిన 53 మ్యాచ్‌ల తేదీలు, వేదికలను బోర్డు ప్రకటిస్తుంది. గత రెండు సీజన్ల తరహాలోనే 10 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ టీమ్ లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడుతుంది. టోర్నీ ఫైనల్ మే 26న జరిగే అవకాశం ఉంది. తొలి 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌లో నాలుగు తేదీల్లో ఒకేరోజు రెండు మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ 17 రోజుల్లో ఢిల్లీ, గుజరాత్, బెంగళూరు గరిష్టంగా ఐదేసి మ్యాచ్‌ల చొప్పున ఆడతాయి.

అందుకే విశాఖలో...

ఆంధ్ర క్రికెట్ అభిమానులకు ఐదేళ్ల విరామం తర్వాత ఐపీఎల్ మ్యాచ్‌లు చూసే అవకాశం దక్కుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ తమ రెండు 'హోమ్' మ్యాచ్‌లను వైజాగ్‌లో ఆడాలని నిర్ణయించుకుంది. క్యాపిటల్స్ సొంత వేదిక ఫిరోజ్‌షా కోట్లా మైదానం మార్చి 17న జరిగే డబ్ల్యూపీఎల్ ఫైనల్ సహా మొత్తం 11 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. దాంతో ఐపీఎల్‌కు ముందు గ్రౌండ్ సన్నద్ధతకు తగినంత సమయం లభించడం లేదు. ఈ కారణంగా క్యాపిటల్స్ తమ వేదికను వైజాగ్‌కు మార్చింది. విశాఖలో వైఎస్ఆర్ ఏసీఏ–వీడీసీఏ స్టేడియం ఇప్పటి వరకు 13 ఐపీఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చింది. ఆఖరి సారిగా 2019 లీగ్‌లో ఎలిమినేటర్, క్వాలిఫయింగ్–2 మ్యాచ్‌లు ఇక్కడే జరిగాయి. మరోవైపు పంజాబ్ కింగ్స్ కూడా తమ హోమ్ వేదికను మార్చింది. ఇప్పటి వరకు మొహాలి ఈ టీమ్ సొంత గ్రౌండ్‌గా ఉండగా... చండీగఢ్ శివార్లలో ముల్లన్‌పూర్‌లో కొత్తగా నిర్మించిన స్టేడియంలో ఇకపై తమ హోమ్ మ్యాచ్‌లు ఆడుతుంది.

ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్

తేదీ	మ్యాచ్	వేదిక
మార్చి 22	చెన్నై X బెంగళూరు	చెన్నై
మార్చి 23	పంజాబ్ X ఢిల్లీ	చండీగఢ్
మార్చి 23	కోల్‌కతా X హైదరాబాద్	కోల్‌కతా
మార్చి 24	రాజస్తాన్ X లక్నో	జైపూర్
మార్చి 24	గుజరాత్ X ముంబై	అహ్మదాబాద్
మార్చి 25	బెంగళూరు X పంజాబ్	బెంగళూరు
మార్చి 26	చెన్నై X గుజరాత్	చెన్నై
మార్చి 27	హైదరాబాద్ X ముంబై	హైదరాబాద్
మార్చి 28	రాజస్తాన్ X ఢిల్లీ	జైపూర్
మార్చి 29	బెంగళూరు X కోల్‌కతా	బెంగళూరు
మార్చి 30	లక్నో X పంజాబ్	లక్నో
మార్చి 31	గుజరాత్ X హైదరాబాద్	అహ్మదాబాద్
మార్చి 31	ఢిల్లీ X చెన్నై	వైజాగ్
ఏప్రిల్ 1	ముంబై X రాజస్తాన్	ముంబై
ఏప్రిల్ 2	బెంగళూరు X లక్నో	బెంగళూరు
ఏప్రిల్ 3	ఢిల్లీ X కోల్‌కతా	వైజాగ్
ఏప్రిల్ 4	గుజరాత్ X పంజాబ్	అహ్మదాబాద్
ఏప్రిల్ 5	హైదరాబాద్ X చెన్నై	హైదరాబాద్
ఏప్రిల్ 6	రాజస్తాన్ X బెంగళూరు	జైపూర్
ఏప్రిల్ 7	ముంబై X ఢిల్లీ	ముంబై
ఏప్రిల్ 7	లక్నో X గుజరాత్	లక్నో

నోట్: తొలి మ్యాచ్ ఒక్కటే రాత్రి 8 గంటలకు ప్రారంభం కానుండగా... మిగతా రాత్రి మ్యాచ్‌లన్నీ గం.7:30 నుంచి.. మధ్యాహ్నం మ్యాచ్‌లన్నీ గం. 3:30 నుంచి జరుగుతాయి.

సిరీస్ లక్ష్యంగా...

ఐదుటెస్టుల సిరీస్‌లో భారత్ మూడో టెస్టుతో పైచేయి సాధించింది. ఇప్పుడు రాంచీలో సిరీస్ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. రోహిత్ శర్మ బృందానికి ఇప్పుడు యువ ఆటగాళ్లే బలంగా మారారు. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ అవకాశాల్ని బాగా అందిపుచ్చుకున్నారు. ఇపుడు ఇదే బలగంతో ఒక మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను ఇక్కడే ముగించాలని టీమిండియా ఆశిస్తోంది.

- సమరోత్సాహంతో టీమిండియా
- నేటి నుంచి ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు
- ఒత్తిడిలో స్టోక్స్ బృందం
- ఉదయం గం. 9:30 నుంచి స్పోర్ట్స్–18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం





రాంచీ: తొలి టెస్టులో ఇంగ్లండ్ చేతిలో అనూహ్యంగా ఓడిన భారత్ ఆ తర్వాత వరుసగా రెండు, మూడు టెస్టుల్లో గెలిచింది. రెండో టెస్టులో బుమ్రా పేస్, మూడో టెస్టులో జడేజా స్పిన్ కీలక భూమిక పోషిస్తే... ఈ రెండు టెస్టుల్లోనూ యువ సంచలనం యశస్వి డబుల్ సెంచరీలు కామన్‌గా కలిసొచ్చాయి. రోహిత్, గిల్‌లతో టాపార్డర్‌కు ఏ ఢోకా లేదు. మిడిలార్డరే అనుభవలేమితో ఉంది. రజత్ పటిదార్‌కు రెండు మ్యాచ్‌ల్లోనూ అవకాశమిచ్చినా ఏమాత్రం మెప్పించలేకపోయాడు. గత మ్యాచ్ ఆడిన సర్ఫరాజ్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ నిరూపించుకున్నాడు. జడేజా శతకం మిడిలార్డర్‌ను నిలబెట్టింది. బుమ్రా లేని పేస్ బౌలింగ్‌కు తొలిసారిగా సిరాజ్ పెద్దదిక్కయ్యాడు. ఇన్నాళ్లు షమీ, బుమ్రాలతో బంతిని పంచుకునే అతను రాంచీలో ప్రధాన పేసర్‌గా బరిలోకి దిగబోతున్నాడు. స్పిన్ వికెట్ కాబట్టి ముగ్గురు రెగ్యులర్ స్పిన్నర్లు బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. గురువారం నెట్స్‌లో ఆకాశ్‌దీప్ గంటల తరబడి శ్రమించాడు. ఒకవేళ సిరాజ్‌కు జోడీగా అతన్ని పరిశీలించవచ్చు.

సమం కోసం ఇంగ్లండ్ సమరం

ప్రస్తుత భారత్‌తో పోలిస్తే స్టోక్స్, రూట్, డకెట్, క్రాలీ, పోప్, అండర్సన్‌లతో కూడిన ఇంగ్లండే అనుభవజ్ఞులతో మేటిగా ఉంది. అయినాసరే సిరీస్‌లో భారత కుర్రాళ్ల జోరుకు క్లీన్ వేయలేక డీలా పడుతోంది. రాజ్‌కోట్‌లో అయితే మొదటి ఇన్నింగ్స్‌లో అదరగొట్టిన స్టోక్స్ సేన రెండో ఇన్నింగ్స్‌కు వచ్చేసరికి చేతులెత్తేసింది. రూట్, ఓలీ పోప్, బెయిర్‌స్టోల వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. చాన్నాళ్ల తర్వాత కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్ వేసేందుకు నెట్స్‌లో ప్రాక్టీస్ చేశాడు. గతేడాది యాషెస్ సిరీస్ మధ్యలోనే మోకాలి గాయం వల్ల స్టోక్స్ పూర్తిగా బ్యాటింగ్‌కే పరిమితమయ్యాడు. గత జూన్ నుంచి బౌలింగ్‌కే దిగలేదు. ఇప్పుడు మాత్రం బంతిపట్టే యోచనలో పడ్డాడు. వరుస మ్యాచ్‌ల ఓటమిలతో ఇంగ్లండ్ తుది జట్టులో మార్పులు చేసింది. లెగ్ స్పిన్నర్ రేహన్ అహ్మద్ స్థానంలో ఆఫ్‌స్పిన్నర్ షోయబ్ బషీర్‌ను హార్ట్‌లీకి జోడీగా బరిలోకి దించుతోంది. మార్క్ వుడ్‌ను తప్పించి రాబిన్సన్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), జైస్వాల్, శుబ్‌మన్ గిల్, పటిదార్, సర్ఫరాజ్, ధ్రువ్ జురెల్, జడేజా, అశ్విన్, సిరాజ్, కుల్దీప్, ముకేశ్/ఆకాశ్‌దీప్.

ఇంగ్లండ్: స్టోక్స్ (కెప్టెన్), క్రాలీ, డకెట్, ఓలీ పోప్, జో రూట్, బెయిర్‌స్టో, ఫోక్స్, హార్ట్‌లీ, బషీర్, రాబిన్సన్, అండర్సన్.

మహిళల లీగ్‌కు వేళాయె...



డబ్ల్యూపీఎల్ ట్రోఫీతో కెప్టెన్లు స్మృతి, బెత్ మూనీ, అలీసా హీలీ, మెగ్ లానింగ్, హర్మన్‌ప్రీత్

నేటి నుంచి డబ్ల్యూపీఎల్	బరిలో 5 జట్లు, 22 మ్యాచ్‌లు	తొలి మ్యాచ్‌లో ముంబైతో ఢిల్లీ 'ఢీ'	మార్చి 17న ఫైనల్ పోరు

రాత్రి గం. 7:30 నుంచి స్పోర్ట్స్–18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీ రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది. గత ఏడాది తొలి సీజన్‌లో అభిమానులను ఆకట్టుకొని పలువురు యువ క్రికెటర్లను వెలుగులోకి తెచ్చిన ఈ లీగ్ మరోసారి అదే స్థాయిలో ఆసక్తికరంగా సాగే అవకాశం ఉంది. నేడు చిన్నస్వామి స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌లో గత సీజన్ విజేత ముంబై ఇండియన్స్‌తో రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతుంది. మిగతా మూడు జట్లు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ కూడా ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. గత ఏడాదిలాగే ఈసారి కూడా టోర్నీలో మొత్తం 22 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మార్చి 17న ఢిల్లీ వేదికగా ఫైనల్ జరుగుతుంది.

తాజా సీజన్ విశేషాలు....

- గత సీజన్‌లో ఒక్క ముంబైలోనే అన్ని మ్యాచ్‌లు జరిగాయి. ఈసారి బెంగళూరు, ఢిల్లీలను వేదికలుగా ఎంపిక చేశారు.
- తొలి సీజన్‌లాగే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో తలపడతాయి.
- గత ఏడాది ఐదు టీమ్‌లకు కెప్టెన్లుగా వ్యవహరించిన వారే ఈసారి సారథులుగా ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన మెగ్ లానింగ్ (ఢిల్లీ), అలీసా హీలీ (యూపీ), బెత్ మూనీ (గుజరాత్) ఆస్ట్రేలియన్లే కాగా...హర్మన్‌ప్రీత్ (ముంబై), స్మృతి మంధాన (బెంగళూరు) భారత స్టార్లు. భారత్ మినహా ఆసీస్ నుంచే గరిష్టంగా 13 మంది ప్లేయర్లు బరిలోకి దిగుతున్నారు.
- 2023 సీజన్‌లో సత్తా చాటిన సైకా ఇషాక్, శ్రేయాంక పాటిల్ ఆ తర్వాత భారత జట్టుకు ఎంపికయ్యారు. గత ఏడాది వీరిని కనీస ధర రూ.10 లక్షలకు తీసుకోగా... రెండు సీజన్ల మధ్య భారత జట్టుకు ఆడటంతో బీసీసీఐ నిబంధనల ప్రకారం వీరిద్దరికి రూ. 30 లక్షల చొప్పున లభిస్తాయి.
- ఈ సీజన్ వేలంలో కాశ్వీ గౌతమ్‌ను రూ.2 కోట్లకు గుజరాత్ జెయింట్స్ టీమ్ ఎంచుకుంది. అయితే గాయం కారణంగా ఆమె ఈ సీజన్ నుంచి అనూహ్యంగా తప్పుకోవడం గమనార్హం.
- హైదరాబాద్, ఆంధ్ర జట్ల నుంచి 8 మంది ఈసారి డబ్ల్యూపీఎల్‌లో బరిలోకి దిగనున్నారు. హైదరాబాద్ ప్లేయర్లు అరుంధతి రెడ్డి (ఢిల్లీ), త్రిష పూజిత (గుజరాత్), యషశ్రీ, గౌహర్ సుల్తానా (యూపీ) జట్లకు... ఆంధ్ర క్రికెటర్లు స్నేహ దీప్తి (ఢిల్లీ), సబ్బినేని మేఘన (బెంగళూరు), షబ్నమ్ (గుజరాత్), అంజలి శర్వాణి (యూపీ) టీమ్‌ల తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు.